మనసులో
గత వారం...

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 13 పేజీలు: 8+16 వెల: 6.50

ఢిల్లీకి ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రులు!

మార్చి చివరికి భూమిపైకి సునీతా విలియమ్స్ 5

అమెరికాలో ప్రధాని మోడీ

## వీసాలు, సుంకాలపై ట్రంప్‌తో చర్చలు


వాషింగ్టన్‌లో మోడీకి స్వాగతం పలుకుతున్న అమెరికా అధికారులు

### దానికి ముందు రక్షణ రంగ ప్రతినిధులు, ఎలాన్ మస్క్‌తో ప్రధాని భేటీ

### వాషింగ్టన్ విమానాశ్రయం వద్ద ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** రెండురోజులపర్యటనకు అమెరికా వచ్చిన ప్రధానిమోడీ నగరంలోని విలాసవంతమైన బ్లెయిర్‌పేలస్‌లో బసచేసారు. ట్రంప్‌తో భేటీకి సంబందించి రక్షణభద్రత రంగాలతోపాటు వాణిజ్యం, వీసాల వ్యవహారం కూడా చర్చకు రానున్నది. ఈక్రమంలోనే ట్రంప్ వీసాలపై మరోసారి హెచ్చరికచేయడం అక్కడి భారతీయులను కలవరపరుస్తోంది. కాగా విమానాశ్రయంలో ప్రవాస భారతీయులనుంచి ప్రధానిమోడీకి సాదరస్వాగతం లభించింది. అక్కడినుంచి నేరుగా బ్లెయిర్‌హౌస్‌కు చేరుకున్న మోడీ అమెరికా రక్షణ, నిఘా వ్యవహారాల ప్రతినిధులతోపాటు పారిశ్రామికరంగప్రతినిదులను కూడా కలుసుకున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు ప్రధాని >>2

# రాజధానిలో ఎఐ కేంద్రం

### గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

### సంస్థ ప్రతినిధులతో కుదిరిన ప్రభుత్వం ఒప్పందం

### మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం: ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి13:** ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఇందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలుంటాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. నగరంలోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. క్యాంపస్ ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వ కారణం హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని చెప్పారు. హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని >>2


గురువారం హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సిఎం రేవంత్. మంత్రి శ్రీధర్‌బాబు

ఎఐ వినియోగంపై గూగుల్‌తో ప్రభుత్వం ఒప్పందం 2


గురువారం రాజ్యసభలో ప్రసంగిస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతామన్

## అన్యాయమా? అదేంలేదే!

### మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు..

### కేంద్రం ఏ రాష్ట్రంపై వివక్ష చూపదు..

### పసుపు బోర్డు నుంచి వందే భారత్ రైళ్లదాకా తెలంగాణకు ఇచ్చినవి ఒకటి, రెండు కాదు..

### రాజ్యసభలో వివరించిన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి13:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. బడ్జెట్‌లో ఏ ఒక్క రాష్ట్రానికి పెద్దపీట వేయట్లేదని తెలిపారు. బడ్జెట్‌కు ముందు అన్ని రాష్ట్రాలను సంప్రదిస్తున్నామని రాజ్యసభలో సభ్యులకు వివరణ ఇచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై ఆమె స్పందించారు. గురువారం రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను, ప్రయోజనాలను రాజ్యసభలో లెక్కలతో సహా వెల్లడించారు. తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిన విషయం వాస్తవమని, ఎన్ని చర్యలు చేపట్టినా అప్పుల్లో కూరుకుపోతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉందని, కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైందని తెలిపారు. తాను ఏ పార్టీని తప్పు పట్టడం లేదని, మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ మెదక్ నుంచి ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేశారు. అయినా కూడా మెదక్ జిల్లాలో మొదటి రైల్వేస్టేషన్‌ను మోదీ సర్కారే ఇచ్చిందన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచామని, నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోడీదేనన్నారు. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్ అన్నారు. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసినందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆమె వెల్లడించారు. వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గుర్తు చేశారు. ములుగులో సమ్మక్క సారక్క గిరిజన >>2


గురువారం న్యూఢిల్లీలో సుప్రీం కోర్టు వద్ద న్యాయవాదులతో మంత్రి ఉత్తమ్ కుమార్

## కృష్ణ నీటిలో రాష్ట్రానికి లోటు రానివ్వం

### 19 నుంచి యధాతథంగా బ్రిజేష్ ట్రిబ్యునల్ వాదనలు

### రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, కృష్ణా జలాల విషయమై ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగనివ్వం అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల కేటాయింపు వ్యవహారంలో >>2

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

### కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితి




**ఇంపాల్, ఫిబ్రవరి 13:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులుజ ఆరీచేసింది. తెగలమధ్య వైరంతో నలుగుతున్న రాష్ట్రంలో ఉద్రిక్తతలు, హింసనుచల్లార్చేందుకు ఓపక్క భద్రతా బలగాలుప్రయత్నిస్తూన్నాయి. మరోపక్క రాజకీయ అస్థిరతను కూడా ఎదుర్కొనేందుకు కేంద్రంసిద్ధం అయింది. ఇందులోభాగంగానే అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెడతామన్న విపక్ష కాంగ్రెస్ హెచ్చరికలను ముందు పసిగట్టిన కేంద్రం, స్వపక్షం రెండూ కూడా తగు చికిత్సకు సిద్ధం అయ్యాయి. హైకమాండ్ ఆదేశాలతో ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌రాజీనామాచేసారు. సీఎం అభ్యర్థి ఎంపికలో ఒక నిర్ణయానికి రాకపోవడం పైగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఆరు నెలలు గడువు తీరిపోవడంతో రాష్ట్రపతి పాలన విధించారు. వారం రోజుల ముందునుంచే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన వస్తుందన్న ప్రచారం పెరిగింది. దీనికితోడు మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మైయిటీ తెగను కావాలనే కుకీలపై ఎగదోస్తున్నారని దీనివల్లనే అస్థిరత, అశాంతి, హింస పెరిగిపోయిందని సుప్రీంకోర్టులో కూడా ప్రత్యేక పిటిషన్ దాఖలు కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. >>2



## కోళ్ల వైరస్‌కు హెల్ప్‌లైన్

### 1,300 మెడికల్ టీమ్‌లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది ఈ క్రమంలో వైరస్‌ను అడ్డుకునేందుకు రాష్ట్ర పశుసంవర్థక >>2

## మార్చి 3 తర్వాత గ్రూప్-1 ఫలితాలు

### మెరిట్ జాబితాపై పిఎస్సీ కసరత్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి నిర్వహించిన గ్రూప్-1 ఫలితాలను మార్చి 3 తరువాత విడుదల చేయడానికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గ్రూప్-1 మెయిన్స్‌కి సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కాగా.. 1:2 మెరిట్ జాబితాను ప్రకటించడానికి కమిషన్ ప్రణాళికను సిద్ధం >>2

## 'కార్డు'ల సవరణకు తాజా చర్యలు



### ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో అదనపు సభ్యుల చేర్పులు

### 1.30 లక్షల మంది కొత్త లబ్ధిదారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** రేషన్‌కార్డులు కలిగి ఉన్న కుటంబాలలో కొత్తగా చేరిన కుటుంబసభ్యులపేర్లు నమోదు చేసే ప్రక్రియ కోసం పౌరసరఫరాలశాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో రెండు అంశాల ప్రాతిపదికన లబ్ధిదారులను గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నది. తెలంగాణలో పది సంవత్సరాలుగా కొత్తగా ఇంటికి వచ్చిన కోడలుపేరు, ఇంట్లో పిల్లలు పుడితే వారి పేరు రేషన్‌కార్డులలో నమోదు చేయాలని లబ్ధిదారులు అభ్యర్థనలు చేసుకున్నా గత పాలకులు ఏలాంటి నవీకరణ చేయకుండా యథాస్థితిని కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీని నిరంతర ప్రక్రియగా చేయడంతోపాటు కొత్త రేషన్‌కార్డులు జారీ, పెరిగిన కుటుంబ సభ్యుల నమోదుకు అవకాశం ఇవ్వడంతో గత పది సంవత్సరాల నిరీక్షణకు శుభం కార్డు పడింది. తెలంగాణ వ్యాప్తంగా 12,07,588 కుటుంబాలలో తలితండ్రుల పేర్లతోపాటు కొత్తగా పుట్టిన పిల్లల పేర్లు, పెండ్లై అత్తారింటికి వచ్చిన కోడలు పేర్లు కార్డుల్లో నమోదు చేసుకొనే అవకాశం ఏర్పడింది. పెళ్ళికాగానే పుట్టింట కార్డుల్లో మహిళల పేర్లు తొలగించారు కానీ అత్తారింట కార్డులో పేర్లు నమోదు చేయలేదని పౌరసరఫరాలశాఖపై నిందా పూరిత ఫిర్యాదులు కూడా ఉన్నాయి. రేషన్‌కార్డుల్లో 18,00,518 లక్షల మంది కొత్త లబ్ధిదారుల పేర్లు చేర్చాలని 12 లక్షలకుపైగా కుటుంబాల నుంచి అభ్యర్థనలు వచ్చినప్పటికి 6.68 లక్షల కుటుంబాలు మాత్రమే కొత్త సభ్యుల పేర్లు చేర్చుకోవడానికి అర్హమైనవని ప్రాథమికంగా నిర్ధారించారని సమాచారం. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఆధారంగా పౌరసరఫరాలశాఖ ఆధార్ సంఖ్య, ఇంకా ఎక్కడైనా ఈ కుటుంబ సభ్యులు రేషన్ కార్డులలో నమోదై ఉన్నారా అనే అంశాన్ని గుర్తించి 11.50లక్షల మంది లబ్దిదారులను అర్హులుగా నిర్ధారించినట్లు తెలిసింది. పుష్కరకాలం క్రితం నుంచి కొత్తగా పెళ్ళితో ఏర్పాటైన కుటుంబాల్లో సంతానం కలిగినా రేషన్ కార్డుల్లో తల్లిదండ్రుల పేర్లే ఉండి, పిల్లల పేర్లు లేకపోవడంతో ఇన్నాళ్లూ వారికి రేషన్ సరకులు పంపిణీ కాలేదు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరినా రేషన్ కార్డులో పేరు లేకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకమూ అందలేదు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డుల్లో పేర్లు లేనివారు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారు. పాత కార్డుల్లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చివరిసారిగా 2016లో చేర్చారు. ఆ తర్వాత మీసేవా ద్వారా దరఖాస్తుల్ని స్వీకరించినప్పటికీ గత ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ఇన్నేళ్లుగా వాటిని పరిశీలించలేదు. కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకోవడంతో అర్హులకు ప్రయోజనం కలుగుతోంది. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురి పేర్లను చేర్చాలని దరఖాస్తులు అందాయి. అయితే కొత్తగా చేర్చిన లబ్ధిదారుల సంఖ్యను పరిశీలిస్తే ప్రస్తుతానికి సగటున ఒక్కొక్కరినే లబ్ధిదారుగా చేర్చినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి నెలాఖరువరకు ఒక లక్షా 30వేల మంది లబ్దిదారులు >>2

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పద మృతి

### వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో ఘటన

### న్యాయం చేయాలంటూ పరిగి ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన

**పరిగి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి ఘటన వెలుగు చూసింది.. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా మద్దుల్ చిట్టెంపల్లి తండాకు చెందిన నేనవత్ చందు రెండవ కుమారుడు నేనావత్ దేవ్యా (16) ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. దేవ్యారాత్రి భోజనం చేసి, టీ తాగి పడుకున్న తర్వాత గురువారం ఉదయం తెల్లవారినా కూడా విద్యార్థి నిద్ర లేవకపోవడంతో, గురువారం సుమారు ఉదయం 6 గంటల ప్రాంతంలో తోటి విద్యార్థులు గమనించి హాస్టల్ సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, 108 అంబులెన్స్ ద్వారా ఉదయం 7:30 ప్రాంతంలో పరిగి >>2

అమెరికాలో కోడిగుడ్ల కొరత 5

## ఎసిబి వలలో పంచాయతీరాజ్ ఎఇ

### కలెక్టర్ ఆదేశించిన పనులకు సైతం పర్సంటేజ్ డిమాండ్ చేసిన ఘనుడు

**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సంగం మండల పంచాయతీరాజ్ ఏఈగా పనిచేస్తున్న రమేష్ ప్రతిపనికి పర్సంటేజీల వసూల్లో దేశముదురుగా చెప్పవచ్చని పలువురు పేర్కొంటున్నారు. సదరు ఏఈ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పంచాయతీరాజ్ ఏఈగా పనిచేసిన సమయంలో సైతం ప్రతి పనికి ఒక రేటు కట్టి పర్సంటేజీలు వసూలు చేసేవాడు. అభివృద్ధి పనులను గుర్తించిన ఆయా గ్రామాలలో పని వాల్యుయేషన్ కంటే నాలుగు వంతులు ఎక్కువగా వేసి పనులు చేయించేవాడు. ఈ పనులకు ఎంబీ రికార్డు చేసి పర్సంటేజ్ తో పాటు అదనపు పర్సంటేలు సైతం తీసుకుంటుండేవాడు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఓ సర్పంచ్ నీ ఇలాగే నానా ఇబ్బందుల గురి చేస్తే ఆ సర్పంచి సదరు ఏఈ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్త జిల్లాలు ఏర్పాటైన క్రమంలో ములుగు డివిజన్ భూపాలపల్లి జిల్లాలోకి చేరింది. ఈ క్రమంలో అప్పటి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరు మురళి విధులు నిర్వర్తించాడు. ఆ సమయంలో ఆయన విద్య వ్యవస్థపై ప్రధాన ఫోకస్ పెట్టి వెంకటాపూర్ మండలంలోని కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాడు. అందులో భాగంగానే జవహార్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాడు. ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కోసము ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించాడు. ఈ నేపథ్యంలో సదరు ఏఈ రమేష్ ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి పాఠశాల కమిటీ చైర్మన్‌ను డబ్బులు డిమాండ్ చేయగా విసిగి వేసారిన చైర్మన్ పాత్రికేయులకు సమాచారం అందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు. దీనితో జిల్లా కలెక్టర్ ఏ ఈ రమేష్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. శాఖ పరమైన చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమైన క్రమంలో కాళ్ళ వెళ్ళబడి బ్రతిమలాడుకొని, మరోసారి చేయనంటూ, అప్పటి పి ఆర్ డిఈ చొరవతో కలెక్టర్‌ను వేడుకున్నాడు. ఇదొక్కటే కాక మండలంలో గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన పనులకు గాను ఊహించనీ రీతిలో సర్పంచులు, కాంట్రాక్టర్ల ముక్కు పిండి పర్సంటేజీలు వసూలు చేసిన తర్వాతేనే ఎంబి రికార్డు చేసేవాడు. ఆ తరువాత వెంకటాపూర్ మండలం నుంచి బదిలీపై సంగం వెళ్లిన ఏఈ తన తీరు మార్చుకోకపోగా ఏకంగా ఒక ఇంటి నిర్మాణం అనుమతి కోసం రూపాయలు 80,000 డిమాండ్ తీసుకుంటుండగా ఏసీబీ వలలో చిక్కుకున్నాడు. వెంకటాపూర్ మండలంలో పంచాయతీరాజ్ ఏఈగా పనిచేసిన రమేష్ ను పిఆర్ఏగా కాకుండా పర్సెంటేజీల ఏఈగా కాంట్రాక్టర్లు ఫన్నీగా పిలుచుకునేవారు. ఏది ఏమైనా ఇలాంటి అవినీతి అధికారికి తగిన శాస్తి జరిగిందని వెంకటాపూర్ మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయన బాధితులు సైతం చర్చించుకుంటున్నారు.


ఎసిబికి చిక్కిన పంచాయతీరాజ్ ఎఇ


గురువారం హైదరాబాద్‌లో గూగుల్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సీఎం రేవంత్. మంత్రి శ్రీధర్‌బాబు

## ఎఐ వినియోగంపై గూగుల్‌తో
# ప్రభుత్వం ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి13:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. ప్రధానంగా వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలు చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది. టీ-హబ్‌లో గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గూగుల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గూగుల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెస్‌ను అందిస్తుంది. రైతులకు అవసరమైన ఇన్‌పుట్, రెడిట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ ఓపెన్ అగ్రికల్చర్ నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తుంది. గూగుల్ డేటా కామన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఓపెన్ డేటా యాక్సెస్‌ను మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ఏఐ ఆధారిత తెలంగాణ దార్శనికతకు గూగుల్ సహకారం ఎంతగానే ఉపయోగపడుతుంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ ద్వారా కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అనుకున్నాం. ఈ లక్ష్య సాధనలో గూగుల్‌తో ఒప్పందం కీలకంగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. గూడుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కీలక రంగాలలో సహకారం అందించటం సంతోషంగా ఉందన్నారు. దేశ డిజిటల్ భవిష్యత్తు పట్ల తమ సంస్థ నిబద్ధతను ఈ నిర్ణయం బలోపేతం చేస్తుందని అన్నారు. ఏఐ ఆధారిత వర్క్ ఫోర్స్‌ను పెంపొందించటం, స్టార్టప్ లను ప్రోత్సహించడం, వ్యవసాయం, విద్య లాంటి కీలక రంగాల్లో పని చేయటం ఉత్సాహంగా ఉందని అన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

>> హోంశాఖమాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించిన తర్వాత మణిపూర్‌పరిస్థితులపై సమగ్ర నివేదికలను కోరింది. గవర్నర్ బల్లా తన నివేదికను హోంమంత్రి అమిత్‌షాకు నివేదించిన స్వల్ప వ్యవధిలోనే మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయడం ఆపై రాష్ట్రపతి పాలన విధించడం చకచకా జరిగి పోయాయి. గడచిన రెండేళ్లుగా మైయిటీ, కుకీ తెగలమద్య రిజర్వేషన్ల వివాదం నలుగుతోంది. మెయిటీలు తమను కూడా ఎస్టీజాబితాలో చేర్చాలని కోరుతుంటూ తమ రిజర్వేషన్‌ఫలాలు తగ్గుతాయని వారిని ఎస్టీజాబితాలో చేర్చేందుకు వీలులేదని కుకీలు వ్యతిరేకిస్తున్నారు. లోయప్రాంతం, మైదాన ప్రాంతాలుగా విడిపోయిన ఈ రెండు తెగలు ఒకరిపై ఒకరు మిలిటెంట్ దాడులు చేసుకుంటున్నారు. ఇప్పటివరకూ 300 మందికిపైగా చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మరికొన్ని వందలమంది పొరుగురాష్ట్రాలకు వలసపోయి తలదాచుకుంటున్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఉపసంహారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి13:** తెలంగాణ రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ,ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహారణ గడువు గురువారం ముగిసింది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో 15 మంది ఉపసంహరించుకోగా, 56 మంది బరిలో నిలిచారు. అలాగే మెదక్- నిజామాబాద్ -ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఒకరు నామినేషన్‌ను ఉపసంహరించుకోగా, 15 మంది పోటీలో ఉన్నారు.దాంతోపాటు వరంగల్ -ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోగా, 19మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 3న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, ఈనెల 10వ తేదీతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. నామినేషన్ల ఉపసంహారణ గడువు గురువారంతో వరకు గడువు ఉంది.ఈనెల 27వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

## నాలుగు జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించిన బిజెపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లాల అధ్యక్షుల నియామకాలు చేస్తుంది. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించగా, తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా అశోక్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గోదావరి, మహబుబాబాద్‌కు వెంకటేశ్వర్వులు, గొల్కొండ-గోషామహల్‌కు ఉమామహేంద్రను అధ్యక్షులుగా నియమిస్తూ ఎన్నికల అధికారి కె.గీతామూర్తి ప్రకటన విడుదల చేశారు.

# రాజధానిలో ఎఐ కేంద్రం

>> ఉద్యోగాలు లభించనున్నాయి.ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)దే అని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్ ప్రారంభం మరో మైలురాయని, మైక్రోసాఫ్ట్ పెట్టుబడి స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తుందని రేవంత్ రెడ్డి


గురువారం హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీదర్‌బాబు, సంస్థ ప్రతినిధులు

పేర్కొన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని, ఏఐ మౌలిక సదుపాయాలను మైక్రోసాఫ్ట్ కేంద్రం అభివృద్ధి చేస్తుందని అన్నారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అని చెప్పారు.మైక్రోసాఫ్ట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఏఐ ఫౌండేషన్ అకాడమీతో కూడిన 'అద్వంటే(ఐ)జ్ తెలంగాణ'ను ప్రారంభించ డంలో భాగస్వాములుగా ఉన్నాయి. మైక్రోసాఫ్ట్ కృషిలో 500 పాఠశాలల్లో ఏఐని వినియోగిస్తూ బోధన కొనసాగుతోందని, మైక్రోసాఫ్ట్ విస్తరణ ద్వారా తెలంగాణలో యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. ఈ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించనున్నాయని పేర్కొన్నారు. ఈ పెట్టుబడి మా స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్‌ను ఇస్తుందన్నారు. మా ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నా.ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఆవిష్కరణల పట్ల మైక్రోసాఫ్ట్ సంస్థ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ ప్రతినిధులకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్ ప్రారంభించడం సంతోషంగా ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ అనేది విశ్వనగరమని, పెట్టుబడులకు గమ్యస్థానం హైదరాబాద్ అని పేర్కొన్నారు. తెలంగాణ డిజిటల్ లైఫ్‌లో మైక్రోసాఫ్ట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారడంలో మైక్రోసాఫ్ట్‌ది కీలక పాత్ర అని, హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు.

'అద్వంటే(ఐ)జ్ తెలంగాణ' ప్రోగ్రాం పేరిట మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తోంది. దీంతో దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను నేర్పిస్తుంది. ఏఐ గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఎఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తుంది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపించనుంది. ఎఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఎఐ అభివృద్ధికి క్లౌడ్ ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేలాది మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా రీసెర్చ్, కేస్ స్టడీస్, ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో ఉంచుతుంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఎఐ డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్‌గా అవతరించనుంది. ఈ ప్రణాళికలకు సంబంధించి మైక్రోసాఫ్ట్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైక్రోసాఫ్ట్ ప్రతినిధులను అభినందించారు.

## సుంకాలపై ట్రంప్‌తో చర్చలు

>> గురువారం రాత్రి అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తుల్సీగబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిఘాసమాచార పరస్పర మార్పిడి అంశాలను ఆమెతో చర్చించారు. ఆ తర్వాత అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్‌వాల్ట్జ్‌ను బ్లెయిర్‌హౌస్‌లోనే కలుసుకని చర్చలుజరిపారు. ఇరుదేశాలకు సంబంధించిన భద్రతా వ్యవహారాలు వివిధ అంశాలపై ఆయనతో చర్చించారని భారత విదేశాంగశాఖ ప్రకటించింది. అలాగే ప్రభుత్వశాఖల సామర్థ్యంపెంపు శాఖ డోజ్ చీఫ్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్‌మస్క్‌ను కూడా ప్రధానిమోడీ కలుసుకుని పారిశ్రామికరంగానికి సంబంధించిన అంశాలపైచర్చలు జరిపారు. గతనెల 20వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను శ్వేతసౌధంలో కలుస్తున్న నాల్గవ దేశాధినేతగా ప్రధానిమోడీ నిలిచారు. ఇప్పటికే ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, జపాన్‌ప్రధాని షిగేరు ఇషిబా, జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లాలతో భేటీ అయిన ట్రంప్ ఇపుడు తాజాగా భారత ప్రధాని మోడీని కలుస్తున్నారు. అక్కడే ఇండో అమెరికన్ బిలియనీర్ పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిని కూడా కలిసారు.

## రుణం కట్టలేదని.. ఇంత దారుణమా!
### -మాజీ మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి13:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపైబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. అంటూ గురువారం కేటీఆర్ మండిపడ్డారు. నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్ట లేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వాజాలు, కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చిందని కేటీఆర్ అన్నారు. కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతుకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నించారు. రైతులు అంతా గమనిస్తున్నారని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.

# అన్యాయమా? అదేంలేదే!

>> విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని వెల్లడించారు, బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు చేశామని వివరించారు. 2014 నుంచి 2,605 కిలోమీటర్ల జాతీయ రహదారులను వేశామని, భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు ఏర్పాటు చేశామన్నారు. ఈఏడాది రూ.5,337 కోట్ల రూపాయల బడ్జెట్‌ను రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు కేటాయించామని, ఏరుపాలెం నంబూరు మధ్య, మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 2014 నుంచి 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మించామన్నారు. విభజన హామీల కింద తెలంగాణలో వెనుకబడిన 9 జిల్లాలకు రూ.2,700 కోట్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ఐదు కొత్త వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇవ్వడంతోపాటు అమృత్ భారత్ కింద 40 రైల్వే స్టేషన్లు రీడెవలప్ చేశామని స్పష్టం చేశారు. పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, 31 లక్షల టాయిలెట్లను స్వచ్ఛ భారత్ మిషన్ కింద నిర్మించామన్నారు. అలాగే ఇవే కాకుండా ప్రజలకు తాగునీరు అందించాలని జల్జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు మంజూరు చేశామని, 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను ఇవ్వడంతోపాటు 199 జనఔషది కేంద్రాలను ఏర్పాటు చేశామని నిర్మాల సీతారామన్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యత దక్కిందని ఆమె అన్నారు. బడ్జెట్‌లో బీహార్‌తో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణకు కూడా నిధులు ఇచ్చామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో సుదీర్ఘంగా చర్చిస్తున్నామని, పీఎం గతిశక్తి ద్వారా రాష్ట్రాల మధ్య అసమానతల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నామనడం సరికాదన్న నిర్మలా సీతారామన్, తన ప్రసంగాన్ని అడ్డుకున్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలను ఉద్దేశించి లెక్కలతో సహా తెలంగాణకు నిధుల కేటాయింపులను ఈ సందర్భంగా వివరించారు.

# లోటు రానివ్వం

>> ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాఖలు చేసిన పిటిషన్ డబ్ల్యు పి 1230/2023 పై శుక్రవారం ఢిల్లీలో సుప్రీం కోర్టు లో విచారణకు వచ్చిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు,న్యాయ వాదులతో కలిసి విచారణకు స్వయంగా హాజరయ్యారు.అనంతరం ఆయన మట్లాడుతూ కోర్టు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసిందని,ఈ నెల 25వ తేదీ కల్లా అన్ని వాదనలపై షార్ట్ నోట్స్ సమర్పించాలన్నారని అన్నారు. అంటే ఈ నెల 19 నుంచి 21వరకు జరగాల్సిన బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ యధాతథంగా ఉంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం నాటి సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వం వాదనలకు మద్దతుగా నిలిచిందని, ఇది రాష్ట్ర హక్కులను రక్షి ంచడంలో ముందడుగు అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ రోజు విచారణకు తెలంగాణ ప్రభుత్వం తరపున నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ న్యాయవాదులు వైద్యనాథన్, గోపాల్ శంకర్ నారాయణ ,అంతర్రాష్ట్ర నీటి వనరుల విభాగం అధికారులు, ఇఎన్సి (ఒఅడ్ ఎం)తదితరులు హాజరయ్యారు.

**కృష్ణానీటి కేటాయింపుపై సుప్రీం విచారణ 27కు వాయిదా**


కృష్ణా జలాలు సెక్షన్ 3 ప్రకారం పంపిణీ చేయాలనే నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన వాజ్యం ఈనెల 27కు వాయిదా వేశారు. గురువారం సుప్రీం కోర్టులో వాదనలు వినాల్సి ఉండాల్సి ంది. రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులు చేయాలని సెక్షన్ 3 ప్రకారం కేంద్రం జారీ చేసిన విచారణ విధివిధానాల ను ఆంధ్రప్రదేశ్ సవాలు చేస్తూ దాఖలు చేసిన కేసులో తుది వాదనలు ఈ నెల 27 వ తేదీన వినాలని సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకొంది . గురువారం దీనిపై తుది వాదనలు వినాల్సి ఉంది . ఐతే ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి తో తదుపరి వాదనలు 27 న న్యాయస్థానం వినసుంది.

# కోళ్ల వైరస్‌కు హెల్ప్‌లైన్

>> శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పశుసంవర్ధక శాఖ కేంద్ర కార్యాలయం, హైదరాబాద్‌లో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. అనుమానాల నివృత్తికి, వైరస్‌పై అవగాహన కోసం 04023314876 నంబరులో సంప్రదించాలని అధికారులు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 1,300 సత్వర స్పందన బృందాల (ఆర్ఆర్‌టీ)ను ఏర్పాటు చేశారు. ఈ బృందంలో ఒక వైద్యుడు, ఇద్దరు పారా మెడికల్ సిబ్బంది ఉంటారు. కోళ్లు అనారోగ్యంగా ఉన్నాయని లేదా ఇతరత్రా కారణాలతో ఎవరైనా పౌల్ట్రీ యజమానులు ఫోన్ చేస్తే వెంటనే ఈ బృందాలు వెళ్లి చికిత్స అందిస్తాయి. ఆర్ఆర్‌టీ సభ్యులకు ప్రత్యేకంగా పీపీఈ కిట్‌లను అందించారు. వ్యాధి సోకిన కోళ్లు రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలంటూ ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే సూచించారు. ఇందులో భాగంగానే సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కాగా, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలు కనిపించలేదని అధికార వర్గాలు తెలిపాయి. అయితే ఖమ్మం జిల్లాలో కొన్ని కోళ్లు కొక్కెర వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్టు పరీక్షల్లో తేలిందని చెప్పాయి. మరోపక్క పౌల్ట్రీ నిర్వాహకులతో పశుసంవర్ధక శాఖ అధికారులు వరుస సమావేశాలు నిర్వహిస్తూ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నారు.

# మార్చి 3 తర్వాత గ్రూప్-1 ఫలితాలు

>> చేసినట్టు తెలుస్తోంది. నెలాఖరులోగానే ఫలితాలను వెల్లడించడానికి కమిషన్ సిద్ధపడినప్పటికీ.. మార్చి 3 వరకు ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపు ఉన్న నేపథ్యంలో లెక్కింపు పూర్తయిన తరువాత ఎన్నికల కోడ్ ముగియగానే ప్రకటించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల ఫలితాల వెల్లడికి అడ్డంకులు తొలగిపోయాయి. జీవో నం.29కు వ్యతిరేకంగా దాఖలైన రెండు పిటిషన్లను ఫిబ్రవరి 3వ తేదీన సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడం, దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. విచారణ జరిపిన సుప్రీంకోర్టు అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసి.. గ్రూప్ -1 ఫలితాల వెల్లడికి అనుమతించింది. దీంతో గ్రూప్-1 ఫలితాలను వెల్లడించేందుకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరయ్యారు. దాని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడ్డారు. గ్రూప్-1 మెయిన్స్‌లో అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలను కమిషన్ తమ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు ఉద్యోగ ప్రకటనలోనే పేర్కొన్న విషయం తెలిసిందే. మెయిన్స్‌లోని 6 పేపర్లలో సాధించిన మార్కులను కలిపి 1:2 మెరిట్ జాబితాను కమిషన్ ప్రకటించనుంది. మెరిట్ జాబితాను ప్రకటించిన అనంతరం అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేయనున్నారు. గతంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించే విధానాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 1:2 మెరిట్ జాబితాను ప్రకటించిన అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తికాగానే.. అభ్యర్థులకి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా నియామకాలను చేపట్టనున్నారు.


గురువారం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పద మృతి

>> ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. ఆసుపత్రికి తరలించక ముందే దేవేందర్ కొన్ని గంటల ముందే మృతి చెందినట్టు ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. విద్యార్థి మరణ వార్త తెలుసుకొని తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. విద్యార్థి మృతి చెందడంతో న్యాయం చేయాలంటూ, విద్యార్థి కుటుంబ సభ్యులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు... విద్యార్థి మృతి పై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.... విషయం తెలుసుకున్న జిల్లా ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి కమలాకర్ రెడ్డి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని , విద్యార్థి మృతి పై వివరాలను సేకరించారు.. పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు చేరుకొని బంధువుల ఆందోళన విరమించేలా సర్ది చెప్పారు.. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం విద్యార్థి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు... విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కుల్కచర్ల ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

**విద్యార్థి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే టిఆర్ఆర్ పరామర్శ**

విద్యార్థి మృతి చెందిన వార్త తెలుసుకొని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలను తెలుసుకున్నారు.. విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబంలో ఒకరికి ఏదైనా ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, విద్యార్థి మృతి పట్ల సంతాపం తెలిపారు..

**విద్యార్థి మృతి బాధాకరం : మాజీ ఎమ్మెల్యే**

మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. చిన్న వయసులో విద్యార్థి మృతి బాధాకరమని, కుటుంబ సభ్యులను ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని అధికారులను కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 14-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
కృ.విదియ రా.9.53
పుబ్బ రా.11.08
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.9.02-9.48, 2) మ.12.53-1.39
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.5.00-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. దైవదర్శనాలు.

**వృషభం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు నిదానంగా పరిష్కరించుకొంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఖర్చులు.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకొంటారు. వాహనయోగం.

**కన్య :** సంఘంలో మంచి గుర్తింపు పొందుతారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు.

**తుల :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఖర్చులు పెరుగుతాయి.

**ధనుస్సు:** స్వంత ఆలోచనలతో ముందుకు సాగడం మంచిది. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరం. సోదరుల కలయిక.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనాలు కొనుగోలు.

**మీనం :** నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కెసిఆర్ అధ్యక్షతన 19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి13:** ఈ నెల 19వ తేదీన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో విస్తృత స్థాయి సమావేశం జరుగనున్నది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు హాజరుకానున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించనున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రధానంగా చర్చ జరుగుతుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించేందుకు, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలు శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో చర్చించనున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు ఈ సమావేశంలో తీసుకుంటారని.. తప్పనిసరిగా భేటీకి నేతలు రావాలని కేటీఆర్ కోరారు.

## 'కార్డు'ల సవరణకు తాజా చర్యలు

>> పాతకార్డుల్లో కొత్తగా నమోదు చేయాని పౌరసరఫరాలశాఖ లక్ష్యంగా పెట్టుకొని నవీకరనణ చేస్తున్నది. అదనంగా చేరిన లక్షల మందికి ఆరుకిలోల బియ్యం పంపిణీ చేస్తే రేషన్ ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.32 కోట్ల ఆర్థిక భారం పడుతుందని పౌర సరఫరాల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

హీరో నాగార్జున పరువునష్టం కేసు

# నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి కొండా సురేఖ

కేసు విచారణ 27కు వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో నాగార్జున దాఖలు చేసిన పరువునష్టం కేసుకు సంబంధించి మంత్రి కొండా సురేఖ గురు వారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా సురేఖ తరపున ఆమె న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే హీరో నాగార్జునతోపాటు ఆయన తనయుడు నాగచైతన్య, కోడలు సుప్రియ, ఇతర కుటుంబసభ్యులు కోర్టులో వాంగ్మూలం ఇవ్వ డం తెలిసిందే. నాగార్జున తరపున వాదించిన న్యాయవాది అశోక్‌రెడ్డి బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలని ఆయన కోర్టుకు విన్నవించారు. మంత్రి సురేఖ తరపున ఆమె న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను న్యాయమూర్తి ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశారు.

# మొయినాబాద్ ఫాంహౌస్‌లో కోడి పందేల రగడ

ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసుల నోటీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల తోల్కట్టలో ఫాం హౌస్‌లో వెలుగుచూసిన కోడి పందాల రగడపై ఫాం హౌస్ యజ మాని బిఆర్ఎస్ ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల్లో తమ ముందు హాజరై అన్ని వివరాలు తెలపాలని అందు లో కోరారు. ఫాం హౌస్‌ను ఎంత మందికి లీజుకు ఇచ్చారు...? లీజు దారులు ఎవరు? ఇక్కడ జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాల గురించి మీకు తెలుసా? అనే ప్రశ్నలతో కూడిన నోటీసులను బిఆర్ఎస్ ఎంఎల్‌సి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు అందించినట్లు తెలిసింది. లీజులకు సంబంధించిన పత్రాలు అన్నింటిని తమకు అం దించాలని పోలీసులు కోరారు. మంగళవారం రాత్రి వేళ ఈ ఫాం హౌస్‌లో కోడి పందాలు సాగుతున్న సమయంలో సైబరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించి 61 మందిని అదుపులోకి తీసుకోవడం విదితమే. వీరి వద్ద నుంచి 30 లక్షల రూపాయల న గదు, జూద క్రీడల్లో ఉపయోగించే కోటి రూపాయల విలువైన బెట్టింగ్ కాయిన్లు లభ్యమవడం విదితమే. దీంతో పాటు 50 కార్లు, 80 పందెం కోళ్లన పోలీసులు జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే కావడం గమనార్హం. కోడి పందాలను వీక్షించేందుకు ఫ్లడ్ లైట్లు, టెంట్లు ఏర్పాటు చేయడం విశేషం. పోలీసు లు అదుపులోకి తీసుకున్న వారికి నోటీసులు ఇచ్చి పంపించి వేయగా పారిపో యిన వారి కోసం గాలింపు చేబట్టారు. కాగా కోడి పందాలు జరిగిన ఫాం హౌస్ బిఆర్ఎ స్ ఎంఎల్‌ఎసి పో చంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా తేలడంతో పోలీసులు గురువారం నాడు ఆయనకు నోటీసులు జారీ చేశారు.

# కనుల పండువగా మన్యంకొండ శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం

హాజరైన ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు స్వామివారి రథోత్సవ వేడుక కనుల పండుగగా సాగింది. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవానికి తెల్లవారుజామున లక్షలాది మంది భక్తుల నడుమ జరిగింది. వేడుకను తిలకించడానికి ఉమ్మడి జిల్లా నుంచి కాకుండా కర్ణాటక ఆంధ్ర మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వేలాదిగా భర్తలు తరలిరావడంతో మన్యంకొండ జనసంద్రమైంది. బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దక్షిణాది టిబెటియన్ బౌద్ధమత కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన

మైసూర్‌లోని బైలకుప్పేకు రాక

గోల్డెన్ టెంపుల్‌సహా పలు చారిత్రక ప్రదేశాల సందర్శన

సమస్యలను వివరించిన టిబెటియన్ శరణార్థులు

నేటి ఉదయం దలైలామాతో భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండ్రోజుల పర్యటనలో భాగంగా కర్ణాటకలోని మైసూర్ జిల్లాలోని టిబెటియన్ శరణార్థుల పునరావాస కేంద్రమైన బైలకుప్పేకు చేరుకున్నారు. 1950లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన సమయంలో వేలాది మంది టిబెటియన్ శరణార్థుల ఇండియాకు తరలివచ్చారు. వీరందరికీ కేంద్ర ప్రభుత్వం కర్నాటకలోని మైసూర్ జిల్లా బైలకుప్పే ప్రాంతంలో పునరావాసం కల్పించింది. వీరికి నివాసాలను ఏర్పాటు చేయడంతోపాటు వ్యవసాయం చేసేందుకు అనువుగా 15 వేల ఎకరాలకుపైగా అటవీ స్థలాన్ని కేటాయించింది. దక్షిణ భారతదేశంలోని టిబెటియన్ బౌద్ధమత కేంద్రం ప్రస్తుతం బైలకుప్పేలో ఉంది. ఈ ప్రాంతంలో 15 వేల మందికిపైగా టిబెటియన్ శరణార్థులు ఇక్కడ నివసిస్తున్నారు. టిబెటియన్ బౌద్ధ సంప్రదాయాలకు అనుగుణంగా అనేక మఠాలు, మఠ పాఠశాలలు, దేవాలయాలను నిర్మించుకున్నారు.

ఈ నేపథ్యంలో టిబెటియన్ శరణార్థుల స్థితిగతులు, సమస్యలను తెలుసుకునేందుకు బైలకుప్పేకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బౌద్ధ మత గురువు 14వ దలైలామా ప్రతినిధి జుగ్మే జిగ్నే, మైసూర్ కాలనీల ప్రధాన ప్రతినిధి జూనియర్ జుగ్మే సుల్ట్రాన్, జిల్లా మైనారిటీ అధికారి శిల్ప, స్థానిక అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైలకుప్పేలోని ఎఫ్‌టిసిఐ గెస్ట్ హౌజ్ నుండి స్థానిక గోల్డెన్ టెంపుల్‌ను దర్శించారు. గోల్డెన్ టెంపుల్ విశేషాలను బౌద్ధ మత గురువులను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా పద్మ సంభవ, బుద్ధ, అమితాయుస్‌ల ఎత్తయిన (40 అడుగుల) భవ్య విగ్రహాలను దర్శించుకున్నారు. గోల్డెన్ టెంపుల్‌తో పాటు పెనూర్ రింపూచె సమాధి, సెరా లాచె ఫిలాసఫీ యూనివర్శిటీ టెంపుల్, ఆర్గానిక్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్, ఓల్డేజ్ హోంలను సందర్శించారు.

అనంతరం దలైలామా ప్రతినిధి జుగ్మెతోపాటు స్థానిక అధికారులు, బౌద్ధ మతగురువులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1950లో టిబెట్ నుండి ఇండియాకు వలస వచ్చిన వారిలో చాలా మందికి ఆధార్ కార్డులు లేవని తమ ప్రాంతంలో ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు విస్తరణలో భాగంగా చాలా మేరకు స్థలాన్ని కోల్పోతున్నామని, తగిన పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కన్నడ రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయంసహా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, బైలకుప్పేలో సాగు చేసుకుంటున్న టిబెటియన్ రైతులకు సైతం వాటిని వర్తింపజేయాలని కోరారు.

ఏనుగుల బెడద తీవ్రంగా ఉందని, వీటి దాడిలో మరణిస్తే సాయం అందడం లేదన్నారు. తాము విదేశాలకు వెళ్లేందుకు, తమ బంధువులు ఇక్కడికి వచ్చేందుకు వీసాల మంజూరు విషయంలో ఇండియన్లతో పోలిస్తే అనేక ఆంక్షలు విధిస్తున్నారని, ఇవి తమకు ఇబ్బందిగా మారిందన్నారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలోనే వాటి పరిష్కారానికి క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు శుక్రవారం ఉదయం బండి సంజయ్ 14వ బౌద్ధ మతగురువు దలైలామాతో భేటీ కానున్నారు.



కోర్టు ఆవరణలో ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

# మహిళా న్యాయమూర్తిపై దాడికి నిందితుడి యత్నం

దేహశుద్ధి చేసిన కొందరు న్యాయవాదులు!

నేడు లాయర్ల విధుల బహిష్కరణ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పలు కేసు నిమిత్తం కోర్టుకు హాజరైన నిందితుడు మహిళా జడ్జిపై దాడికి ప్రయత్నించాడు. దీంతో న్యాయస్థానం ఆవరణలో తీవ్రకలకలం నెలకొంది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం జరిగింది. అత్తాపూర్ సిక్ విలేజ్ కు చెందిన కరణ్‌సింగ్ అలియాస్ సర్దార్ చీమకుర్తి (22) వివిధ కేసులలో నేరస్తుడు. అరెస్టై చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. కరణ్‌సింగ్‌ను గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరిచి విచారణ చేపట్టారు. రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ అదనపు సెషన్‌జడ్జి హారీష నిందితుడు కరణ్‌సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు.

అయితే జైలులో జరుగుతున్న ఇబ్బందులను గురించి జడ్జికి చెప్పే ప్రయత్నం చేశాడు. అలాగే నిందితుడు కరణ్‌సింగ్ జడ్జిపై చెప్పును విసిరినట్లు విశ్వసనీయ సమాచారం. దాంతో జడ్జితోపాటు న్యాయవాదులు సిబ్బంది అక్కడ ఉన్నవారు ఒక్కసారి షాకయ్యారు. అప్రమత్తమైన పోలీసులు నిందితుని అక్కడి నుంచి తీసుకు వెళ్తుండగా కొందరు న్యాయవాదులు నిందితుడికి దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. జడ్జిపై జరిగిన దాడిని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బార్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుడికి కఠిన కారాగార శిక్ష విధించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. జడ్జి పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం తెలంగాణ వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో విధులు బహిష్కరి స్తున్నట్లు ఆయన తెలిపారు. జడ్జిపై దాడికి నిరసనగా కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆందోళనకు దిగారు. కాగా నిందితుడిని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# నేడు కులగణన, వర్గీకరణపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్

సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** కులగణన, వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ గాంధీభవన్ వేదికగా శుక్రవారం చేపడుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నేతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. తొలుత గాంధీ భవన్‌లో జరుగబోయే కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ డిప్యూటీ సిఎం భట్టి చేయబోతున్నారు. సబ్‌కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కో చైర్మన్ మంత్రి దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం, సీతక్క, ఎంపి మల్లు రవిలతో పాటు ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ పాల్గొని ప్రజెంటేషన్ ఇస్తారు.



**ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డితో పుదుచ్చేరి హోం శాఖ మాజీమంత్రి కందస్వామి భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** పుదుచ్చేరి రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి కంద స్వామి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో పుదుచ్చేరి రాష్ట్రంలో వచ్చే సంవత్సరం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల అంశం చర్చకు వచ్చింది. కొన్నేళ్ల క్రితం పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా చిన్నారెడ్డి ఉన్న సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పుదుచ్చేరి రాష్ట్రానికి చిన్నారెడ్డి సెంటిమెంట్‌గా మారడంతో ఆ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి కంద స్వామి హైదరాబాద్‌కు వచ్చి చిన్నారెడ్డితో సమావేశమయ్యారు. పుదుచ్చేరి రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డిని కంద స్వామి ఆహ్వానించారు. పుదుచ్చేరిలో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కంద స్వామి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కోరారు. త్వరలోనే పుదుచ్చేరి రాష్ట్ర పర్యటనకు వస్తానని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ భేటీలో టిపిసిసి ఓబీసీ సెల్ సమన్వయకర్త విక్రమ్ యాదవ్ కూడా ఉన్నారు.

# మాలలకు అన్యాయం జరిగే వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

మాల సంఘాల జెఏసి చైర్మన్ జి.చెన్నయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేసిన అశాస్త్రీయ వర్గీకర ణను వ్యతిరేకిస్తున్నాం మాలసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాలలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రీసర్వే చేసినట్టుగా ఎస్సీల జనాభాను రీసర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. త్వరలో లక్షలాది మంది మాలలతో హైదరాబాదులో భారీ సభను నిర్వహిస్తామని శుక్రవారం నిర్వహించే తెలంగాణ బంద్‌తో మాల సంఘాల జేఏసీ కి సంబంధం లేదు దీన్ని మాల సమాజమంతా గమనించాలన్నారు. మాలలకు జరిగే అన్యాయంపై మాట్లాడని మాల ఎంఎల్ఏ లు పదవులకు రాజీ నామా చేయాలని చెన్నయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15 తరువాత జేఏసీ నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెన్నయ్య పేర్కొన్నారు.

# జర్నలిస్టుపై దాడి కేసు.. 'సుప్రీం'లో మోహన్‌బాబుకు ఊరట

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జర్నలిస్టుపై జరిగిన దాడి కేసులో టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కే సులో సుప్రీం ధర్మాసనం మోహన్ బాబుకు గురువారం నాడు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది డిసెంబర్ 10వ తేదీన శివార్లలోని జల్‌పల్లి వద్ద గల నివాసం వద్ద మోహన్ బాబును ప్రశ్నించిన ఓ టివి ఛానల్ జర్నలిస్టుపై ఆయన స్వయంగా దాడి చేయడం తెలిసిందే. చానల్ లోగోను లాక్కుని మరీ దాడికి దిగడంతో జర్నలిస్టు గాయపడడం విదితమే. దీనిపై బాధిత జర్నలిస్టు చేసిన ఫిర్యాదు మేరకు పహాడి షరీఫ్ పోలీసులు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీని తరువాత ఈ కేసును కొట్టి వేయాలని మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించగా దీనిని ధర్మాసనం తిరస్కరించింది. ఆఖరుకు ముందస్తు బెయిల్ కూడా లభించలే దు. దీంతో మోహన్ బాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం వాదనలు జరిగాయి. ప్రస్తుతం బాధిత జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితి ఎలా వుందని ధర్మాసనం అడిగింది. ఆయన ఆరోగ్యం బాగానే వుందని న్యాయవాది తెలిపారు. దీనిపై విచారించిన అత్యున్నత న్యాయస్థానం మోహన్ బాబుకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**హైకోర్టులో విచారణ వాయిదా**

మరోవైపు ఇదే ఘటనలో పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని మోహన్ బాబు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. మోహన్ బాబుకు సుప్రీం కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిన విషయాన్ని పిపి హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సమయం కావాలని మోహన్‌బాబు తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. దీంతో ఈ కేసు విచారణను హైకోర్టు మార్చి నాలుగవ తేదీకి వాయిదా వేసింది.

# ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పిఆర్‌సిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 13:** పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిఆర్‌సిఐ), హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రేడియో సామాజిక చైతన్యాన్ని ఆకర్షించడంలో, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే అంశంపై ఈ కార్యక్రమంలో విశిష్ట వ్యక్తులు పాల్గొన్నారు. మీడియా, పబ్లిక్ రిలేషన్స్, ప్రాశాసనిక రంగాలకు చెందిన ప్రముఖులు రేడియో చరిత్రాత్మక ప్రాముఖ్యతను, డిజిటల్ యుగంలో దాని పాత్రను చర్చించారు.కీలక ప్రసంగాన్ని అందించిన ఆర్‌వి చంద్రవదన్, (రిటైర్డ్ ఐఎఎస్ అధికారి), ముఖ్య అతిథి, రేడియో పిల్లలు, యువత, వృద్ధులకు విశ్వసనీయ మిత్రంగా నిలిచిందని గుర్తుచేశారు. 'రేడియో వినోదం, సమాచారం, విద్య అందించే విశ్వసనీయ మాధ్యమంగా సమాజంలో ప్రాధాన్యత పొందింది. గీతాలు, గేయాలు, కథలు, సీరియల్స్, వార్తలు, వాతావరణ సమాచారం వంటి అనేక అంశాలను ప్రజలకు చేరువ చేసింది' అని ఆయన అన్నారు. అయితే, డిజిటల్ మీడియా కృత్రిమ మేధస్సు (ఏఐ) పెరుగుదల కారణంగా రేడియో ప్రాధాన్యత తగ్గుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# బిజెపి, బిఆర్ఎస్ లీడర్లు ఇప్పటికైనా కులగణనలో పాల్గొనాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్ లో జరుగుతున్న అక్రమాలకు బాధ్యుడు కేటీఆర్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ విమర్శించారు. గురువారం గాంధీభవన్ విలేఖరులతో అద్దంకి దయాకర్ మాట్లాడుతూసారా అమ్మి జైలుకు వెళ్లొచ్చి, ఫార్ములా రేస్ లో విచారణ కు వెళ్లి జై తెలంగాణ అంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ను క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని ఆవేదన చెందారు.అత్యాధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినోజూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ లో జరుగుతున్నాయి ఆయన వివరించారు. కేటీఆర్ బావమరిది ఇంట్లో పార్టీ లో కొకైన్ పట్టుబడింది అయితే ఆ మాత్రం తీసుకోవద్ద అన్నట్లు మాట్లాడుతున్నారు విమర్శించారు. పీసీసీ హోదా లో రేవంత్ రెడ్డి వైట్ చాలెంజ్ చేస్తే హై కోర్టుకు వెళ్ళి పరువు నష్టం కేసు పెడతాడు. కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారు.బి ఆర్ ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్ తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయి.జై తెలంగాణ అనే హక్కు మీకు లేనే లేదు.పది మంది ఎమ్మెల్యేలు ఎందుకు పార్టీ ఫిరాయించారో అర్థం చేసుకోండి అని హితవు చెప్పారు.హీరో కావడానికి జీరో పనులు కేటీఆర్ చేస్తున్నాడు.నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదు.కేటీఆర్ కూడా శిక్షార్హుడే. దొంగలకు లీజును ఇస్తే ఇచ్చిన వాళ్ళు దొంగలే అవుతారు అని దయాకర్ సూత్రీకరణ చేశారు.సూరత్ పోర్టు నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు గంజాయి వస్తుందని అన్నారు. పోలీసులు కూడా అండర్ కవర్ ఆపరేషన్ లో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్ వ్యవహారం బయట పడిందని తెలిపారు.ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వంపార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నానన్నారు.

# పోలీసు కస్టడీలో మస్తాన్‌సాయి

లావణ్య అందించిన హార్డ్‌డిస్క్ ఆధారంగా ప్రత్యేక విచారణ

మహిళల నగ్నవిడియోలపై లోతుగా విచారణ చేసే అవకాశం

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సైబర్ నేరం, లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిలింగ్ కేసుల్లో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న యూట్యూబర్ మస్తాన్‌సాయిని కోర్టు అనుమతితో నార్సింగి పోలీసులు మూడు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు మస్తాన్‌సాయిని లావణ్య అందించిన హార్డ్‌డిస్క్‌ను ఓపెన్ చేసి విచారించనున్నట్లు తెలిసింది. ఆ హార్డ్‌డిస్క్‌లో లావణ్య ఆరోపించినట్లు 300 మంది మహిళలు, యువతుల నగ్నఫొటోలు, విడియోలు ఉన్నాయా? లేదా? అన్నది పోలీసులు బట్టబయలు చేయబోతున్నారు.

ఈ హార్డ్‌డిస్క్‌లో సినిమా, యాంకరింగ్, బడా పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మహిళలు, యువతుల నగ్న విడియోలు ఉన్నాయని లావణ్య ఆరోపించారు. ముందుగా యువతులు, మహిళలకు డ్రగ్స్ అలవాటు చేసి, బానిసలుగా చేసిన తరువాత వారికి తెలియకుండానే వారికి సంబంధించిన నగ్న విడియోలు తీయడం, ఆ తరువాత వారికి చూపించి బ్లాక్‌మెయిలింగ్ చేయడం, లైంగికంగా లోబరుచుకోవడం, డబ్బులు కావాలని వేధించడం చేస్తున్నాడని లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్ సాయి వలలో చిక్కుకొని విలవిలలాడుతున్న మహిళలు, యువతులు ఇతడి బ్లాక్‌మెయిలింగ్‌పై విసిగిపోయినా, తమ కుటుంబం పరువు పోతుందని పోలీసు స్టేషన్లకు రావడం లేదన్న సమాచారం ఉంది. ఇప్పటికే మస్తాన్‌సాయిపై డ్రగ్స్ కేసులు నమోదై ఉన్నాయి. ఇతడికి డ్రగ్స్ ఎక్కడ లభిస్తుంది? ఎక్కడి నుంచి? ఎవరి నుంచి ఇతడు డ్రగ్స్ తీసుకు వస్తున్నాడు? ఎక్కడెక్కడ విక్రయిస్తున్నాడు? వంటి అంశాలపై నార్సింగి పోలీసులు కూలంకుశంగా విచారించబోతున్నారు. అత్యాధునికమైన సీక్రెట్ కెమెరాలు అమర్చడం, మహిళలకు తెలియకుండానే వారి మొబైల్ ఫోన్‌లను హ్యాక్ చేయడం, వారి వ్యక్తిగత సమాచారం అంతా దొంగిలించడం, కాల్‌రికార్డింగ్‌లు వినడం, మొబైల్ ఫోన్ స్క్రీన్‌తోనే విడియోలు తీయడం ఇతడికి వెన్నతో పెట్టిన విద్య అని లావణ్య ఆరోపించారు. లావణ్య ఫిర్యాదులు, ఆరోపణలతో పాటు హార్డ్‌డిస్క్‌లో లభించే సాంకేతిక అంశాలపై లోతుగా విచారించి, చట్ట పరిధిలో కఠినమైన శిక్ష పడేలా నార్సింగి పోలీసులు తమ విచారణను కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

మహిళలు, యువతులకు సంబంధించిన నగ్న విడియోలను అశ్లీల వెబ్‌సైట్లకు కూడా అమ్మినట్లు సమాచారం ఉంది. అలాగే ఇలాంటి హార్డ్‌డిస్క్‌లు మస్తాన్‌సాయి వద్ద ఇంకెన్ని ఉన్నాయి? ఎక్కడెక్కడ దాచాడు? తదితర అంశాలపై పోలీసులు కూపీ లాగుతున్నారు. మూడు రోజుల విచారణ అనంతరం సంచలన విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. నగ్న విడియోలలో ఉండే మహిళలు, యువతుల వ్యక్తిగత జీవితాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు వహించడం జరుగుతుందని పోలీసులు వివరించారు.

# రాజ్‌తరుణ్ కుటుంబానికి క్షమాపణ చెప్పిన లావణ్య



కోకాపేట్‌లోని తన ఇంట్లో మీడియాతో మాట్లాడుతున్న లావణ్య

సెప్టెంబరులో డిఐతో కేసు గురించే మాట్లాడాను

ఇకపై మీడియా ముందుకు రానని ప్రకటన

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గురువారం మధ్యాహ్నం మస్తాన్‌సాయిని నార్సింగి పోలీసులు కస్టడీకి తీసుకు న్నారని తెలియగానే గండిపేట మండలం కోకాపేటలోని తన ఇంట్లో లావణ్య మీడియా సమావేశం నిర్వహించారు. మస్తాన్‌సాయికి సంబంధించిన నేరాలు-ఘోరాలను వివరించారు.

మస్తాన్‌సాయి ప్రత్యేక యాప్ తయారుచేసుకొని మహిళలు, యువతులకు తెలియకుండానే వారి ఫోన్లలో ఆ యాప్‌ను వేస్తాడని, దాని ద్వారా సదరు మహిళల వ్యక్తిగత నగ్న విడియోలు తీసుకొని, వాయిస్‌కాల్స్ రికార్డింగ్‌లు చేసుకొని బ్లాక్ బెయిల్ చేస్తాడని వివరించారు. పార్టీల పేరిట పిలి పించుకొని కనురెప్ప కాలంలోనే మహిళలు తాగే లిక్కర్ గ్లాస్‌లో ప్రత్యేకమైన లిక్విడ్, పౌడర్ వేయడం చేస్తుంటారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 44 మందివి 2500లకు పైగా విడియోలు ఉన్నాయన్నారు. నా విడియోలతోపాటు మరో 850 విడియోలు మస్తాన్‌సాయి వద్ద ఉన్నాయని, అతడిపై కేసు పెట్టిన రోజే పోలీసులకు తెలిపినట్లు పేర్కొంది. నేను డిఐతో కేవలం కేసు గురించి మాత్రమే మాట్లాడానని, ఆ విడియో సైతం పోలీసులకు ఇచ్చిన హార్డ్‌డిస్క్‌లో ఉందన్నారు. మస్తాన్ విషయంపై తాను కోర్టులో చూసుకుంటాన్నారు.

రాజ్‌తరుణ్ కుటుంభానికి మనస్పూర్తిగా క్షమాపణలు చెబుతున్నానని లావణ్య మీడియా ముందు పేర్కొన్నారు. నేను రాజ్ తరుణ్ గొడవ పడేందుకు మస్తాన్ సాయి కారణమని ఆరోపించారు.

**లావణ్య లాయర్**

మస్తాన్‌సాయి కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తాయని లావణ్య తరపు లాయర్ వివరించారు.

లావణ్య విడియోలను కావాలని లీక్ చేస్తుందని ప్రచారం చేస్తున్నారని, ఆమె లీక్ చేసినట్లు ఆధారాలుంటే చూపండి, లేదా ఆమెకు సంబంధించిన విడియోలు ప్రసారం చేయడం ఆపండని పేర్కొన్నారు.

మస్తాన్‌సాయి లావణ్య ఇంటికి గత నెల 30న ఒల్వో కారులో వచ్చాడని, ఆ కారు ఇంకా ఇక్కడే ఉందని, పోలీసులు దాన్ని శోధించాలని, అందులో డ్రగ్స్ ఉన్నాయేమో చూడాలని కోరాడు. ఏ మహిళకు సంబంధించిన నగ్న విడియోలు యూట్యూబ్‌లలో ప్లే చేయకూడదని, ఇలా చేయడం చట్ట పరిధిలో నేరమని తెలిపాడు. మస్తాన్‌సాయి తను చేసిన రికార్డులను తన స్నేహితులకు ఇచ్చినట్లు అనుమానం వస్తుందన్నాడు.పోలీసులను మస్తాన్ సాయి తన తండ్రి పరపతితో, డబ్బులతో మేనేజ్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని లావణ్య తరపు లాయర్ వివరించారు.

# కాంగ్రెస్‌పార్టీ అంటేనే దగా.. మోసం

46శాతం రిజర్వేషన్‌తో బిసిబిల్లు పెట్టాలి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా.. మోసం... రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారనే రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దుచేసుకున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. గురువారం జనగామ మండలం పెంబర్తి గ్రామాన్ని ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, అలాగే గ్రామంలోని సర్దార్‌సర్వాయిపాపన్నల విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పెంబర్తి గ్రామంలోని హస్తకళలను పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో మహన్మయి ఆలయంలో ప్రత్యేక పూజలో కవిత పాల్గొన్నారు. ఆలయంవద్ద పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిన్నపెల్లి శ్రీనివాస్ పూసల కులం వారిని తెలంగాణ వచ్చాక సంచార జాతులనుంచి తొలగించారని, తమకు న్యాయంచేయాలని వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెంబర్తి గ్రామం కళాకారులకు నిలయమన్నారు. అరవైఏళ్ల పాలనలో జనగామ జిల్లా కావడం, మెడికల్ కళాశాల రావడం అది కేవలం కేసీఆర్ వలన సాధ్యమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం పెంబర్తి గ్రామంలో బస్టాప్ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. గ్రామ మహిళలు కోరినట్లుగా పెంబర్తి గ్రామంలో పర్మినెంట్ బస్టాప్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ సభలో బీసీ రిజర్వేషన్ 42శాతం ఇస్తామని డిక్లరేషన్ ఇచ్చారని అది ఖచ్చితంగా సాధిస్తామన్నారు. గత పదమూడేళ్లుగా జాగృతి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఒక పెద్దదొంకపార్టీ అని, అది ఏ హామీ ఇచ్చినా నెరవేర్చదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే బీసీ బిల్లు 42శాతం పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని, మొత్తం మూడు బిల్లులు 46శాతం రిజర్వేషన్‌తో బిల్లుపెట్టాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలలో 42శాతం, ఉద్యోగాలలో 46శాతం, విద్యలో 46శాతం బిల్లులు పెట్టాలని బీఆర్ఎస్‌పార్టీ డిమాండ్‌చేస్తుందన్నారు. కాగా, బుధవారం ఉపముఖ్యమంత్రి భట్టి చెప్పినట్లుగా రిజర్వేషన్‌కు సమయం ఇవ్వడం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే అరవైశాతం కులగణన జరగలేదని మా దృష్టికి వచ్చిందని, ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా ఉపకులాల గురించి ప్రజలు తెలియచేయలేదని మా దృష్టికి తీసుకవచ్చారన్నారు. ఎంత సమయం అయినా బీసీ మొత్తం కులగణన జరిగే వరకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. బీసీ కులగణన గురించి సీఎం ఫోటోకాకుండా టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఎక్కువ ప్రచారం చేయాలని కోరుతున్నా మన్నారు. ఇది బీసీల తొలివిజయం మాత్రమే కానీ ఇది బిల్లు అయ్యేవరకు ముందుకువెళ్లాలని, అందరు సహకరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ చిలువేరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

మానవుడన్నాక ఏవో గుణదోషాలుండడం సహజమే! ఏదో ఆవేశం వల్ల కటువుగా మాట్లాడినంత మాత్రాన అతడి స్వభావం అంతేకాబోలు అనుకోరాదు.

-శరత్‌చంద్ర

# అవి అనుచితాలేనా?

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు తప్పవు. ఎన్నికలంటే జయాపజయాల చక్రబంధంలో చిక్కుకుని విజయం కోసం ప్రతి రాజకీయ పార్టీ ఓటర్లను ఆకర్షించడం కోసం ప్రలోభాల ఎరగా ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేస్తాయి. ఆనక నెగ్గితే వాటన్నిటినీ అమలు చేస్తాయి. ఎన్నికల సమయంలో గృహోపకరణాలు, వస్త్రదానాలు, నగదు పంపిణీలు సర్వసామాన్యం. తమ అభ్యర్థుల గెలుపుకోసం వారిపై తాయిలాల వల విసరడం వంటి ప్రలోభాల ఎరవేస్తారు. ఎన్నికలొచ్చినప్పుడు ఉచితాలు తీసుకుంటే తప్పేమీ లేదనే భావనతో వాటిని తీసుకోవడం కూడా పద్ధతేననే ధోరణిలో ప్రజల మనస్తత్వం సాగిపోతున్న రోజులివి. కాగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇలాంటి 'ఉచితాలపై' బుధవారం అసహనం వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో ఆయాచిత లబ్ధి సమకూర్చినా, అధికారంలోకి వచ్చాక ఉచితాలంటూ ప్రజలకు గంపగుత్తగా పంపిణీ చేసినా అవన్నీ ప్రజల్ని పనిపాటలకు దూరం చేయడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన ఒక పిటీషన్‌ను మంగళవారం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లు విచారణ సందర్భంగా ఉదహరించిన విషయాలివి. కాగా ఉచితాలు ఏ రూపంలో అందించినా వాటి స్వీకర్తల భవిష్యత్‌ను నాశనం చేయడమేనని వారిని పరాన్నజీవులుగా మారుస్తున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. సమాజ ప్రగతిలో ప్రజాభాగస్వామ్యాన్ని ఆశించడానికి బదులు ఉచితాలతో వారిని సోమరులుగా తయారు చేయడంసబబుకాదని ధర్మాసనం అభిప్రాయం. ఎన్నికల నాటి ప్రలోభాలు ఓటర్లకు 'ఎర'గానే భావించాలి కాదనలేం. కాగా ఉచిత పథకాలకన్నా ఆయా వర్గాలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలు కల్పించవచ్చు కదా! అప్పుడేవారు దేశాభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములుగా మారతారనేది ధర్మాసనం వ్యాఖ్య. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఎన్నోపథకాలకోసం ప్రజలు ఎదురుచూడటమే వారికి సరిపోతుంది. వారువేరే ఏ పనీ చేసుకోకుండా ఉచిత లబ్ధికిఅలవాటు పడిపోతు న్నారని వ్యాఖ్యానించారు. పనిదొరికితే పని చేయనివారెవరూ ఉండరనీ సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనకు జస్టిస్ గవాయ్ తిప్పికొట్టారు. మహారాష్ట్రలో ఉచితాల కారణంగా రైతుకూలీలు దొరకడం లేదు. దీనిని గురించి తెలుసుకొమ్మని సున్నితంగా వివరించారు.ప్రజల్ని ప్రధాన జీవనస్రవంతిలోకి తీసుకొచ్చే ప్రత్యామ్నాయాల కోసం ఆలోచించకుండా ప్రభుత్వ ఖజానా నుంచి ఉచిత లబ్ధి పొందొచ్చుననే ఆలోచన వారిలో రేకెత్తించరాదన్నది నిజమే. ఈ సందర్భంగా పేదలకోసం ప్రభుత్వాలు అసలేమీ చేయడం లేదనే వాదనకూడా మంచిది కాదన్నారు. కష్టపడకుండా వచ్చే పథకాల కోసం ఎదురుచూస్తూ సామాన్య ప్రజానీకం పనిచేయడానికి ఇష్టపడడం లేదని మరోవ్యాఖ్య.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను మహా రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించిన 'లాడ్లీ బెహన్' పథకాన్ని గుర్తుచేస్తూ ఆసందర్భంలో వ్యవసాయ పనులకు కూలీలు లభించని పరిస్థితులను తాను తెలుసుకున్నానని జస్టిస్ గవాయ్ వివరించారు. దేశవ్యాప్తంగా జరు గుతున్నదిదే కనుక సుప్రీంకోర్టు విస్తృతంగా చర్చించింది. ఇంకాలోతుగా విషయ పరిశీలన చేసేందుకు నీతి ఆయోగ్, ఆర్థికసంఘం, లాకమిషన్, ఆర్జీఐతోపాటుపాలక ప్రతిపక్షాలు, ఇతర సామాజిక సంస్థల్లోని వ్యక్తులు సభ్యులుగా ఉండాలి.అంతేకాదు ఉచితాల కట్టడికి ప్రత్యేక కమిటీలుండాలి. ఉచితాలనేవి పేదరిక నిర్మూలనకు ఏమాత్రం సహకరించవని, ప్రజల ఆర్థికపరిస్థితులను ఏమాత్రం మెరు గుపరచలేవని స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలవేళ పోటీలో ఉన్న అభ్యర్థులనుండి నగదు, వివిధర కాలైన కుక్కర్లు, గ్యాస్ స్టౌవ్‌లువంటి గృహోపకరణ వస్తువులను తీసుకుంటున్నారంటే తమకు తాత్కాలిక లబ్ధి, సౌకర్యం దొరికినా వాటికి ఆశపడినతీరు,ఆశపెట్టిన తీరునుగమనిస్తే ఓట్లు కొనుగోలు జరిగినట్లే భావించాలి. ఇలాంటి ప్రక్రియలో అనుచిత లబ్ధిపొందితే భవిష్యత్ సౌకర్యాలను బలిపెట్టినట్లే అవుతుంది. గెలిచిన ప్రజాప్రతినిధిని ఏవిషయంలోనూ నిలదీసే పరిస్థితి కానరాదు. ప్రశ్నించేతత్వాన్ని వదిలేయ వలసివస్తుంది. అంటే పరోక్షంగా వారినుంచి లంచంతీసు కున్నట్లే అవుతుంది.కనుక వారుకూడా తాను ఓట్లు కొను క్కున్నప్పుడు ఎవరికీ జవాబివ్వక్కర్లేదన్న ధీమాను వారికి కల్పించినవారవుతాము. ఇక ప్రభుత్వాల సంగతి వస్తేమనం కట్టేపన్నులనే మరోరూపంలో మనకు ఇస్తున్నారు. వారు ప్రభుత్వం తరపున ఇచ్చేదంతామనదే. అందుకే మనకొచ్చే సదుపాయాలను మనమే వదులుకున్నట్లు భావించాల్సి వస్తుంది.ఇప్పుడున్నదిప్రజాస్వామ్యా? ధనస్వామ్యమా? అని ప్రశ్నించుకుంటే మనకళ్లెదుట అనుభవాలను క్రోడీ కరించుకోగలిగితే ఆ రెండూనుఅని చెప్పుకోవాల్సి న పరిస్థితి. తాత్కాలికంగానైనా ఉచితాలు తమ కడుపు నింపుతున్నాయన్న భావనలో ఉన్ననిరుపేదలకు అన్నార్తులకు సుప్రీం వ్యాఖ్య కాస్తంతనష్టమే. ఎన్నికలలో ధన ప్రవాహం, మద్యం వినియోగం సర్వసాధారణమైన రోజుల్లో కొనసాగింపుగా రాజకీయ పార్టీలు ఉచితపథ కాలు, నగదుబదిలీ పథకాలు ప్రచారంలోకివచ్చాయి. దాదాపు అన్నిరాష్ట్రాల్లో అమలవుతున్నాయి కూడా. ఇప్పుడు ఉన్నట్టుండి అలాంటి ప్రలోభాలను మార్చేస్తే భరించలేని పరిస్థితులున్నాయి. ప్రభుత్వాలు ఒకలా తలిస్తే, ప్రజలు మరోలా తలచి ధర్మాసనాలు మరోతలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిదికాదేమో! వీటిపైన సమగ్ర విధానాలను రూపకల్పన చేయడానికి ప్రత్యేక అధ్యయనం అవసరం.

పని చేయడానికి అలవాటైతే ఆ తరువాత అది లేకుండా ఉండడం కష్టమవుతుంది. ఈ ప్రపంచంలో ప్రతి విషయం పనిమీదే ఆధారపడి ఉంటుంది.



థామస్ ఫుల్లర్

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.



కోల్టన్

# ప్రజావాక్కు



## నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

వేసవిముంచుకొస్తున్న వేళనీటి సంరక్షణ చర్యలు అత్యవసరం అయితే ఆ చర్యలు ప్రస్తుత అవసరాలను తీర్చుకోవడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాగాల్సిన అవసరం ఉంది. అవుతే ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పార్కులేషన్ టాంక్స్ నిర్మాణం పైన గ్రామీణ అబివృద్ధి శాఖ అధికారులు దృషి సారించాలి. ఇకపోతే రైతులకు కూడా భూగర్భ జలం పెరగడంతోపాటు పశు పక్షాదులకు దాహం తీరే అవకాశం ఉంటుంది. దానివల్ల వేసవిలో కూలీలకు పని దొరకడంతోపాటు ఇంకా నీరు భూమిలోకి ఇంకి జల మట్టం పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

## బిల్లుల బకాయిల మాటేమిటి?

చంద్రబాబు హామీలు అమలు చేయడం లేదని, ఆయన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు జగన్ మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చారు! అయితే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి అక్కడ ప్రభుత్వాన్ని నిలదీయకుండా నేతలకు ఉచిత సలహా ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. అసలు జగన్ మోహన్ రెడ్డి పోతూపోతూ అక్షరాలా ఒక లక్షా ముప్ఫై ఆరువేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టి పోయారు! ఆ విషయం పై ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలి?ఉనికి కాపాడుకోవడానికి ఇటువంటి చౌకబారు ఎత్తుగడలు పని చేయవు. ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారు.జగన్ మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్ళకపోవడం పిరికిపంద చేష్టగా ప్రజలు భావిస్తున్నారు.

- జి.ఆర్. కృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీఎస్టీల సంక్షేమం కోసం వారి హక్కులు చట్టాలు అమలుకోసం 1989 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుచేయడం జరిగింది. భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం కొన్ని నిబంధనలను రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, చిన్నరాష్ట్రాల ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు కొన్ని నిబంధనలను రూపొందించడం జరిగింది. ఈ చట్టాలపై తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని వేల గ్రామపంచాయతీలలోని ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలలో ప్రజలకు అవగాహన కల్పించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## పెండింగ్ కేసుల మాటేమిటి?

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైళ్ళను వేగవంతంగా పరిష్కరించాలని మంత్రులను, అధికారులను పదే పదే ఆదేశిస్తున్నారు. అంతే ముఖ్యమైన పెండింగ్ కేసులు మాత్రం పట్టించుకోవడం లేదు? నిజానికి ఇటీవలి కాలంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని అరెస్టుచేసినా వారిపై పదుల సంఖ్యలో ఏళ్ల తరబడి విచారణకు రానికేసులు బహిర్గతం అవుతున్నాయి. వేలకోట్ల రూపాయలు దోచుకున్న ప్రజాప్రతినిధుల కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికినోచుకోవడంలేదు? ఈ విషయం ముఖ్యమంత్రి గారికి తెలియదా? వీటి సత్వర పరిష్కారానికి మన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఎందుకు అడగటం లేదు? అభివృద్ధి ఫలాలు కొంతమంది నేతలు దోచుకుంటే ఇక ఆ అభివృద్ధి వలన ప్రజలకు ఒరిగిందేముంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## పుస్తకాలు చదవండి

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు కరెంట్ అఫైర్స్ కొరకు తెలుగు దినపత్రికలు, ద హిందూ, ఇండియన్ ఎక్స్ ప్రెస్, టైమ్స్ ఆఫ్ఇండియా వంటి ఆంగ్లదినపత్రికలు చదవాలి. వియోన్, డిడి ఇండియా, రాజ్యసభ టివి వంటి ఆంగ్ల న్యూస్ చానల్స్ చూడాలి ఇండో లోగస్, యోజన, ఫైన్ ఇండియా మాసపత్రికలు చదవండి.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు పుణ్యస్నానాలు ఆచరించి తమ టెంపో కారులో తిరిగి వస్తున్న తెలంగాణాకు చెందిన తెలుగు వారు జబల్ పూర్ దగ్గర నిర్లక్ష్యంగా వేగంగా ఎదురు వస్తున్న లారీ బలంగా ఢీకొనడంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.భగవద్దర్శనానికి వెడుతున్నప్పుడు తిరిగి వస్తున్నప్పుడు భక్తుల వాహనాలు ప్రమాదాలకు గురై మరణాలు సంభవిస్తున్నాయి.తొక్కిసలాటలో చనిపోయిన వారెంతమందో గతంలో, ఇప్పుడు కుంభమేళాలో కూడా చూసాం. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి ప్రమాదాలు తప్పటంలేదు. భగవంతుడు తనభక్తులకు రక్షణఎందుకు కల్పించడంలేదు? తనను నమ్మిన వారిని ఎల్లప్పుడు కాపాడతానని కదా భగవద్గీత సాక్షిగా వాగ్దానం చేసాడు. భక్తిలో లోపం ఉందా? మునులు, మహర్షులు కూడా అర్థం చేసుకొనివే దైవలీలలు. ఏది ఏమ యినప్పటికి మన జాగ్రత్తలు మనం తీసుకోవాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన విని | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగ కల్పనకు ఏదీ ప్రాధాన్యత?

***మన జనాభా ఆర్థికవ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసుఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశ జనాభా 142.8 కోట్ల మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందు వలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు.***

**డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు**

ప్రస్తుత 2025 బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచినందున కోటిమంది లబ్ధి పొంది వారి వినియోగ స్థాయి పెరిగి పెట్టుబడుల అవసరం ఏర్పడి ఉద్యోగ కల్పన జరిగి ఆదాయాలు పెరిగి తిరిగి పెట్టుబడులకు గిరాకీ ఏర్పడుతుందని భావించినారు. 7లక్షల కోట్లు కార్పొరేటర్లకు రాయితీలు కూడా ఇచ్చారు. 2024 బడ్జెట్లో రెండు లక్షల కోట్లతో ఉద్యోగ కల్పన కోసం ప్రోత్సాహకంగా కంపెనీలకు రాయితీలు కేటాయించగా వివిధ కంపెనీలలో ఉన్న 1.27 లక్షల అవకాశాలకు 6.21లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఇంతటి నిరుద్యోగంతో వికసిత్ భారత్ సాధ్యమేనా? ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం ప్రభుత్వ రంగసంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు.అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలు పెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారి వాదన.యువజనలు సుదీర్ఘ గంటల పాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకు నేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు. కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా?యువతలో నిరుద్యోగిత 2011-12లోఆరు శాతం ఉండగా 2022-23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేళల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలోలేవు. ఇక పనిగంటలు పెంచి యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవు కదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేవని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాన్ని శాసించే పరిస్థితివచ్చింది. మన యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పన అటుంచి ఉండే ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవాలని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది.ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలో యువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. ఈ బడ్జెట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని విద్యారంగానికి విస్తరించుచున్నట్లు ప్రకటించడం చాలా సంతోషం. అయితే ఇప్పటికే అంతర్జాతీయ వేదికపై అమెరికా చైనా సై అంటే సై అంటూ పోటీపడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయితే ఏఐ ఇండస్ట్రీ అభివృద్ధికి ఏటా 100 బిలియన్ డాలర్లు ఖర్చుపెడతామని అమెరికానుగా చేస్తామని చెప్పిన వెంటనే చైనా మేమేమీ తక్కువ కాదన్నట్లు డీప్ సీక్ను విడుదల చేసి అమెరికాకు గట్టి సమాధానమే ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో మన దేశం మన పారిశ్రామికవేత్తలు మిలియన్ల డాలర్లు ఏఐపరిశ్రమలపై ఖర్చు పెట్టగలవా? ఇప్పటికైనా యువత సాంకేతిక నైపుణ్యాలతోఉపాధి అవకాశాలు పొందగలదా? నిరుద్యోగంతో విదేశాలకు పోయే వారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యాఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు



ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చుపెడుతున్నారంటే మన దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలు తిండి, వసతి విద్యా వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు ? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే. శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. దీనికి ముందుగా అక్షరాస్యతతప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. ఇప్పుడు బహుళజాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరంఉంది. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితంపట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం. జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధిచెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు.ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మేక్ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మిక శక్తి నాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థికవ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసుఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశ జనాభా 142.8 కోట్ల మందితో ప్రపంచంలో మొదటి స్థానంలోఉన్నాం.దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి.అప్పుడే మనదేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. •

# ప్రేమ, ఆప్యాయతలే మానవాళిని నడిపే ఇంధనాలు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

ప్రపంచవ్యాప్తంగా,ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన వాలంటైన్స్ వారోత్సవాలు' ప్రతి ఏటా ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన వాలంటైన్స్ దినం' లేదా ప్రేమికుల దినం"గా కూడా పెద్దఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. 'ప్రేమ', ఆప్యాయతలే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి ప్రేమను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న ఆప్యాయతను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన "ప్రేమానురాగాలు", అనంత ఆప్యాయతలు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన ప్రేమలు చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటివరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగులను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది. 14 రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడానికి తన ప్రాణాలను సైతం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలను ధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్లు చేసుకోవడాన్ని నిషేధించారు. నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సెయింట్



వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సెయింట్ వాలంటీన్‌కు క్రీ.శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సెయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సెయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ.పాశ్చాత్య దేశాలయువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీ యువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడుముళ్లు వేయించుకుంటారు. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామ ఆకర్షణకు, అంతరంగిక ప్రేమకు తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మూడు రోజుల్లో విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం. •

# అప్పులు,అద్దెబస్సులతో ఆర్‌టిసి రూట్ ఎటు?

**గురం రాంమోహన్ రెడ్డి**

పీకల లోతు అప్పులతో కొట్టు మిట్టాడుతున్న టి.ఎస్.ఆర్.టి.సి. అద్దె బస్సులు గుదిబండగా మారాయి. సొమ్ము ఆర్టీసిది, డబ్బు ప్రైవేట్ వాహనాల యాజ మానులకు అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నది. అప్పులు తీర్చ లేక ఆదాయం లేక ఆర్.టి.సి. ఇక్కట్లు ఎదుర్కొంటే అద్దె బస్సులతో ఆర్.టి.సి. మనగడ ప్రమాదంలో చిక్కుకుంది. ఒకపక్క ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ, ఉచిత ఆర్.టి.సి. ప్రయాణంతో టి.యస్.ఆర్.టి.సి. ఆర్థికంగా కుదేలవుతోంది. ప్రగతికోసం ప్రజలకోసం ఆర్.టి.సి. బస్సుచక్రం ప్రగతి చిహ్నం అంటూ నినాదం వల్లిస్తున్నా ఆర్.టి.సి. రూటు ఎటూ అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రజారవాణ వ్యసస్థ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రోడ్డు రవాణ సంస్థకు ప్రభుత్వం నుంచి ఆర్థికంగా చేయూత అందుతుందా? అనే ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఆర్.టి.సి.ని బలోపేతం చేసి ప్రజారవాణను మెరుగుపర్చాల్సిన సర్కారు అడుగులు వేసి ఆర్.టి.సి.వైపు ప్రైవేట్ ఎలిక్ట్రికల్ బస్సులను ప్రోత్సహించడం వైపు అన్న సందేహాలను, అనుమానాలు వ్యక్తం అవతున్నాయి. అద్దె బస్లు వల్ల ఆర్.టి.సి. మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. ఆర్.టి.సి.లో డిజిల్ ఇతర బస్సులు ప్రజలకు సేవలుఅందిస్తుండగా కొత్తగా ప్రైవేట్ పెట్టుబడిదారులు ఎలిక్ట్రికల్ బస్సులు తయారు చేయించి ఆర్.టి.సి.లో వివిధ డిపోల్లో నడిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్.టి.సి. అనుమతించకుండా ప్రైవేట్ సంస్థలకు ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేసిఆయా రాష్ట్రాలోని ఆర్.టి.సి. సంస్థలో బస్సులు నడిపించుకోవాలన్న నిర్ణయంతెలంగాణ ఆర్.టి.సి.కిప్రమాదం పొంచి వుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 97బస్సు డిపోలు, మొత్తం 9 వేల 800 బస్సులు ప్రజలకు రవాణ సేవలు అందిస్తున్నాయి. టి.ఎస్. ఆర్టీసీలో వివిధ విభాగల్లో మొత్తం రమారమి 40వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తెలంగాణలోని 33జిల్లాలు 10రిజినల్ కార్యాలయాలు, 3జోనల్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. అంటే ఒక లక్ష 20వేల కోట్ల ఆస్తులు కలిగి ఉంది. ఆస్తుల మాట అలా వుంటే అప్పులు బకాయిలు అక్షరాల 6వేల 322 కోట్లు అని చెప్పాలి. ఆర్.టి.సికి పెద్ద ఎత్తున్న రుణభారం బకాయిలతో కుదేలు అవుతోంది. గత సంవత్సరం రుణ బకాయిలు చెల్లింపుల కోసం 6,322కోట్లు కావాలని టి. యస్. ఆర్.టి.సి. రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకుంది. ఆర్.టి.సి. చాలా నిరాశగా నష్టాల బాటలో పయనించడం వల్ల బ్యాంకుల నుంచి 3వేల కోట్లకుపైగా రుణంతీసుకొంది. అప్పులు పుట్టకపోవడంతో కార్మికుల సొమ్మును టి.యస్. ఆర్.టి.సి. యజమాన్యం వాడుకుంది. ఆర్.టి.సి. నియమ నిబంధనల ప్రకారం కార్మికులకు చెల్లించాల్సిన "లీనిన్ కాల్స ఇమెంట్"





ను రూల్డు చేయడంవల్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో చెల్లింపులు చేయడంకోసం, ఇతర అవసరాల కోసం టి.ఎస్ ఆర్.టి.సి. తక్షణం దాదాపుగా 2500 కోట్లు కావాలని అభ్యర్థించింది. కార్మికులు క్రెడిట్ సొసైటి నుంచి యాజమా న్యం డబ్బులు వాడుకొందని కార్మికుల్లో ఆక్రోశం నెలకొంది. గతంలో టి.యస్.ఆర్.టి.సి.లో మేగా సంస్థకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులకు గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తాజాగా జె.బి.ఎం సంస్థకు చెందిన అనేక ఎలక్ట్రికల్ అద్దె బస్సులు టి.ఎస్. ఆర్.టి.సి. నడుస్తున్నా యి. ప్రధాన మంత్రి పథకం క్రింద ఒక్కొక్క ఎలిక్ట్రికల్ బస్సుకు 35 లక్షలు సబ్సిడి రావడంతో ప్రైవేట్ పెట్టుబడిదారులు ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేయించి టి.యస్. ఆర్.టి.సి. ద్వారా నడిపిస్తు సంస్థ మనగడకు గండి కొడుతున్నారు. తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ టి.ఎస్. ఆర్.టి.సి. స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేసి రవాణ వ్యవస్థను మెరుగుపర్చాల్సి న అవసరంఉంది.ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులకు టి.ఎస్.ఆర్.టి.సి. ఆధ్వర్యంలో నడిపించడం వెనుక సూత్రధారులు, పాత్రధారులు ఎవరున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రజా రవాణా వ్యవస్థను బ్రతికించుకోకపోతే పేద వర్గాలకు రవాణా వ్యవస్థ అందనంత దూరంలో ఉంటుంది. మరో ప్రధాన అంశం గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా టి.యస్.ఆర్.టి.సికి రూ.14 కోట్లు వస్తుంది. ఉచిత ప్రయాణవల్ల ప్రతి రోజు 4కోట్లు మాత్రమే వస్తున్నాయి. గడిచిన సంవత్సర కాలంలో ఆర్.టి.సిక్ 3600 కోట్ల నష్టం వాటిల్లింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితి బస్సు ప్రయాణం క్రింది. టి.ఎస్.ఆర్.టి.సికి చెల్లించడం అక్షరాల 2 వేల 800 కోట్లు. కాగా మరో 800 కోట్లు పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి.కి చెల్లించాల్సి వుంది. గతంలో ఆర్.టి.సి. ఉద్యోగులకు నెలలోని 15, 16 తేదీల్లో వేతనాలు అందేవి. యూనియన్ బ్యాంక్ ఇండియాలో టి.యస్. ఆర్.టి.సి. ఒప్పందం కుదుర్చుకోవడంవల్ల ప్రతినెల 1, 2 తేదీల్లో వేతనాలు పొందుతున్నారు. ఆర్థికంగా టి.యస్. ఆర్.టి.సి. కష్టాల కడిలిలో వున్న ఓవర్ (ఓడి) తీసుకొని కార్మికులకు వేతనాలు యూనియన్ బ్యాంక్ నుంచి ఇస్తుంది. 9800 బస్సులు ప్రస్తుతం ఉండగా 3000 వేల అద్దె బస్సులు వివిధ డిపోలో నుంచి వివిధ మార్గాలో నడుస్తున్నాయి. అద్దె బస్సులతో ఆర్.టి.సి. మనుగడ కొనసాగుతుందా లేదా... అటూ కార్మికులు ఇటు ప్రయాణికులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అద్దె బస్సు లకు స్వస్తి చెప్పి టి.యస్.ఆర్.టి.సి. స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులను ఇతర బస్సులను తయారు చేయించి ప్రయాణీ కులకు అందుబాటులో తేవాలని ఆర్.టి.సి. కార్మిక జే. ఎ.సి. సమ్మె సైనర్ మోగించేందుకు సన్నద్ధం అవుతుంది. అర్.టి.సి. యజమాన్యం ఒక అడుగు ముందుకు వేసి ఆశాజనకమైన నిర్ణయం తీసుకొని ఆర్.టి.సి.ని రక్షించాల్సి న బాధ్యత వుంది. •

# ఢిల్లీకి ఇద్దరు డిప్యూటీ సీఎంలు!




## 16 నాటికి కేబినెట్ భర్తీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత ఇపుడు సిఎం అభ్యర్థి ఎంపికపైనే మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రధానిమోడీ అమెరికా పర్యటన నుంచి తిరిగిరాగానే ముఖ్యమంత్రిని ప్రకటించే విధంగా అధ్యక్షుడు జెపినడ్డా కసరత్తులు చేస్తున్నారు. ఢిల్లీ బిజెపి చీఫ్ విరేంద్రసచ్‌దేవా ఇప్పటికే ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతోనూ విడివిడిగా చర్చలుజరిపారు. ఇప్పటివరకూ పరిశీలకుల నియామకాలు దూతల రాక వంటివి లేకపోయినప్పటికీ జెపినడ్డా, హోం మంత్రి అమిత్‌షాలు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం బిజెపి శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలోనే బిజెపి సీఎం అభ్యర్థిని ఎన్నుకుంటారని సమాచారం. ఈసారి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను కూడా నియమించాలని హైకమాండ్ చూస్తోంది. అయితే పెద్ద రాష్ట్రం కాబట్టి యూపిలో ఇద్దరు డిప్యూటి సీఎంలను నియమించినా సహేతుకమేనని కేవలం 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో ఇద్దరు డిప్యూటీలు అవసరమా అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. మినీ ఇండియాను ప్రతిబింబించేలా కొత్తకేబినెట్‌ఎంపిక ఉంటుందని పార్టీనేతలు చెపుతున్నారు. మాజీ సిఎం కేజ్రీవాల్‌ను ఓడించిన జాట్ నేత పర్వేష్‌సింగ్ వర్మ ముందున్నారు. ఆయనతో పాటు సతీశ్ ఉపాధ్యాయ్, విజేందర్‌గుప్తా, ఆశిష్‌సూద్ పవన్‌శర్మ వంటినేలపేర్లువస్తున్నా ఎవ్వరికీ గ్యారంటీలేదు. అయితే పూర్వాంచల్ ఓటర్లు కీలకంగా వ్యవహరించినందున ఈ సారి ఎమ్మెల్యే ఆవర్గంలోని సిక్కులేదా మహిళను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఏది ఎలా ఉన్నా ఈనెల 16 తేదీనాటికి మొత్తం ఢిల్లీ సీఎం, కేబినెట్ నియామకాలను పూర్తిచేస్తారన్న సమాచారం బిజెపి నేతలనుంచే వ్యక్తం అవుతోంది.



## వాషింగ్టన్‌లోని బ్లెయిర్ హౌస్‌లో

# ప్రధాని మోడీ బస

### ఎన్నో ప్రత్యేకతలున్న అతిథిభవనం ఇది..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డిసి చేరుకున్నారు. అక్కడ అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోడీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథిగృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయర్ హౌస్ ఆయనకు అతిథ్యం ఇస్తోంది.

ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలామంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత.

ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్‌రూమ్‌లు, మూడు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. అత్యాధునిక సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడికి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లేయర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరు దీనికి పెట్టారు.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేశారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం బ్లేయర్ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ యేడాది చివరి నాటికి 1.56 లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది.

నేడు అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డిఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.



## దలైలామాకు భారత్ 'జడ్‌కేటగిరీ' భద్రత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బౌద్ధుల ఆధ్యాత్మిక గురువు దలైలామాకు భారత హోంమంత్రిత్వ శాఖ జడ్‌కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసింది. 89 ఏళ్లున్న దలైలామాకు చైనా మద్దతుదారులనుంచి ముప్పు ఉందని నిఘావర్గాల సమాచారం అందడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం అయినట్లు తెలుస్తోంది. అందువల్లనే హోంశాఖ ఆయనకు భద్రతను అప్‌గ్రేడ్ చేసిందని తెలుస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఉన్న దలైలామా నివాసం వద్ద భద్రత ఉంటుంది. అదనంగా శిక్షణపొందిన డ్రైవర్లు నిఘా సిబ్బంది ఉంటారు. చైనా పాలనను వ్యతిరేకించిన దలైలామా 1959నుంచి భారత్‌లోనే ఉంటున్నారు. బౌగోళిక రాజకీయ ఉద్రిక్తల తీవ్రతను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ఆయనకు జడ్‌ప్లస్ భద్రతను ఏర్పాటుచేసింది. చైనా మద్దతు గల వ్యక్తులు సంస్థలతో ఆయనకు ముప్పు ఉన్నట్లు అనుమానాలున్నాయి. భిన్న సాంప్రదాయాల ప్రాముఖ్యతనుచైనా నాయకత్వం అర్థంచేసుకోలేదని గతంలో ఆయన విమర్శించారు. ముఖ్యంగా హాన్‌వర్గ ఆధిపత్యం నియంత్రణే ఎక్కువ ఉంటున్నదని తోటి వ్యక్తిగా తనకు చైనా ప్రజలపై ఎలాంటి వ్యతిరేకత ఉండదన్నారు. భారత్‌లోనే తాను నివసిస్తానన్నారు. ఈ క్రమంలోనే హోంశాఖ భద్రత ఏర్పాటుచేసింది.

## ఫెడరల్ ఏజెన్సీలను డిలిట్‌చేయాలంటున్న మస్క్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా ప్రభుత్వంనుంచి ఫెడరల్ ఏజెన్సీలను మొదట డిలీట్‌చేయాలని టెక్ దిగ్గజంఎలాన్‌మస్క్ పేర్కొన్నారు. దుబాయ్‌లో జరిగే వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో వర్చువల్ విధానంలో ప్రసంగిస్తూ గురువారం పైవిధంగా వ్యాఖ్యలుచేసారు. కలుపు మొక్కలను కూకటివేళ్లతో తొలగించకపోతే వేగంగాపెరుగుతాయన్నారు. చాలామంది యుఎస్‌ఎయిడ్‌గురించి మాట్లాడతారు. నేషనల్ ఎండోమెంట్‌ఫర్ డెమక్రస్ ఉంది. నేను సరే అది ఎంతవరకూ ప్రజాస్వామ్యాలను సాధించింది. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడంపై ట్రంప్ హయాంలో అమెరికాకు ఎంతమాత్రం ఆసక్తిలేదని అన్నారు. గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా ఒత్తిడి సృష్టించిన సందర్భాలున్నాయి. అమెరికాలో వైవిధ్యం, సమానత్వం, సమ్మిళిత వర్క్ విధానానికి ట్రంప్ ముగింపు పలికారన్నారు. ఎక్స్ సామాజిక వేదిక అభివృద్ధిచేసిన గ్రోక్-3 ఎఐ చాట్‌బాట్‌మరో రెండు వారాల్లో సిద్ధం అవుతుంది. ఇది ఒకరకంగా భయపెట్టేదని మస్క్ వ్యాఖ్యానించారు. తన బోరింగ్ కంపెనీతో కలిసి దుబాయ్‌లూప్ ఏర్పాటుచేయాలనే ప్లాన్‌నుప్రకటించారు. డోజ్ బాస్ హోదాలో ట్రంప్ సహకారంతో అమెరికా ప్రభుత్వ ఏజెన్సీలపై పట్టు బిగించిన క్రమంలో తొలిసారి ఈసదస్సుకు రావడం ప్రాధాన్యతను పెంచింది. అమెరికాలోసుమారు 75 వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు



రాజీనామాలకు సిద్ధం అయ్యారు. ట్రంప్ ప్రకటించిన బైఅవుట్ ఆఫర్‌ను వారు స్వీకరించారు. అమెరికాలో మొత్తం 23 లక్షలమంది ఉద్యోగులకు ఈ ఆఫర్‌ను పంపించారు. ట్రంప్‌సర్కారు ప్రభుత్వ ఏజెన్సీల్లో భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని ఏజెన్సీల్లో ఈ తగ్గింపులు 70శాతంవరకూ ఉండవచ్చునిసమాచారం. ప్రభుత్వ వ్యయాల నియంత్రణను మస్క్ ఆధ్వర్యంలోని డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీనే చూస్తోంది. ప్రభుత్వ వ్యయాల్లో సుమారు లక్షకోట్ల డాలర్ల కోతను విధించే లక్ష్యంతో ఉన్నట్లుమస్క్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## మార్చి చివరినాటికి భూమిపైకి సునీతా విలియమ్స్


**కేప్‌కేనరవాల్, ఫిబ్రవరి 13:** అంతరిక్షకేంద్రంలో అనూహ్యపరిస్థితుల్లో చిక్కుకుపోయిన భారతసంతతి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ నిర్ణీత గడువుకు ముందుగానే భూమికి చేరుకుంటారని అంచనా. ఆమెతోపాటు అక్కడే ఉన్న బుచ్ విల్మోర్‌కూడా కిందికి వస్తారు. మార్చిలో వారిద్దరినీ భూమికి తీసుకువచ్చేందుకు స్పేస్ ఎక్స్ సంస్థ వ్యోమనౌకను పంపనున్నదని నాసా ప్రకటించింది. సునీత విల్మోర్ అంతరిక్ష కేంద్రానికిచేరి గత వారానికి ఎనిమిది నెలలు పూర్తయ్యాయి. రీషెడ్యూలుప్రకారం అన్నీ సవ్యంగా జరిగితే మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటివారంలో వీరు భూమిపైకి తిరిగి వస్తారని నాసా వెల్లడించింది. అంతకంటేముందే వచ్చిన ఆశ్చర్యంలేదని ప్రకటించింది. మార్చి 12నాటికి భూమికి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని స్పేస్‌ఎక్స్10 మిషన్‌కోసం గతంలో ఉపయోగించిన క్రూడ్రాగన్ క్యాప్సూల్‌ను ఉపయోగించనున్నట్లు సమాచారం. గత ఏడాదిజూన్‌లో బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో ఐఎస్‌ఎస్‌కి వెళ్లారు. వారం రోజులు మిషన్‌కోసం వెళ్లిన వ్యోమగాములు స్టార్‌లైనర్‌లో సాంకేతికలోపంతో అక్కడే చిక్కుకుపోయారు. జూన్6న ఇద్దరూ అంతరిక్షంలోకి వెళ్లగా అదేనెల 14న భూమికి రావాలి. కానీ స్టార్‌లైనర్ హీలియం లీకేజి నేపథ్యంలో ప్రయాణం వాయిదాపడింది. ఇద్దరు వ్యోమగాములను తిరిగిభూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా ఏర్పాట్లుచేసింది. ఇందుకోసం స్పేస్ ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఫిబ్రవరి 2025లో తిరిగిభూమికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆప్రయత్నాలు విఫలం కావడంతో మరోనెలరోజులపాటు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## బెడిసి కొట్టిన బ్యాంకాక్ ట్రిప్..

### మహారాష్ట్ర మాజీ మంత్రి కుమారుడి నిర్వాకం!

**ముంబయి, ఫిబ్రవరి 13:** అతడో మాజీ మంత్రి తనయుడు. ఇంట్లో చెప్పకుండా స్నేహితులతో కలిసి బ్యాంకాక్ ట్రిప్ వేశాడు. ఇందుకోసం ప్రత్యేకంగా ఛార్టర్డ్ విమానాన్ని బుక్ చేసుకుని జాలీగా బయల్దేరాడు. అంతా బాగానే ఉందనుకునేలోపు విమానం మళ్లీ ఎక్కిన చోటుకే వచ్చి ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగా కిడ్నాప్ అంటూ తండ్రి ఫోన్ చేయడంతో అతడి బ్యాంకాక్ ప్లాన్ బెడిసికొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ హైడ్రామా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్ర మాజీ మంత్రి, శివసేన నాయకుడు తానాజీ సావంత్ కుమారుడు రిషిరాజ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి బ్యాంకాక్ బయల్దేరాడు. పుణె ఎయిర్‌పోర్టు నుంచి వారిని తీసుకెళ్లిన ఛార్టర్డ్ విమానం మార్గమధ్యంలో ఉండగా తన కుమారుడిని కిడ్నాప్ చేశారంటూ తానాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు డిజిసిఎ సాయంతో విమానాన్ని వెనక్కి రప్పించారు. అప్పటికే అండమాన్ వరకు వెళ్లిన ఆ విమానం వెనక్కి మళ్లింది. బ్యాంకాక్ వెళదామనుకున్నవారు పుణెలో దిగడంతో రిషిరాజ్, అతడి స్నేహితులు షాక్ అయ్యారు. విచారణలో వారి రహస్య ట్రిప్ బయటపడింది. ఛార్టర్డ్ విమానాన్ని నడుపుతున్న ప్రైవేట్ కంపెనీ ఈ వ్యవహారంపై స్పందించింది. తొలుత మాకు ప్రయాణికుడి కుటుంబసభ్యులనుంచి ఫోన్ కాల్ వచ్చింది. విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించాలని కోరారు. కానీ మేందాన్ని నమ్మలేదు. కొన్నిసార్లు ఇలాంటి ఆకతాయి ఫోన్లు వస్తుంటాయని అనుకున్నాం. కానీ ఆ తర్వాత విమానయాన శాఖ, డిజిసిఎ నుంచి వెరిఫికేషన్ తీసుకున్నాం. ఇదో కిడ్నాప్ కేసు అని, దీన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని దృవీకరించుకున్న తర్వాత విమానాన్ని వెనక్కి మళ్లించాం అని ఎయిర్‌లైన్ సిబ్బంది వెల్లడించారు. సాధారణంగా సాంకేతిక లోపం, లేదా మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నప్పుడు విమానాన్ని ఇలా వెనక్కి మళ్లిస్తాం. కానీ, ప్రయాణికులపై క్రిమినల్ కేసు కారణంగా వెనక్కి తీసుకురావడం ఇదే తొలిసారి. ల్యాండ్ అయ్యాక సిఐఎస్‌ఎఫ్ అధికారులు వచ్చి వారిని బయటకు తీసుకెళ్లారు అని ఎయిర్‌లైన్ సిబ్బంది వివరించారు.

## లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆర్థిక చట్టానికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 1961 నాటి ఆదాయపు పన్ను చట్టంస్థానంలో కొత్త చట్టాన్ని పార్లమెంటులోప్రవేశ పెట్టారు. విపక్షాలకు చెందిన కొందరు సభ్యులు వాకౌట్ కూడా చేసారు. మరికొందరు ప్రతిపక్ష నాయకులు ఈ బిల్లుకు సంబంధించి తీవ్రస్థాయిలోప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ మనిష్ తివారి ఆర్‌ఎస్‌పి ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్‌లు ఈ కొత్త బిల్లు పాత చట్టంకంటే మరింత సంక్లిష్టంగా ఉందని అన్నారు. తృణమూల్ ఎంపి సౌగతారాయ్ కూడా కొత్తబిల్లు కేవలం యాంత్రీకంగా వచ్చింది మాత్రమేనన్నారు. నిర్మలా బదులిస్తూ ఎంపిల అభిప్రాయం తప్పని అన్నారు. 800కుపైగా సెక్షన్లు ఉన్నస్థానంలో కేవలం 536 మాత్రమే రూపొందించామని అన్నారు. ఆర్థికమంత్రిత్వశాఖ కొత్త పన్ను వ్యవస్త ఐదు కీలకసూత్రాల ఆధారంగా రూపొందించామని అత్యంత సరళంగా ఉండేవిధంగా ఈచట్టం అమలుకు తెస్తున్నట్లు చెప్పారు. ఐదు సూత్రాలను ఆమె వివరిస్తూ ఎస్.ఐ.ఎం.పి.ఎల్.ఇ.లను మాట్లాడుతూ క్రమబద్ధీకరించిన వ్యవస్థ, భాష, సమీకృత,సంక్షిప్త, కనిష్టస్థాయిలో లిటిగేషన్, ఆచరణాత్మకంగాను, పారదర్శకంగాను, నేర్చుకుని సొంతంగా అమలు చేసేవిధంగా సమర్థవంతమైన పన్ను సంస్కరణలు తీసుకువస్తున్నట్లు చెప్పారు. పాతచట్టానికి ఎన్నో మార్పులు తెచ్చామన్నారు. పదాలు కూడా సగానికిపైగా తగ్గించామని, సెక్షన్లు,అధ్యాయాలు కూడా కుదించినట్లు ఆమెచెప్పారు. కొత్త బిల్లును మూజువాణి ఓటు ఆధారంగా ఆమోదింపచేసేందుకు లోక్‌సభలో కృషిచేసారు. ప్రవేశపెట్టే సమయంలో వ్యతిరేకించినా కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందినట్లు తెలుస్తోంది. వెనువెంటనే ఈ బిల్లును సీతారామన్ జెపిసికి నివేదించారు. కొత్త పన్ను ప్రతిపాదనలు పరిశీలించి మార్పులు సూచిస్తుందని, అవసరమైతే మరోసారి సభలో ప్రవేశపెట్టడం జరుగుతుందని సీతారామన్ అన్నారు. జెపిసి తన నివేదికను మార్చి 10వ తేదీలోపు ఇవ్వాల్సి ఉంటుంది. అంటే బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో ఈ నివేదిక సభలోకి రావాలిస ఉంటుంది. ఈ కమిటీని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటిస్తారు.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత




### విక్రయాలపై పరిమితి విధిస్తున్న స్టోర్లు

### ధరలు మరో 20శాతం పెరిగే సూచన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికాలో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల వీటి ధరలు 15శాతం పెరగ్గా.. ఈ యేడాదిలో మరో 20 శాతం పెరిగే అవకాశాలున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా వీటి లభ్యత భారీగా తగ్గడమే ఇందుకు కారణం. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులే కనిపిస్తుండగా.. కొన్నిచోట్ల 'నో ఎగ్స్' బోర్డులు దర్శనమిస్తుండటం గమనార్హం. దీంతో గుడ్ల విక్రయంపై పరిమితి విధిస్తున్న స్టోర్లు ఒక్కరికి గరిష్ఠంగా రెండు, మూడు ట్రేలు మాత్రమే ఇస్తున్నాయి.

అమెరికాలో కొంతకాలంగా బర్డ్ ఫ్లూ వ్యాప్తి పెరిగింది. దీంతో గతేడాది ఒక్క డిసెంబరులోనే సుమారు 2.3 కోట్ల కోళ్లను వధించినట్లు అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాలు పేర్కొన్నది. ఓహాయో, మిస్సోరీలలో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో లెక్కల ప్రకారం.. గతేడాది జనవరిలో డజను కోడిగుడ్ల ధర 2.52 డాలర్లుగా ఉండగా.. డిసెంబరు నాటికి అది 4.15 డాలర్లకు పెరగగా, ఇప్పుడది 7.34 డాలర్లకు చేరింది. రానున్న రోజుల్లోనూ మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ధరలు పెరుగుతున్న దృష్ట్యా అధిక మొత్తంలో కొనుగోలు చేసేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు. దీంతో వీటి కొనుగోలుపై సూపర్‌మార్కెట్లు పరిమితి విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రేడర్ జో వంటి స్టోర్లు రోజుకు ఒకరికి డజను మాత్రమే ఇస్తుండగా.. హోల్ ఫుడ్స్ వంటి సంస్థలు మూడు కార్టన్‌లు, క్రోగర్ స్టోర్ రెండు డజన్లు తీసుకునేందుకు మాత్రమే అనుమతిస్తున్నాయి. ఈ పరిస్థితి హోటళ్లపై పడినట్లు తెలుస్తోంది. వాఫిల్ హౌస్ వంటి రెస్టారెంట్లు గుడ్డుపై 50శాతం అదనపు రుసుం వసూలు చేస్తున్నాయి.

## జెలెన్‌స్కీకి వరుస షాకులిస్తున్న డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి వరుస షాక్‌లిస్తున్నారు. క్యీయవ్‌నాటో సభ్యత్వం ఆచరణాత్మకంగా సాధ్యంకాదని తేల్చి చెప్పారు. ఉక్రెయిన్‌తో శాంతిచర్చల్లో రష్యా ప్రధాన డిమాండ్లలో ఇది కూడా ఒకటి. ఆయన పుతిన్‌తో 90 నిమిషాలు ఫోన్‌కాల్‌మాట్లాడిన తర్వాతనే నాటో సభ్యత్వం సాధ్యంకాదని చెప్పేసారు. రష్యా అధినేత పుతిన్‌తో తాను ఈ శాంతిచర్చలకోసం తొలిసారి సౌదీ అరేబియాలో భేటీకావచ్చని ఓవల్ ఆఫీస్‌లోనే చెప్పిన ట్రంప్ తేదీలు ఫిక్స్ కాలేదన్నారు. ఈ భేటీలో సౌదీ యువరాజుకూడా భాగస్వాములవుతారన్నారు. శాంతిచర్చలు వెంటనే మొదలవుతాయని అన్నారు. రష్యా ఆక్రమణలో ఉన్న భూమిని ఉక్రెయిన్‌తిరిగి పొందే అవకాశాలు లేవని ట్రంప్ బాంబు పేల్చారు. క్రిమియా సహా రష్యా ఆక్రమణల్లోని ప్రాంతాలపై ఉక్రెయిన్ ఆశలు సన్నగిల్లాయి. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్‌మాట్లాడుతూ ట్రంప్ రష్యాలో పర్యటించాలని పుతిన్ ఆహ్వానించారన్నారు. ఇక ట్రంప్‌తో ఫోన్‌కాల్‌పై జెలెన్‌స్కీ స్పందిస్తూ సమగ్ర చర్చలుజరిగాయని, క్యీయవ్‌లో నిజమైన శాంతిని తీసుకొచ్చేందుకుఏంచేయాలనే అంశంపై మాట్లాడుకున్నామన్నారు. పుతిన్, రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా శక్తి చాలని తానుభావిస్తున్నట్లు జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్‌పై మ్యూనిచ్‌లో జరగనున్న సమావేశంలో జెలెన్‌స్కీ అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ విదేశాంగమంత్రి మార్కో రుబియోతో భేటీ కానున్నారు. మూనిచ్‌భద్రతా సదస్సులో ఉక్రెయిన్‌యుద్ధంపైనే ప్రధానచర్చజరుగుతుందని అంచనా. తర్వాత ట్రంప్ శాంతిప్రక్రియ ప్రారంభిస్తారు.

### రూ. 6,500 కోట్ల బిట్‌కాయిన్ల కోసం

# ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలుకు సిద్ధం!

### సమాచారమున్న హార్డ్‌డ్రైవ్ పోగొట్టుకున్న బ్రిటన్ టెకీ..



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** ఒక హార్డ్‌డ్రైవ్ పొరపాటున చెత్తలో పడిపోవడంతో దానిని గుర్తించేందుకు ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలు చేయాలని బ్రిటన్‌కు చెందిన ఓ టెకీ సిద్ధపడ్డాడు. చెత్తకుప్పలో వెతికేందుకు కోర్టు నిరాకరించడంతో ఈ నిర్ణయానికొచ్చాడు. ఆ డ్రైవ్‌లో రూ. వేల కోట్ల విలువచేసే బిట్‌కాయిన్ల డేటా ఉండటమే అందుకు కారణం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. కంప్యూటర్ ఎక్స్‌పర్ట్ అయిన జేమ్స్ హోవెల్స్‌ది బ్రిటన్. 2013లో 8 వేల బిట్‌కాయిన్‌ల సమాచారాన్ని ఆయన ఓ హార్డ్ డ్రైవ్‌లో భద్రపరచుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 6,500 కోట్ల పైమాటే. అయితే అతడి భాగస్వామి దానిని పొరపాటున చెత్తలో పారేశారు. దాంతో కొన్నేళ్లుగా దానికోసం వివిధ మార్గాల్లో హోవెల్స్ వెతుకుతూనే ఉన్నాడు. తాను ఉండే ప్రాంతంలోని చెత్తనంతా సౌత్‌వేల్స్‌లోని చెత్తకుప్పలో పోస్తారు. అయితే ఆ సైట్‌ను మూసివేయనున్నట్లు ఇటీవల స్థానిక యంత్రాంగం న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ ప్రకటించింది. అలాగే ఆ భూమిలో కొంతభాగాన్ని సోలాల్ ఫామ్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. దాంతో అక్కడ తన హార్డ్ డ్రైవ్ కోసం వెతకడం ఇక వీలుపడదని గుర్తించిన హోవెల్స్.. కోర్టును ఆశ్రయించారు.

'దానిని ఇప్పట్లో మూసివేయరన్న ఆలోచనలో ఉన్న నాకు ఈ ప్రకటన షాకింగ్‌గా అనిపించింది. అక్కడ వెతకడం వల్ల దగ్గర్లోని ప్రజలపై తీవ్ర ప్రభావం ఉంటుందని హైకోర్టు నా అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో ఆ సైట్ మొత్తం కొనాలనే ఆలోచన వచ్చింది. న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ నుంచి యథాతథంగా దానిని కొనడానికి ఆసక్తిగా ఉన్నారు. దీనిపై నా భాగస్వాములతో కూడా చర్చించాను' అని తెలిపారు. కాగా, అతడి బిట్‌కాయిన్ వాలెట్ వివరాలు ఆ హార్డ్‌డ్రైవ్‌లో ఉన్నాయి. ఒకవైపు బిట్‌కాయిన్ రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ తరుణంలో ఆ లక్ష టన్నుల చెత్తలో అది ఎక్కడుందో అసలు ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. హోవెల్స్ ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాలి.

క్రిప్టో కరెన్సీ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రావడంతో బిట్ కాయిన్ విలువ అమాంతం పెరిగింది. ఒక దశలో దాని విలువ 1,00,000 డాలర్లకు చేరగా.. ప్రస్తుతం వేల డాలర్లకు పైన ఉంది.

## సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉంది..

### కీలక ప్రకటన చేసిన భారత సైన్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారత్, పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. భారత్, పాక్ సైన్యాలమధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఇడి పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలంరేగింది. కానీ ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాం. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదు అని భారత సైన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. చెదురు మదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకున్నాయి. సైన్యం అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. జమ్ముకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో కాల్పుల విరమణ ఉల్లంఘన చోటు చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వార్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు భారీగా ప్రాణనష్టం జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే మృతులసంఖ్య మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పులవిరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ యేడాదిలో ఇదే తొలి ఘటన.

# క్షయరహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నాం



## రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ కార్యక్రమాలు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** క్షయరహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు. క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వ్యాధి బారిన పడిన బాధితుల చికిత్స కాలంలో 8 ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులతో న్యూట్రిషన్ కిట్స్‌ను ఉచితంగా అందిస్తున్నాయని తెలిపారు. దాంతోపాటు క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం నుండి ఉచితంగా మందులు, ప్రతినెల చికిత్స కోసం రూ. 1000 నగదును అందిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను, యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను.. ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధృతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర రాజనరసింహ ప్రశంసా పత్రాలను అందజేశారు.

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ హైద రాబాదులోని తన నివాసంలో గురువారం నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని.. ప్రభుత్వం నిర్దే శించిన 9 జిల్లాలలో 8 ఫార్మా కంపెనీలు క్షయ బాధితులకు రూ. 2.80 కోట్ల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్)ను తమ సీఎస్ఆర్ నిధులతో చికిత్స కాలం పూర్తి అయ్యేవరకు ప్రతినెల న్యూట్రిషన్ కిట్స్‌ను అందిస్తు న్నందుకు మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డ్రగ్స్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ దాన్, డాక్టర్ శ్రీగణ, డాక్టర్ మహేష్ పాల్గొన్నారు. క్షయ బాధితులకు అండగా నిలిచి న్యూట్రిషన్ ఫుడ్‌ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా ఆరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్ ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసిటికల్ కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నివాసంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రంలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తున్నామన్నారు.

# సంత్ రవిదాస్ సమాజ సేవకుడు, హిందూ ధర్మ రక్షకుడు

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సంత్ రవిదాస్ సమాజసేవకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సంత్ రవిదాస్ జీవితాంతం సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం కృషి చేశారు. మత మార్పిడులను ఎదుర్కొని, హిందూ ధర్మాన్ని




గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్

పరిరక్షించేందుకు పాటుపడ్డారని అన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నారన్నారు. సంత్ రవిదాస్ జీవితం, ఆయన బోధనలు భారతీయ సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సంత్ రవిదాస్ గౌరవార్థం, ఆయనను స్మరించుకునేలా సంత్ రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సంత్ రవిదాస్ మహారాజ్ 648 జయంతి వేడుకలని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తోంది. భారతీయ సంస్కృతిని, మహనీయుల సేవలను గౌరవించేలా కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అంబేద్కర్, చంద్రశేఖర్, పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉచితాలకు వ్యతిరేకంగా న్యాయమూర్తులు మాట్లాడటం విచాకరం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు వీఎస్ బోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే ఉచితాలపై అనేకమంది వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని.. ప్రస్తుతం న్యాయమూర్తులు కూడా అలాంటి వారితో గళం కలిపారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీఎస్ బోస్ అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బుధవారం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించటంపై వ్యతిరేక భావన వ్యక్తపరిచారని, ఇలాంటి ధోరణి విచారకరన్నారు. గ్రామీణ ఉపాధి కొరకు కేటాయించవల్సిన బడ్జెట్‌ను కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం తగ్గిస్తుంటే ప్రశ్నించేవారు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. పాలకులు ఉచితాలు వారి జేబు నుంచి లేక వారి సంపాదన నుంచి ఇవ్వటం లేదనేది అందరికి తెలిసిన విషయమేనని, ఇదే సందర్భంలో ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచితభూమి, నీరు, విద్యుత్‌తోపాటు తక్కువ వడ్డీతో బ్యాంక్ రుణాలు, వారి ఆదాయపు పన్నును తగ్గించటం లాంటి చర్యలు తీసుకుంటున్నా.. పేదల ఉచితాలను వ్యతిరేకించే వారికి కనిపించటం లేదా అని బోస్ ప్రశ్నించారు.



బిసి ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

# ఆన్‌లైన్ సర్వే కాదు.. ఇంటింటి సర్వే నిర్వహించాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కులగణన అన్‌లైన్ సర్వే కాదు..ఇంటింటి వెళ్లి పగడ్బందీగా సర్వే నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రీసర్వే అనంతరం అసెంబ్లీలో బిల్లు పెట్టి స్థానిక సంస్థలతోపాటు విద్యా. ఉద్యోగాలలో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.అలాగే మార్చిలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణకు కృషి చేస్తామని సిఎం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామన్నారు. గురువారం గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీసర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందిగా జరపాలని డిమాండీ చేశారు.'రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్లకు 10 లక్షల వరకు ఉన్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది.ఓటర్ లిస్టు ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షలు తెలింది. ఈనెల 25న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మన తెలంగాణ రాష్ట్రాల్లో యున్న మాదిరిగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్, హాస్టల్లో, గురుకుల పాఠశాలలో దేశమంతా అన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టాలని బీసీలను చదువుకునేందుకు ప్రోత్సహించాలని తెలుపుతూ బెంగళూరులో ఓబిసి సెమినార్ నిర్వహిస్తున్నామని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

# మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు అమలు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ రైతు సంఘం లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చికి కనీస మద్ధతు ధర రూ. 25000 అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. రాష్ట్రంలో ఒక్కసారిగా మిర్చి ధరను క్వింటాల్‌కు రూ25,000 నుండి రూ.12,000లకు తగ్గించి రైతులకు గిట్టుబాటు లేకుండా వ్యాపారులు చేస్తున్నారని.. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా ఒక రైతు గుండెపోటుతో మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా ఒత్తిడి చేయాలని లేఖలో కోరారు. వ్యాపారులు అంతర్జాతీయంగా ఎగుమతి లేదని ప్రచారం చేస్తున్నారని.. కానీ వాస్తవానికి పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపుగా పెంచడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలని సూచించారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్ధతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారని.. కానీ నేడు వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల కనీస మద్ధతు ధరను రూ.25,000లకు పెంచాలని కోరారు. ఈ సంవత్సరం మిరప దిగుబడులు బాగా తగ్గాయని.. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ళు దిగుబడి రావల్సి ఉండగా.. క్రిమి, కీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుండి రూ.2 లక్షల వరకు పెట్టారని.. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, వరంగల్, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల్లో రైతులు ఆందోళనలు సాగిస్తున్నారని గుర్తు చేశారు. మార్కెటింగ్ శాఖ జోక్యం కల్గించుకొని క్వింటాల్‌కు రూ.25,000 ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు.

# ప్లాస్టిక్ వాడకంపై నిషేధం కఠినంగా అమలు చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోవడం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని, సుప్రీం కోర్టు ఆదేశాల కు అనుగుణంగా ప్లాస్టిక్ వాడకంపై వున్న నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ కార్య దర్శి పద్మనాభ రెడ్డి గురువారం నాడు సిఎం రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఒకసారి వాడేసి పారవేసే ప్లాస్టిక్‌ను నిషేధించబడిందని ఆయన తెలిపారు. ఇది పొరుగు రాష్ట్రం కర్నాటక సహా పలు రాష్ట్రాల్లో అమలవుతుండగా రాష్ట్రంలో అమలవడం లేదని ఆయన తెలిపారు. దీనివల్ల పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలోనూ వాడి పారవేసే ప్లాస్టిక్ వస్తువులు అతిపెద్ద సమస్యగా మారిందని పద్మనాభ రెడ్డి వెల్లడించారు. దీనివల్ల వ్యవసాయ పొలాల్లో, నీటి పారుద ల కాలువల్లో, డ్రైనేజి కాలువల్లోనూ ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోయి సమస్యలు సృష్టి స్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్య నుంచి బయట పడేందుకు కర్నాటక లో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, రవాణా, వాడకంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తుందని, ఈశాన్య రాష్ట్రాలలోనూ ఇది అమలవుతుందని, తెలంగాణలో దీనిని వెంటనే అమలు చేస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# మరోదఫా కులగణనపై పెద్దఎత్తున ప్రచారం చేయాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు, వేముల వెంకటేష్, వకుళాభరణం, గణేషాచారి తదితరులు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 16 నుండి 28వరకు మరోదఫా కులగణనలో గత కులగణనలో పాల్గొనని వారికోసం ఆన్‌లైన్, టోల్‌ఫ్రీ నంబరు, ఎండిఓ/ఎంఆర్ఓ ఆఫీసులలో కులగణన ఫారాలు అందుబాటులో ఉంచడం అభినందనీయమని, అయితే మరోదఫా కులగణనను పెద్దయెత్తున వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారంచేసి సమగ్ర సర్వే నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. ఈ సర్వేకు ప్రభుత్వం 150కోట్లు కేటాయించి నందున ప్రచారానికి నిధుల కొరత ఉండదని గుర్తుచేశారు. సమగ్ర కులగణనపై రీసర్వేకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు-బిసిల వైఖరి-భవిష్యత్ కార్యాచరణపై బిసి సంఘాలు, మేధావులు, నాయకులతో లకిడీకా పూల్‌లోని ఒక హోటల్ వేదికలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులుగా బిసి మేధావుల ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు, రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తా దూరి శ్రీనివాస్, కె.గణేష్‌చారి, కులకచర్ల శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్రసర్వే కంటే ఎన్నోరకాల పోరాటాల పర్యవసానంగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణనలో బిసిలకు భయంకరమైన అన్యాయం జరిగి బిసి జనాభా శాతం తగ్గడం బాధాకరమన్నారు. అయితే గత సర్వేలో కారణాంతరాలవల్ల 3.1శాతం మంది పాల్గొనకపోవడం, తదనంతరం బిసి సంఘాలు, మేధావులు, నాయకులు, బిసిలందరి నిరసనలు, డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28వరకు మరోదఫా కులగణనకు అవకాశమివ్వడంపట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లు బిసిలకు రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య ఉద్యోగాల్లో కూడా 42శాతం కల్పించేటట్లు శాసనసభలో చట్టం చేస్తామని, కేంద్రానికి పంపుతామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ మరోదఫా కులగణనలో ఎక్కడైతే అతితక్కువ శాతం పాల్గొన్నారో అక్కడ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా మాన్యువల్‌గా ఇంటికితిరిగి సర్వేచేయించాలని కోరారు. అలాగే గత సర్వే కంప్యూటరైజేషన్‌లో జరిగిన తప్పులను సరిదిద్దాలని, కులగణన ఫారాలను రీవేరిఫికేషన్, పునఃసమీక్ష చేయాలని, తప్పులు దొర్లకుండా చూడాలని, అప్పుడు బిసిల జనాభా పెరిగే అవకాశముంటుందని అన్నారు. మార్చి 9న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ పిలుపును తాత్కాలిక వాయిదా వేసుకొంటున్నట్లు ఆయన ప్రకటించారు.

# 26న 'కొలకలూరి పురస్కారాలు-2025' ప్రదానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కొలకలూరి పురస్కారాలు-2025ను ఈ నెల 26న హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ప్రదానం చేయనున్నట్లు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ గురువారంఒ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన గ్రంథాల రచయితలను సత్కరించడంతో పాటు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. కొలకలూరి భాగీరథీ కవితా పురస్కారానికి 'ఒక కప్పుచాయ్-నాలుగు మెసే జ్‌లు' కవి (రచయిత జూకంటి జగన్నాథం), కొలకలూరి విశ్రాంతమ్మ పురస్కారానికి 'స్వర్గా దపి గరీయసీ' నాటకకర్త డా.టేకుమళ్ల వెంకటప్పయ్య, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారానికి 'చిందోళ్ల చరిత్ర, సంస్కృతి -సాహి త్యం' పరిశోధకులు డా.గడ్డం మోహన్‌రావులు ఎంపికైనట్లు వెల్లడించారు. వారికి 15వేల నగదు బహుమతితోపాటు పురస్కారం అందుకుంటారని వారు పేర్కొన్నారు.




# పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు


**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. గురువారం హెచ్ఐసిసిలో నిర్వహించిన హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించినట్లు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి యువ నాయకత్వం చోదక శక్తిగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉంటుందన్నారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టిజిఐఐసి ఎండి విష్ణు వర్ధన్ రెడ్డి, హైబిజ్ టివి తెలుగు నౌ ఎండీ ఎం.రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అపోహల నివృత్తికి కులగణన రీసర్వే

### బిసి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ పెట్టాలి

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కులగణనపై అపోహలు నివృత్తి చేయడానికి రీసర్వే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని మాజీ ఎంపి వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కులగణన సరిగా జరగలేదని కొన్ని కులసంఘాలు ఆరోపించాయని అందుకే ప్రభుత్వం ఆలోచించి రీసర్వే చేస్తున్నదని అన్నారు. కులగణనపై విమర్శ చేసే అర్హత ప్రతిపక్షాలకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జనగణనతో పాటు కులగణన చేయాలని సోనియాగాంధీ డిమాండ్ చేస్తున్నారని విహెచ్ గుర్తుచేశారు. కులగణన చేస్తారా లేదా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుపాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. ఉమ్మడి పది జిల్లాలు పర్యటించి కులగణనపై ప్రచారం చేస్తానని వివరించారు. బిసి జనాభా ఆధారంగా బడ్జెట్ పెట్టాలని ఆయన కోరారు.16 నుంచి 28 జరిగే రీ సర్వేలో అందరు పాల్గొనాలని ఆయన కోరారు. అన్ని వివరాలు ఇవ్వలేని వారు కులాలు,ఉపకులాలు వివరాలు ఇవ్వాలని ఆయన సూచించారు. బిసిలు అంచెలంచెలుగా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగా ఎదిగే అవకాశం ఉందని అన్నారు. కెసిఆర్ కులగణనలో పాల్గొనాలని ఆయన హితవు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

# వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలి : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయని, వర్గీకరణ చట్ట రూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీలోని అన్ని కులాలకు ఎంఆర్ఓ ద్వారా కుల ధృవీకరణ పత్రాలను జాబీ చేయాలని ఆయన కోరారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మిత బియ్యాల్వార్‌ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సీలోని కొన్ని కులాలకు, ఆర్‌డిఓ, మరికొన్ని కులాలకు ఎంఆర్ఓల ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలను అందజేయడం వల్ల ఆనేక సమస్యలు వచ్చాయని విచారం వ్యక్తం చేశారు. అందువల్ల తహసీల్దార్ ద్వారానే కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరారు. ఉపకులాలైన ఓలియా దాసరి, నేతకాని కులాలకు అన్యాయం జరిందని, న్యాయం చేయాలని, మహార్, నేతకాని, గోసంగి కులాలు మాల కుల ధృవీకరణ పత్రాలను తీసుకుంటున్నారని, అవసరమైతే మాలలు డీ గ్రూప్‌లో చేర్చి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు వెంకటేశం, మిత బియ్యాల్వార్ సంఘం అధ్యక్షుడు రాంబాబు, ప్రొఫెసర్ శ్రీనివాస్, ఇస్మాయిల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'హోంగార్డులకు సిఎం న్యాయం చేయాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హోం గార్డుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో తగు న్యాయం చేయాలని ఆల్ ఇండియా హోం గార్డ్సు అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు షేక్ జబ్బార్‌మియా, ఎం.గంగమ్మ, మదహార్, అస్లల్‌మియా తదితరులు మాట్లాడారు. తమతో 35 నుంచి 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుని 60 సంవత్సరాలు రాగానే ఉద్యోగం నుంచి తీసివేశారని, ఏలాంటి ప్రయోజనాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి మేడిగడ్డ ఎన్‌డిఎస్‌ఎ తుది నివేదిక

## కుంగుబాటుపై విచారణ పూర్తి

### తుది నివేదికను కేంద్ర జలశక్తికి అందించిన ఎన్‌డిఎస్‌ఎ చీఫ్ చంద్రశేఖర్ అయ్యర్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో అధ్యయనం చేసిన జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ నిపుణుల కమిటీ రూపొందించిన తుది నివేదికను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ఎన్‌డిఎస్‌ఎ ఛైర్మన్ అనిల్‌జైన్‌కు నివేదించారు. జలశక్తి మంత్రిత్వశాఖ నివేదికను పరిశీలించాక తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఈ నివేదికను పంపనున్నది. మేడిగడ్డ భూభౌగోళిక స్థితిగతులు, ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ వైఫల్యంతో పాటు, సీకెంట్‌ఫైల్ విధానంలో పునాదిలో మెల్‌ఫిమెల్ ఐబీమ్, హెచ్‌బీమ్ మధ్య పెరిగిన అంతరం డిజైన్‌లోపాలు వెరశి బ్యారేజి కుంగుబాటుకు కారణమైందని కమిటీ తన పరిశీలనలోని అంశాలను వివరిస్తూ నివేదిక తయారు చేసినట్లు తెలిసింది. క్వాలిటీ కంట్రోల్, నీటిపారుదల ఇఎన్‌సి జనరల్, హైడ్రాలోజీ, సెంట్రల్‌డిజైన్ నిపుణులు, రిటైర్డు ఇంజనీర్లు మేడిగడ్డ సుందిళ్ల అన్నారం బ్యారేజిలలో పనిచేసిన ఇంజనీర్లను విచారించిన పలు అంశాలను నివేదికలో పొందుపరిచి సమగ్రవంత మైన నివేదికను తయారించి నివేదించడంతో జలశక్తి మంత్రిత్వశాఖ అత్యంత జాగ్రత్తగా దీనిని పరిశీలించి బ్యారేజి పునరుద్దరణకు నిర్దుష్టమైన సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంకు నివేదిక పంపే అవకాశం ఉందని సాగు నీటిరంగం సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. మేడిగడ్డ బ్యారేజిలోని ఏడవ బ్లాక్‌లో రెండు పియర్లు 2023నవంబరులో కుంగిపోయాయి. కాంట్రాక్టు సంస్థ కాపర్‌డ్యామ్ అవశేషాలు తొలగించపోవడంతో ఒత్తిడికి పునాదుల్లో ఇసుక కొట్టుకొనిపోవడం, సీకెంట్‌ఫైల్‌లో అంతరాలు ఏర్పడం బ్యారేజి శిథిలమై టన్నుల బరువుతో ఉన్న సిసిబ్లాక్స్ కూడా నది గర్భంలో చాలాదూరం కొట్టుకొని చెల్లాచెదురుగా పడిపోయాయి. అన్నారం,సుందిళ్ళ బ్యారేజిలు లో కూడా ఊట,బుంగలు పడటం వంటి సమస్యలు నెలకొనడంతో కేంద్రజలసంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో జాతీయ ఆనకట్టలభద్రత ప్రాధికార సంస్థ గత సంవత్సరం మే నెలలో కమిటిని వేసింది. మేడిగడ్డ వైఫల్యం కారణంగా తెలంగాణ ప్రాజెక్టుల సాంకేతిక అనుమతి ఇవ్వడానికి వెనుకాడే పరిస్థితి నెలకొంది. సీతారామ ఎత్తిపోతల పథకానికి కేంద్రజలసంఘం సాంకేతిక సలహా కమిటి మరోసారి డిజైన్లను చూడాలని అభ్యంతరం తెలిపింది. కేంద్ర జలసంగం సాంకేతిక సలహా కమిటి సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రి త్వశాఖ కార్యదర్శి దేవశ్రీముఖర్జీ ఒక దశలో చంద్రశేఖర్ అయ్యర్ నివేదిక ప్రస్తావిస్తూ మేడిగడ్డ వలే సీతమ్మ సాగర్‌లో డిజైన్ సమస్యలు ఉన్నాయో లేదో తెలుసుకొనేందుకు సిడివోతోపాటు ఎన్‌డిఎస్‌ఏ నిపుణులు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది.



### గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత

# వల్లభనేని వంశీ అరెస్టు

## హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని విజయవాడకు తరలించిన పోలీసులు

### కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద అరెస్టు

**విజయవాడ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో ఉన్న ఆయన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టుచేసి విజయవాడ భవానీ పురం పిఎస్‌కు తరలించిన పోలీసులు అక్కడ నుంచి మరో వాహనంలో వంశీని కృష్ణలంక పీఎస్‌కు తరలించారు. గన్నవరం టిడిపి ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న



సత్యవర్ధన్‌ను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని వంశీపై ఫిర్యాదు నమోదైంది. దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద వంశీని అరెస్టు చేశారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసి విజయవాడకు తీసుకొస్తున్న సమయంలో చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద జగ్గయ్యపేట వైఎస్సార్సీ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయ కులు ఆందోళన చేపట్టారు. దీంతో నందిగామ వద్ద వంశీ భార్య ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసులు ఆపి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. వల్లభనేని వంశీ భార్యతో పాటు ఓ మహిళా కానిస్టేబుల్ ఉంది. పోలీస్ ఎస్కార్ట్‌తో ఆమెను హైదరాబాదుకు పంపించారు ఇక ఉదయం హైదరాబాద్ రాయ దుర్గంలోని వంశీ నివాసంలో అరెస్ట్ చేసే సమ యంలో నాటకీయ పరిణామాలు జరిగాయి. రాయదుర్గం సమీపంలోని అపార్ట్ మెంట్‌లో వంశీ ఉన్నారని తెలుసుకుని విజయవాడ పటమట పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వంశీ ఉండే ఫ్లాట్‌లోకి వెళ్లి అరెస్ట్ విషయాన్ని ఆయనకు తెల్లవారుజామున ఐదున్నర గంటలకు సమాచారం ఇచ్చారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారంటూ కొద్దిసేపు పోలీసులతో ఆయన వాదనకుదిగారు. గన్నవరంకేసులో కోర్టు తనకు ముందస్తు బెయిల్ ఇచ్చిందన్న విషయాన్ని ఆయన పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దాడి కేసులో కాదు మిమ్మల్ని ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్టు చేస్తున్నామంటూ అరెస్టు వారెంట్ చూపారు. గన్నవరం తెలుగుదేశం కార్యాలయ ఉద్యోగి సత్యవర్ధన్‌ను బెదిరించిన కేసు మీ నమోదైందని మాతో రావలంటూ వంశీకి పోలీసులు స్పష్టం చేశారు. దీంతో డ్రెస్ మార్చుకుని వస్తానని చెప్పడంతో పోలీసులు అంగీకరించారు. డ్రెస్ మార్చుకుని వస్తానన్న వంశీ చాలాసేపటివరకు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈలోపు అరెస్ట్ చేసేందుకు పోలీసులు వచ్చారనే విషయాన్ని కొందరు వైఎస్సార్సీ నాయకులు, అనుచరులకు వంశీ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు గంట సేపు ఆయన బెడ్ రూమ్ నుంచి బయటకు రాలేదు. వంశీ అరెస్టు సమాచారాన్ని ఎపి పోలీసులు ముందస్తుగానే రాయదుర్గం పిఎస్‌కు సమాచారం ఇచ్చారు. వంశీపై ఉన్న కేసు వివరాలను రాయదుర్గం పోలీసులకు తెలిపారు. అనంతరం వంశీని అరెస్టు చేసి విజయవాడకు తరలించారు.


# లోక్‌సభ మార్చి 10కి వాయిదా

### సెలక్ట్ కమిటీకి కొత్త ఆదాయం పన్ను బిల్లు

### ఉభయసభల్లో వక్ఫ్ సవరణ

### బిల్లుపై విపక్షాల ధ్వజం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఆర్థికశాఖ కొత్తగా రూపొందించిన కొత్త పన్ను చట్టాన్నిఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలోప్రవేశపెట్టిన తర్వాత వెనువెంటనే జెపిసికి నివేదించాలనినిర్ణయించిన సంగతి తెలిసిందే. తదనంతరం లోక్‌సభను వచ్చేనెల పదవ తేదీకి వాయిదావేస్తున్నట్లు స్పీకర్‌ఓంబిర్లా ప్రకటించారు. ఈ బిల్లు సందర్భాంగానే ఉభయసభల్లో పెద్ద ఎత్తున దుమారంలేచింది. వక్ఫ్ సవరణ బిల్లుకు సంబంధించిన జెపిసి నివేదికను కూడా పార్లమెంటులోప్రవేవపెట్టారు. ప్రతిపక్ష సభ్యులు ఈ నివేదికపై తీవ్రస్థాయిలోనిరసన వ్యక్తంచేసారు. తాము వ్యక్తంచేసిన అభ్యంతరాలను ఈ సవరణ బిల్లుపై జెపిసి నివేదికలో పొందుపరచలేదని నిరసన తెలిపారు. అంతకుముందు రాజ్యసభలో కూడా జెపిసి నివేదికపై తీవ్ర వాగ్వాదాలమధ్య నడిచింది. సభాపక్ష నేత మల్లికార్జున్‌ఖర్గే ఈ నివేదిక ప్రజాస్వామ్య వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. జెపిసి ఛైర్మన్ బిజెపి ఎంపి జగదాంబికాపాల్ ఈనివేదికను లోక్‌సభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య ప్రవేశపెట్టారు. దీనితో హోంమంత్రి అమిత్‌షా విపక్ష ఆరోపణలపై స్పందించారు. విపక్షసభ్యుల అభ్యంతరాలను నివేదికలో చేర్చడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. విపక్ష సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామని, వారి అభిప్రాయాలు కూడా ఈ నివేదికలో చేరుస్తామన్నారు. మా పార్టీతరపున విపక్ష సభ్యుల ఆందోలనను పరిగణనలోనికి తీసుకుని వారి అభిప్రాయాలను కూడా జోడిసానతమని ప్రకటించారు. ఇందుకు తమపార్టీపరంగా ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఒకసారి వాయిదాపడిన సభ మళ్లీ రెండు గంటలకు సమావేశం అయింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సభలో కొత్త ఆదాయపు పన్నుచట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ బిల్లునుకూడా విపక్షం వ్యతిరేకించింది. అంతేకాకుండా ఆర్థికమంత్రి ఈ కొత్తపన్ను బిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరారు. అదేవిధంగా ఆదానిగ్రూప్‌కు ఖావదా ఎనర్జీ ప్రాజెక్టును కేటాయించడంపై విపక్షం ధ్వజమెత్తింది. ప్రభుత్వం జాతీయ భద్రతా ప్రమాణాలను కూడా సడలించి పాకిస్థాన్ సరిహద్దుల్లో ఈప్రాజెక్ట ఆదానికి అప్పగించిందని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లు సవరణల నివేదికతోపాటు ఆర్థికబిల్లు, ఖవ్‌దా ప్రాజెక్టులపై విపక్ష నినాదాలమధ్య లోక్‌సభ మార్చి 10వ తేదీకి వాయిదావేస్తున్నట్లుప్రకటించారు. రాష్ట్రపతిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ 17 గంటల 23 నిమిషాలు సాగింది. 173 మంది ఎంపిలు ఈ చర్చల్లో పాల్గొన్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. 170 మంది ఎంపిలు



పాల్గొన్న చర్చలు 16 గంటల 13 నిమిషాలపాటుసాగిందని స్పీకర్‌స్వయంగా ప్రకటించారు. రెండో విడత బడ్జెట్ సమావేశాలో వచ్చేనెల పదవ తేదీనుంచి ఏప్రిల్ 4వ తేదీవరకూ కొనసాగుతాయి.

# కోర్ అర్బన్ ఏరియా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి

### మున్సిపల్ అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న కోర్ అర్బన్ ఏరియాను అంతర్జాతీయ స్థాయి ప్రమాణా లతో అభివృద్ధి చేసేందుకు, నగరవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన డ్రోన్ సర్వేను కోర్ అర్బన్ ఏరియా మొత్తం నిర్వహించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. గురువారం నానక్‌రామ్‌గూడ హెజిసిఎల్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేటీవ్ అర్బన్ డెవలప్‌మెంట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో గృహాలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థకు సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలని సిఎం పేర్కొన్నారు. తద్వారా నగరంలో నివాస ప్రాంతాలకు మౌలికసదుపాయాల విషయంలో అవసరాలకు తగిన విధంగా ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేసే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైతే గూగుల్ సాంకేతిక సహకారాన్ని తీసుకుని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రధానమైన 7 కూడళ్లలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలోనే వీటికి టెండర్లను పిలువాలని ఆదేశించారు. భూసేకరణ, ఇతర పనులను పూర్తి చేసి వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని. అధికారులకు సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్డు పనుల్లో వేగం పెంచండి



### వైమానిక రంగానికి ప్రోత్సాహం

### ఆక్రమణకు గురవుతున్న ఆర్‌అండ్‌బి ఆస్తుల రక్షణకు చర్యలు చేపట్టండి

### ఆర్‌అండ్‌బి శాఖ ప్రీబడ్జెట్ సమావేశంలో డిప్యూటీసీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాల యంలో ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సంవత్సరం పలు అంశాలు చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు డి పి ఆర్, 3డి డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయండి, నిధుల కొరత లేదని వారు తెలిపారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించండి, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. హైబ్రిడ్ యాన్యూటీ హెడ్ రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వివిధ పనులపై ప్రతిరోజు వేలాదిమంది జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు వివిధ పనుల కోసం వస్తుంటారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చాం, గత పది సంవత్సరాలు పాలించిన వారు ఈ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి శాఖ అధికారులపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్ బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్,డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,సెక్రటరీ దాసరి హరిచందన, ఆర్థిక శాఖ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

# తోడేళ్లకు కాంగ్రెస్ పార్టీ భయపడుతుందా?

### బిజెపి ఎంపిల్లారా ఐటిఆర్ తెండి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంపై, రాహుల్‌గాంధీపై బిఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అవసరమా ఈ తోడేళ్లకు కాంగ్రెస్ పార్టీ భయపడుతాదా అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో గురువారం మాట్లాడుతూ రాహుల్ గాంధీ గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే నైతికలేనివారని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4 వేల కిలోమీటర్లు ఆయన పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ 10 కిలోమీటర్లు పాదయాత్ర చేయగలరా అని నిలదీశారు. ప్రజల కోసం రాజకీయాల్లో ఉన్నాను.అధిష్టానం ఏపని అప్పగిస్తే ఆ పని చేస్తా. జగ్గారెడ్డి పదవి ఉన్నా,లేకున్నా పార్టీ, కార్యకర్తల కోసం రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి పనిచేస్తాను, అధిష్టానం ఏది చెపితే అది చేస్తా. పదవులు నాకు ముఖ్యం కాదు. నేను ఎప్పుడు రాష్ట్ర రాజకీయాలలో లైవ్ లోనే ఉంటా,అందుకే ఐటీఐఆర్ ను తెలంగాణ హైదరాబాద్ కు మంజూరు చేయించాలని బిజెపి ఎంపిలను నిలదీస్తూనే ఉంటాను. గత మూడు సార్లు బిజెపి ఎంపిలను మీడియా ద్వారా కోరాను. మళ్ళీ ఇప్పుడు కిషన్ రెడ్డి ని, బండి సంజయ్ ను కోరుతున్నా అని ఆయన అన్నారు. తెలంగాణ కు ఐటీఐఆర్ మంజూరు చేసే వరకు మీకు గుర్తు చేస్తూనే ఉంటూనేను రాజకీయాల్లో లైవ్‌గా ఉంటాను అని ఆయన ఖరాఖండిగా తెలిపారు. సంగారెడ్డి కౌన్సిలర్‌గా, మునిసిపల్ చైర్మన్‌గా సంగారెడ్డి ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధి పనులతో నియోజక వర్గ, జిల్లా రాజకీయాలలో లైవ్ గా ఉన్నాను అని ఆయన స్వోతర్షలు చెప్పుకున్నారు. . గెలిచినా ఓడినా రాష్ట్ర రాజకీయాల్లో లైవ్ గా ఉంటున్నాను ఉంటున్నాను.నేను సంగారెడ్డి కి ఐఐటీ తెచ్చాను, బీజేపీ ఎంపిల్లారా మీరు హైదరాబాద్ కు ఐటీఐఆర్ తీసుకురండి అని పిలుపునిచ్చారు. .కేసీఆర్ బీజేపీకి అవసరం ఉన్నప్పుదల్లా పదేళ్ళపాటు బిఆర్ఎస్ ఎంపీల ద్వారా బీజేపీ ప్రభుత్వానికి ఓట్లు వేయించారు కదా, తెలంగాణ యువత కోసం ఐటీఐఆర్ ను ఎందుకు అడగరు అని నిలదీశారు. కవిత నువు సీఎం రేవంత్ నుపింక్ బుక్ అంటూ ఎందుకు రెచ్చగొడుతావు అని ప్రశ్నించారు. ఆయనకు ఎందుకు కోపము తెప్పిస్తావు.ఆయన ఏమైనా అంటే కవిత! నువ్వే కదా బాధ పడేది అని అన్నారు.

# హైదరాబాద్‌లో ముగ్గురు ఘరానా నేరగాళ్ల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న నగర కొత్వాల్ సివి ఆనంద్

### మూడు కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

### సిటీ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఘరానా నేరస్తులను హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుండి మూడు కోట్ల రూపాయల విలువైన సొత్తును రికవరీ చేశారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ గురువారం మీడయాకు వివరాలు వెల్లడించారు. నారాయణగూడ పోలీస్ ఈస్ట్‌జోన్, ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ బృందం 24 గంటల్లోనే సంయుక్తంగా దోపిడీ మూఠాను అరెస్టు చేసి 3 కోట్ల రూపాయల విలు వైన దొంగిలిం చబడిన ఆస్తిని స్వాధీనం చేసుకు న్నారు. ఈ ఆపరేషన్‌లో ఒక నేరగాడిని అరెస్టు చేశారు. ఇతడు గత యేడాది జనవరిలో దోమల్‌గూడ పోలీసు స్టేషన్ పరిధిలో మహేశ్, రాహుల్‌లతో కలిసి ఓ వృద్ధురాలని హత్యచేసి రూ. కోటి విలువైన వస్తువులను దోచు కున్నారు. అలాగే నారా యణగూడ పరిధిలోని ఇంటి లో దొంగతనం చేసి, వజ్రాలు, బంగారం, వెండి, నగదు మరియు విదేశీ కరెన్సీని దొంగిలించారు. బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన మోల్హు ముఖియా మనోజ్ ముఖియా, సంతి అర్షి ఓ ముఠాగా ఏర్పడిన మార్వాడి/జైన్ కమ్యూనిటీలకు చెందిన నివాలను ఎంపిక చేసుకుని పనిమనుషులు, వంటమనిషి, సెక్యూరిటీ గార్డులుగా చేరతారు. ఆ తర్వాత పథకం ప్రకారం దొంగతనాలకు పాల్ప డటమే కాకుండా ప్రతిఘటించిన వారిని హత్యచేసి తమ తమ ప్రాంతాలకు పారిపోతారు. హత్య కేసులో ప్రధాన నిందితుడు మోల్హు ముఖియా మనోజ్ ముఖియా పరారీలో ఉన్నాడు. పైకేసులో దొంగిలించబడిన ఆస్తి (రూ. 1 కోటి విలువ) ఇంకా స్వాధీనం కాలేదు. రోహిత్ కేడియా ఇంట్లో వంటవాడిగా పనిచేసే సుశీల్‌పై ఈ నెల 12న కేసు నమోదు చేశారు. వంటమనిషి సుశీల్‌పై నారాయణగూడలో కేసు నమోదు చేయ బడి దర్యాప్తు చేపట్టారు. హైదరాబాద్ సిటీ సీపీ సూచనల మేరకు పోలీసు బృందాలు సిసిటివి కెమెరాలను వీక్షి ంచడం ద్వారా మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గురువారం నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉదయం పదిన్నర గంటలకు నాంపల్లి రైల్వే స్టేషన్ నుండి రైలులో ఢిల్లీకి పారిపోబోతున్న ఈ కేసులో పైన పేర్కొన్న ముగ్గురు నేరస్థులను అరెస్టు చేశారు.710 క్యారెట్ల వజ్రాల ఆభరణాలు, దాదాపు 1.420 కిలోల బంగారు ఆభరణాలు, నగదు, విదేశీ కరెన్సీ 24 వేర్వేరు దేశాలు, వెండి 215 గ్రాములు స్వాధీనం చేసుకున్న సొత్తు ప్రస్తుత విలువ సుమారు 3 కోట్లు ఉంటుందని కమీషనర్ వెల్లడించారు. బాలస్వామి, డీసీపీ ఈస్ట్‌జోన్, ఎ. శ్రీనివాస్‌రావు, అదనపు డీసీపీ టాస్క్‌ఫోర్స్, జె. నర్స య్య, అదనపు డీసీపీ ఈస్ట్ జోన్, శంకరయ్య, ఏసీపీ సుల్తాన్ బజార్ దివాన్ ఎస్‌హెచ్ఓ నారాయణగూడ బృందాల పర్యవేక్షణలో అరెస్టు జరిగింది. సి.వి. ఆనంద్ వారిని అభినందించి

# రాష్ట్రంలో రాక్షస పాలన చేసిన బిఆర్ఎస్

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**రాష్ట్రంలో బిఆర్ఎస్ రాక్షస పాలన చేసిందని కేటిఆర్ తెలంగాణలో యువతను మత్తు, చిత్తు చేసాడని టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ తో తెలంగాణ ను నాశనం చేస్తే, ఆయన బినామికి కాసినో, కోళ్ల పందాలు అప్పగించాడని విమర్శించారు..కేటీఆర్, సంతోష్‌లకు వ్యాపారా భాగస్వామి గా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నాడని తెలిపారు.బిఆర్ఎస్ హాయాం లో సన్ బర్న్ పార్టీ ల పేరు తో పాశ్చాత్య సంస్కృతిని హైదరాబాద్ తీసుకొచ్చిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని మహేష్ ఆవేదన చెందారు.బిఆర్ఎస్ హాయాం లో కేటీఆర్, సంతోష్ కనుసన్నల్లోనే పోచంపల్లి ఫాంహౌస్ దందా నడిచిందని వివరించారు. జన్వాడ ఫాంహౌస్ కేసు లో అపుడు డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి కి లింక్ ఉందని అనుమానాలు ఉన్నాయి.ఫాంహౌస్ లలో క్యాసినో ,పేకాట ,కోళ్ళ పందేలు ఆడిపిస్తూ తెలంగాణ సమాజాన్ని జూదల వైపు నెడుతున్నారుని దుయ్యబట్టారు.

# సరిహద్దుల్లో పాక్ సైన్యం కాల్పులు

### విరమణ ఒప్పందం ఉల్లంఘించిన దాయాది దేశం

**జమ్ము, ఫిబ్రవరి 13:** సరిహద్దుల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ మరోసారి ఉల్లంఘించి కవ్వింపు చర్యలకు పాల్పడింది. బ్ర నియంత్రణ రేఖ వెంబడి కాల్పులకు పాల్పడింది. జమ్ము కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గల కృష్ణ ఘాట్ సెక్టార్ లో బుధవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వర్డ్ పోస్ట్‌పై పాకిస్థాన్ సైన్యం కాల్పు లు జరిపింది. దాదాపు 10 నుంచి 15 రౌండ్ల కాల్పులు జరిపింది. దీంతో అప్రమత్తమైన భారత బలగాలు పాక్ చర్యను తిప్పికొట్టాయి. వారిపై ఎదురు కాల్పులకు దిగాయి. ఈ ఘటనలో పాకిస్థాన్ వైపు భారీగా ప్రాణనష్టం జరిగినట్లు భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే ఎంత మంది చనిపోయారన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. 2021 ఫిబ్రవరి 25న భారత్ – పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించినప్పటి నుంచి నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణ ఉల్లంఘన చాలా అరుదుగానే ఉన్నాయి.

# మార్కెటింగ్ సెక్రటరీలు 7 గురు సస్పెన్షన్

### పత్తి రిజిస్ట్రేషన్లలో అక్రమాల ఆరోపణలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతుల రిజిస్ట్రేషన్లలో జరిగిన అక్రమాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పలువురు వ్యవసాయ మార్కెటింగ్ అధికారులపై చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ మార్కెటింగ్‌కు సంబంధించిన ఏడుగురు కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. పత్తి రైతుల రిజిస్ట్రేషన్‌లో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్కెటింగ్ శాఖకు చెందిన వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లోని ఏడుగురు కార్యదర్శులను సస్పెండ్ చేసింది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ల జారీలో పెద్ద ఎత్తున వ్యత్యాసాలు జరిగాయని ఆరోపిస్తూ వివిధ రైతు సంఘాలకు చెందిన వారు మార్కెట్ యార్డు అధికారులపై ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అక్రమాలు, అవకతవకలపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఆదిలాబాద్ మార్కెటింగ్ శాఖకు చెందిన అధికారులు మధుకర్ కాంబ్లే, చెన్నూరుకు చెందిన రామాంజనేయులు, పి.నిర్మల (వరంగల్, శ్రీనివాస్ (జనగామ), పరమేశ్వర్ (చిన్న కోడూరు), నామాల శ్రీనివాస్ (భద్రాద్రి కొత్తగూడెం), పృథ్వీ రాజ్ (పెద్దపల్లి)లను సస్పెండ్ చేశారు.

# చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో నిందితుడు హైకోర్టులో పిటిషన్

### అరెస్టు అక్రమమని వాదన

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డి తన అరెస్టు అక్రమమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. అతని తరపున న్యా యవాది సుంకరి నరేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో తన క్లయింట్‌పై నమోదైన కేసులో వున్న సెక్షన్లు నేరం కాదని, 24 గంటలకు మించి అరెస్టు చేయడం, రిమాండు విధించడం చట్ట విరుద్ధమని న్యాయవాది నరేష్ హైకోర్టుకు వివరించారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు దీనిపై శుక్రవారం విచారిస్తామని పేర్కొంది. ఇదిలా వుండగా ఈ కేసులో కొత్త విషయాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో వీరరాఘవరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు పోలీసులు నిర్ణయించారు.

# సినీథియేటర్లలో పిల్లల ప్రవేశంపై హైకోర్టులో మల్టీప్లెక్స్ యజమానల సంఘం పిటిషన్

### జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** తెలంగాణలోని సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశంపై ఆంక్షలు విధిస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పదహారేళ్లలోపు పిల్లల్ని రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల లోపు థియేటర్లలోకి అనుమతించ వద్దని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. దీనిపై అన్ని వర్గాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం అప్పీలు దాఖలు చేసింది. ఈ నిర్ణయం వల్ల మల్టీప్లెక్స్ థియేటర్ల యాజమాన్యం తీవ్రంగా నష్టపోతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సింగిల్ బెంచ్ వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉండగా, అప్పీలుపై జోక్యం చేసుకోలేమని సీజే ధర్మా సనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ వద్ద ఉన్న పెండింగ్ పిటిషన్లో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనికి పిటిషనర్లు అంగీకరించడంతో అప్పీల్ పిటిషన్‌ను ఉపసం హరించుకున్నారు.

# రేపు సంత్‌శ్రీ సేవలాల్ జయంతి

### సెలవు ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్యాదైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఆ సామాజిక వర్గజులు పండుగలా జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు ఇందుకు సంబంధించిన ఉత్సవాలు నిర్వహిస్తుంటారు.జయంతి ఉత్సవాలపై నిన్నమొన్నటి వరకు కొంత సందిగ్ధంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు సెలవు ప్రకటిస్తూ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న 12 కోట్లమంది సేవాలాల్ 286వ జయంతిన సంబరాలు జరుపుకుంటారు.బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ఆయన యావత్ భారతదేశం అంతా సంచరిస్తూ ఉప్పును అమ్ముకుంటూ, ఆవులను మేపుకుంటూ దేశమంతా చిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారు.

**హర్షం వ్యక్తం చేసిన గిరిజన సంఘాలు**

సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంపై పలుగిరిజన సంఘాలకు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాటి ట్విట్టర్ నిషేధం కేసులో ట్రంప్‌తో మస్క్ సెటిల్‌మెంట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని కేపిటల్ హిల్స్ భవనంపై దాడి నేపథ్యంలో ట్రంప్ నకు సంబందించిన ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఒకనాటి ట్విట్టర్ ఖాతాపై విదించిన నిషేధంపైట్రంప్ కోర్టులో ప్రత్యేక



దావాలు వేసిన సంగతి తెలిసిందే. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్‌తో సెటిల్మెంట్‌చేసుకునేందుకు ఆసంస్థలు సిద్ధం అయ్యాయి. అందులోభాగంగా ఎక్స్ 10 మిలియన్ డాలర్లకు ట్రంప్‌తో డీల్ కుదుర్చు కున్నట్లు ప్రచారం హోరెత్తింది.

# అయోధ్యప్రధాన పూజారి పార్థివదేహం జలసమాధి!

**అయోధ్య, ఫిబ్రవరి 13:** అయోధ్య రామమందిర ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్రదాస్ పార్థివ దేహానికి గురువారం తుది క్రతువులు నిర్వహించారు. ఆయన పార్థివదేహాన్ని ఆయన అభీష్టంప్రకారమే సరయూనదిలో జల సమాధిచేసారు. ముం దు రోజు ప్రధాన పూజారి కన్నుమూసిన సంగతి తెలిసిందే. అంతకు ముం దు గోపాల్ ఆశ్రమంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. అంతిమ యాత్రలో సాధువులు రామభక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 3వ తేదీ బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో 85 ఏళ్ల దాస్‌ను లక్నోలోని సంజయ్‌గాంధీ పోస్టుగ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోచేర్చారు. తన 20వ ఏట సన్యాస దీక్షతీసుకున్న సత్యేంద్రదాస్ 1992 డిసెంబరు ఆరున బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో రామజన్మభూమి ఆలయపూజారిగా ఉన్నారు. ఆచార్య మహాతి సత్యేంద్రాస్ మృతిపట్ల బాబ్రీమసీదు మాజీ అడ్వకేట్ ఇక్బాల్ అన్సారీ స్పందించారు. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. పార్థివదేహాన్ని తీసుకెళ్లిన వాహనాన్ని ఆయన లాగారు. దాస్‌పట్ల ఉన్న ఐక్యతను గౌరవాన్ని ఆయన చూపించారు.

# 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన

### బిసి సంఘాలు, మేధావుల సమావేశంలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి కుల గణన లెక్కలను చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో వివిధ బీసీ సంఘాలు, బీసీ మేధావులు, ప్రొఫెసర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సచివాలయంలో సమావేశం నిర్వహించారు. విద్యా, ఉపాధి, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం కోసం చట్టబద్ధత కల్పిస్తామని సమావేశంలో మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

గురువారం సచివాలయంలో జరిగిన సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య , జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ వడ్డేర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు నూతి శ్రీకాంత్ గౌడ్, ఈరవత్రి అనిల్, మాజీ ఐఏఎస్ అధికారులు చిరంజీవులు, వినయ్ కుమార్, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడురి శ్రీనివాస్, దాసు సురేష్, కుమార స్వామి, ప్రొఫెసర్లు మురళి మనోహర్, విశ్వేశ్వర్, తిరుమలితోపాటు వివిధ బీసీ సంఘాల నేతలు, మేధావులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. కులాల వారిగా ఎక్కడ లెక్కలు బయటకి ఇవ్వలేదు.. బయట వస్తున్న కులాల వారి లెక్కలు పూర్తిగా తప్పవని.. కావాలనే ప్రతిపక్షాలు కులాల లెక్కలు ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## 'నిదురించు జహాపన' ప్రి రిలీజ్

ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఏఆర్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై సామ్, వంశీ కృష్ణ వర్మ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్ టైనర్ 'నిదురించు జహాపన'. నవమి గయాక్, రోష్ని సాహోతా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.



ప్రెస్ మీట్‌లో హీరో ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈసినిమా మాకు చాలా స్పెషల్. ఈ సినిమాలో ఎంత గొప్ప కథ వుందో చేయడానికి కూడా అంత గొప్ప కథ వుంది. ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాం. ఇది చాలా ఇంట్రస్టింగ్ జర్నీ. తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వాలని కొత్త కథ చెప్పాలనే లక్ష్యంతో చేసిన సినిమా. ఒక అద్భుతమైన కాన్సెప్ట్ మీరు చూస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. నేను ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో పెరిగాను. రెండు వందలమంది కలసి సినిమా చూడటం ఒక ఎమోషన్ నాకు. సినిమా అనేది అలాంటి ఎక్స్ పీరియన్స్. చిన్న సినిమాలకు ఆడియన్స్ రావడం తగ్గించారు. మీరు ఆదరిస్తేనే మేము అడుగు ముందరకి వేస్తాం. దయచేసిన అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుతున్నాం. ఫిబ్రవరి 14న మా సినిమా రిలీజ్ కావడం మా టీం విజయం. వారి ప్రేమని మర్చిపోలేను. ఈ ప్రయాణంలో గొప్ప సపోర్ట్ ఇచ్చారు. అందరికీ థాంక్ యూ అన్నారు. డైరెక్టర్ ప్రసన్న కుమార్ దేవరపల్లి మాట్లాడుతూ, ముందుగా నా నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా మొత్తం నిద్ర చుట్టూ ఉంటుంది. ఫిబ్రవరి 14న థియేటర్స్‌లో వస్తుంది. అందరూ థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి. ఈ సినిమా కోసం అందరం కష్టపడి పని చేశాం, అది మీకు బిగ్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయండి అన్నారు.

## 'బాపు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ డ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో రానా దగ్గుబాటి, తిరువీర్ ఈఈవెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, రెగ్యులర్‌కి భిన్నంగా వుండే ఇలాంటి జోనర్స్ రావడం చాలా అరుదు. ఒక కల్చర్‌ని చూపించే జానర్స్ రావడం ఆడియన్‌గా చాలా ఎక్సయిటెడ్‌గా వున్నాను. టీం అందరికీ అల్ ది వెరీ బెస్ట్ అన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ, బాపు టైటిల్ పెట్టగానే నచ్చేసింది. ఇందులో ప్రమోషనల్ కంటెంట్ నా బాల్యానికి తీసుకెళ్ళింది. ట్రైలర్‌లో మట్టివాసన కనిపించింది. బ్రహ్మాజీని ఇలాంటి పాత్రల్లో చూస్తే కడుపునిండిపోయింది. దయ చాలా మంచి సినిమా తీశారు. అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. మధుర శ్రీధర్ మాట్లాడుతూ,బాపు చాలా అందమైన సినిమా. సినిమా రెండుసార్లు చూశాను. చాలా నచ్చింది. ఈ సినిమాకి జెన్యూన్‌గా హెల్ప్ చేయాలని అనిపించింది. మన కుటుంబంలో పాత్రలు ఇందులో కనిపిస్తాయి. డైరెక్టర్ దయ మనుషుల ముసుగు తొలగించి ఓ కథ చెప్పాడు. టీం అందరికీ కంగ్రాట్స్. అందరం చూసి ఈ సినిమాని సపోర్ట్ చేద్దాం అన్నారు. యాక్టర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ, రానా లాంటి డౌన్ టు ఎర్త్ హీరోని నేను ఎప్పుడూ చూడలేదు. చిన్న సినిమాలని ప్రోత్స హించడంలో ముందు ఉంటాడు. తను ఓ సామ్రాజ్యానికి అధినేత అయినప్పటికీ మేము సడన్‌గా ఆయన డోర్ ఓపెన్ చేసి పిలవగానే మాఈవెంట్‌కి వచ్చారు. తనని దేవుడు చల్లగా చూడాలి.



బాపు మంచి కంటెంట్ వున్న సినిమా అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, మా నిర్మాతలు, నటీనటులందరికీ ధన్యవాదాలు. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ఆర్ ధ్రువన్ మాట్లాడుతూ, ఇంత మంచి సోల్ ఫుల్ సినిమాకి మ్యూజిక్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఇది నాకెరీర్‌లో చాలాస్పెషల్ సినిమా.సినిమా అద్భుతంగావచ్చింది.



## ప్రభాస్ హానులో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్

మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్స్ సలార్, కల్కి 2898 తర్వాత రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడితో ఓ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ కోసం కొలాబరేట్ అయ్యారు. ప్రముఖ పాన్‌ఇండియా స్టూడియో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్‌తో విజువల్ వండర్‌గా ఉండబోతోంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ వార్తను ఆయన స్వయంగా షేర్ చేశారు. గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను "అద్భుతం" అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగావున్నారు. దర్శకుడు హనురాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్‌ల ఫస్ట్ కొలాబరేషన్.

## 'విడి12' చిత్రానికి 'కింగ్‌డమ్' టైటిల్

యువ సంచలనం విజయ దేవరకొండ కథానాయకుడిగా ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంపై సినీప్రియులతో పాటు, సాధారణ ప్రేక్షకులలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. విడి12 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి కింగ్‌డమ్ అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. టైటిల్‌తో పాటు టీజర్‌ను కూడా ఆవిష్కరించారు నిర్మాతలు. కింగ్‌డమ్ టీజర్ అద్భుతంగా ఉంది. అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు, కట్టిపడేసే భావోద్వేగాలతో థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే యాక్షన్ డ్రామాగా కింగ్‌డమ్ రూపొందుతోందని టీజర్‌తో స్పష్టం చేశారు. ఈ ఇంటెన్స్ టీజర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. కింగ్‌డమ్ టీజర్ తెలుగు వెర్షన్‌కి జూనియర్ ఎన్టీఆర్, తమిళ వెర్షన్‌కి సూర్య, హిందీ వెర్షన్‌కి రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందించారు. ఈ ముగ్గురు స్టార్లు తమ గొంతుతో రోమాలు నిక్కబొడుచుకునేలా చేసి, టీజర్‌ను మరో స్థాయికి తీసుకువెళ్లారు. కింగ్‌డమ్ చిత్రానికి విజయ్ దేవరకొండ ప్రాణం పెట్టి పనిచేస్తున్నారు. సినిమాని వేరే స్థాయికి తీసుకొని వెళ్ళడానికి తన వైపు నుంచి నూటికి నూరు శాతం కృషి చేస్తున్నారు. విజయ్ సినిమాకి సంబంధించిన ఏదైనా అప్డేట్ వస్తే, దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టి ఉండటం సహజం. కింగ్‌డమ్ టీజర్ విడుదల తేదీ ప్రకటన వచ్చిన దగ్గర నుంచి, ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా అందరూ ఎదురుచూశారు. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా టీజర్ కట్టిపడేసింది. విజయ్ తన స్టార్‌డమ్‌కి తగిన సరైన కథ వస్తే.. ఏం చేయగలరో కేలవం టీజర్ తోనే రుజువు చేశారు. జెర్సీ వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రమిది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండను పూర్తిగా సరికొత్త అవతార్‌లో చూపిస్తున్నారు. కింగ్ డమ్ టీజర్ విజయ్ అభిమా నులను సంతృప్తి పరచడమే కాకుండా, సాధారణ ప్రేక్షకుల లోనూ సినిమా చూడాలనే ఆసక్తిని మరింత పెంచింది. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ తనదైన నేపథ్య సంగీతంతో మరోసారి కట్టిపడేశారు. టీజర్‌లో విజయ్ పాత్రను దర్శకుడు చూపించిన తీరు, దానిని తన సంగీతంతో అనిరుధ్ మరో స్థాయికి తీసుకువెళ్లిన తీరు అద్భుతం. ఛాయాగ్రాహకులు జోమోన్ టి. జాన్, గిరీష్ గంగాధరన్ తమ కెమెరా పనితనంతో చిత్రానికి మరింత అందం తీసుకు రాబోతున్నారు. ఈ సినిమాకి ఎడిటర్‌గా నవీన్ నూలి, కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. వరుస ఘన విజయాలను సొంతం చేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.





రాశి సింగ్ నయా లుక్

## 'రాక్షస' టైటిల్ సాంగ్ విడుదల

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ అదేరోజు విడుదలవుతోంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగురాష్ట్రాల్లో భారీ విడుద లకు సన్నాహాలు చేస్తున్నారు. కాంతారా, విరూపాక్ష లాంటి థ్రిల్లర్స్‌కు సూపర్ హిట్ సంగీతం అందించిన అజనీష్ లోక్ నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా గురువారం ఈ మూవీ టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్ ను తెలియజేసేలా సాగిన ఈ పాట అందర్నీ ఆకట్టుకుంటుంది. అజనీష్ లోక్ నాథ్ కంపోజ్ చేసిన ఈ పాటలో సౌండ్ ట్రాక్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలుస్తున్నా యి. "మాయలో మాయకి చిక్కినాక.. దారిలో కానరాక చొచ్చుకెళ్లాక.. రూపమే అదృశ్యం అయ్యాక.. నా నీడే వెచ్చగా తగిలాక.. వెళ్లే దారిలో..తిరిగే సుడిగుండంలా మొత్తం అంతా మాయే.. కలయో నిజమో అస లేమీ తెలియదే.. భయంతో గట్టిగా పిలిచే నువ్వెవరే..రా రా రాక్షస" అంటూ సాగిన పాటకు ప్రేమ్ బి ఎస్ అర్థవంతమైన లిరిక్స్‌ను అందించగా, సాయి



## 'లైలా' ఫర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ నారాయణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లైలా ఐడియా ఎప్పుడు వచ్చింది? ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?** బట్టల రామస్వామి బయోపిక్ సినిమా చేశాను. అది 2021లో రిలీజై మంచి హిట్ అయ్యింది. ఈ సినిమా తర్వాత ఓ యూనిక్ కథ చేయాలనుకున్నాను. హీరో లేడి గెటప్ వేయడం యూనిక్ కాన్సెప్ట్. ఈ మధ్య అలాంటి కథలు రాలేదు. క్యారెక్టరైజేషన్ కుదిరితే అద్భుతంగా వస్తుంది. బ్యూటీపార్లర్‌లో పని చేసే మేల్ క్యారెక్టర్‌ని పెడితే లాజికల్‌గా జస్టిఫికేషన్ వస్తుందనే ఆలోచన కథ రాయడం మొదలుపెట్టాను. ఓల్డ్ సిటీ బ్యాక్ డ్రాప్ నాకు చాలాఇష్టం. ఆ బ్యాక్ డ్రాప్‌లో సినిమా బాగా కుదిరింది. ఇది ఫర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్. హీరోని వెదకడం చాలా ఛాలెంజ్‌గా అనిపించింది. ఈ క్యారెక్టర్ చేయడానికి చాలా గట్స్ కావాలి. లాస్ట్ హోప్‌గా విశ్వక్ ఓకే చేశారు. విశ్వక్ ఒప్పుకోవడం సాహు గ్రేట్ నెస్. విశ్వక్‌కి మాస్ ఇమేజ్ వుంది. కథ చెప్పినపుడు తను ఎలా తీసుకుంటారో అనే భయం వుండేది. విశ్వక్‌కి ఇలాంటి లేడీ గెటప్ చేయాలని కోరిక వుండేది. ఇంతకు ముందు రెండు కథలు విన్నారట. ఈ కథ ఆయనకి బాగా కనెక్ట్ అయ్యింది. విశ్వక్ రావడంతో ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్‌కి వెళ్ళింది.

**ట్రైలర్ చూస్తే బోల్డ్ నెస్ ఎక్కువైయిందని అనిపిస్తోంది?** ఇందులో వల్గారిటీ వుండదు. నాటీనెస్ వుంటుంది. విజువల్‌గా సినిమా చాలాక్లీన్‌గా వుంటుంది. క్లాస్ మాస్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఎంజాయ్‌చేసేలా వుంటుంది. **విశ్వక్‌కి లేడి గెటప్ కోసం ఎలాంటి వర్క్ చేశారు?** లేడి గెటప్ అంటే మాకూ భయమే. అయితే రెమో సినిమాకి ప్రోస్తటిక్ చేసిన నిక్కీని సంప్రదించాం. విశ్వక్ లేడి గెటప్‌లో అదిరిపోతారని నిక్కీ చెప్పడంతో మాకు ఇంకా నమ్మకం వచ్చింది. మేము ముందు ఎఐలో క్రియేట్ చేసి చూసుకున్నాం. తర్వాత లుక్‌టెస్ట్ చేశాం. ఫస్ట్‌లుక్ రిలీజ్ చేసినప్పుడు అవి విశ్వక్ కళ్ళు కాదని చాలా మంది అనుకున్నారు. నిజానికి అవి ఆయన కళ్ళే. నా దగ్గర ఒరిజినల్ ఫొటోస్ కూడా వున్నాయి.

**ఇందులో మదర్ ఎమోషన్ వుందని విన్నాం?** అవును. సోనూ మోడల్‌కి ఆపార్లర్ అంటే ఎందుకు అంత ఇష్టం అనేది చాలా ఎమోషనల్‌గా వుంటుంది. కామెడీ యాక్షన్ రోమాన్స్ ఎమోషన్ అన్నీ వుంటాయి. విశ్వక్ సినిమా నుంచి ఏం ఆశిస్తామో అందుకు పదిరెట్లు ఎక్కువగా వుంటుంది.

**ఇందులో విశ్వక్ రెండు పాటలు రాశారు కదా?** అవును. ఆయన లిరిక్స్ కూడా రాస్తారా అని నాకు తెలీదు. ట్యూన్ పంపిన తర్వాత తను ఓ పాట వినిపించారు.




## 'ఇట్స్ కాంప్లికేటెడ్' మీట్ ది ప్రెస్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ మూవీ కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్సంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీపై ఒక రిఫ్రెషింగ్ టేక్. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రా న్ని ప్రేమికుల రోజున థియేటర్లల్లో విడుదల చేయను న్నారు. డిజిటల్‌లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది. ప్రెస్ మీట్‌లో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, నాకు సిద్దు రవికాంత్‌తో మరో సినిమా చేయాలని వుండేది. ఇది రిలీజ్ చేస్తేగానే మరో సినిమా చేయనని అన్నారు (నవ్వుతూ). దీనికి ఫిబ్రవరి14 రైట్‌డేట్. ఇది రీరిలీజ్ కాదు. థియేటర్స్‌లో ఫస్ట్ టైం రిలీజ్ అన్నారు. స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమాని థియేటర్స్‌లో ఆడియన్స్ చుడాలనేది నా స్ట్రాంగ్ ఫీలింగ్. ఫిబ్రవరి 14 సినిమాకి యాప్ట్ రిలీజ్. థియేటర్స్‌లో ఆడియన్స్ ఎక్సయిట్మెంట్ చూడాలని వుంది అన్నారు. డైరెక్టర్ రవికాంత్ పెరెపు మాట్లాడుతూ, లాక్ డౌన్‌లో ఈ సినిమా థియేటర్స్‌లో చూడటం కుదరలేదు. అందరితో కలసి చూస్తే మజా వస్తుంది. ఆడియన్స్ రియాక్షన్ కోసం వెయిట్ చేస్తున్నాం అన్నారు.

**రానా ఈ టైటిల్ ఐడియా ఎవరిది? టైటిల్ మార్చి రిలీజ్ చేయడం కొత్త ట్రెండ్ అనుకోవచ్చా?** ముందు ఒక టైటిల్ అనుకున్నాం. కానీ ఆ టైటిల్ పెట్టనివ్వలేదు. తర్వాత ఇట్స్ కాంప్లికేటెడ్ డైరెక్టర్‌రే పెట్టారు. ఈ సినిమా థియేటర్స్‌లో అందరితో కలసి చూడడం అనేది వెరీ గుడ్ ఫీలింగ్. ఇది రీరిలీజ్ కాదు. థియేటర్స్‌లో ఫస్ట్ టైం రిలీజ్. **రవికాంత్ మార్చిన టైటిల్ గురించి చెప్పండి?** ఇట్స్ కాంప్లికేటెడ్ అని కాలేజ్ డేస్‌లో ఓ షార్ట్ ఫిల్మ్ తీశాను. ఇప్పుడు థియేటర్స్ లో రిలీజ్ కాబోతున్న సినిమా శాటిలైట్ రావాలంటే సెన్సార్ క్లియర్ కావాలి. ఈ సినిమాకి ఇట్స్ కాంప్లికేటెడ్ టైటిల్ యాప్ట్ అవుతుంది. ఆ రకంగా సినిమాకి ఈ టైటిల్ పెట్టడం జరిగింది. ఈ కథ అందరూ రిలేట్ చేసుకునేలా వుంటుంది. **సిద్దు లైలా (విశ్వక్ సేన్)మీకు మంచి ఫ్రెండ్ కదా.. ఆయన సినిమాతో పాటు మీ సినిమా రిలీజ్ చేయడానికి కారణం?** మా సినిమా రీరిలీజ్, అది స్ట్రయిట్ రిలీజ్.. అసలు కంపారిజన్ లేదు. **రానా ఈ లవ్ స్టోరీలో మీకు కనెక్ట్ అయిన పాయింట్?** నాకు కొన్ని లవ్ స్టోరీస్ మాత్రమే అర్థమోతాయి. అందులో ఈ సినిమా ఒకటి. అందరిలో లైఫ్‌లో కొన్ని జరుగుతాయి. వాటిని చాలా బ్యూటీఫుల్‌గా క్యాప్చర్ చేశారు.



## 'కోబలి' సక్సెస్ సెలబ్రేషన్స్

'నింబస్ ఫిలిమ్స్' 'యు1 ప్రొడక్షన్స్' "టి.ఎస్.ఆర్ మూవీ మేకర్స్' సంస్థలపై జ్యోతి మెగావత్ రాథోడ్, రాజశేఖర్ రెడ్డి కామిరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మించిన రా అండ్ రస్టిక్ వెబ్ సిరీస్ కోబలి. ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్లో రూపొందిన ఈ సిరీస్లో రవి ప్రకాష్, రాకీ సింగ్ ప్రధాన పాత్రలు పోషించగా, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. రేవంత్ లేవాక దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 4 నుండి డిస్నీ ప్లస్ హాట్ స్టార్లో 7 భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్ కి అన్ని రాష్ట్రాల ప్రేక్షకుల నుండి సూపర్ రెస్పాన్స్ లభించింది. నార్త్ నుండి కూడా దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటికీ నెంబర్ వన్ ప్లేస్లో ట్రెండ్ అవుతోంది కోబలి. దీంతో మేకర్స్ హైదరాబాద్లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసి మీడియా వారికి, ప్రేక్షకులకి ధన్యవాదాలు తెలుపుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, రవి ప్రకాష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్స్ చెప్పి బోర్ కొట్టించదలుచుకోలేదు. కానీ మీడియాకి, హాట్ స్టార్‌కి, ప్రేక్షకులకి మాత్రం థాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నాను. నేను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్ళు అయ్యింది. కొత్తగా ఏదో ఒకటి చేయాలి అనే నమ్మకంతో కోబలి మొదలుపెట్టాను. ఒక కాఫీ షాప్లో ఈ కథ విన్నాను. నాకు నచ్చింది. కానీ ఇది ముందుకు వెళ్తుంది అనే నమ్మకం అప్పుడు నాకు కలగలేదు. ఎందుకంటే అంతా కొత్తవాళ్లే. ఈ కంటెంట్లో అమ్ముడు పోయే మొఖం ఒక్కటి కూడా ఇందులో లేదు. అయినప్పటికీ దీనిపై నమ్మకం పెట్టింది హాట్ స్టార్. ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లింది మీడియా. ఆదరించి పెద్ద విజయాన్ని అందించింది ప్రేక్షకులు. హానెస్ట్‌గా పనిచేస్తే మంచి ఫలితం తప్పకుండా వస్తుందిఅని నిరూపించింది మా కోబలి. మా దర్శకుడు రేవంత్ నమ్మకం కూడా నిజమైంది. నిర్మాతలు జ్యోతి, రాజశేఖర్ రెడ్డి కూడా ఈ కథని ఎంతో నమ్మారు. వారికి కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చారు. రాకీ సింగ్ మాట్లాడుతూ, మీడియా మిత్రులందరికీ థాంక్స్. కోబలిని ఇంతలా ఆదరించిన ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నిజంగా రవి ప్రకాష్ చెప్పినట్టు ఇందులో ఉన్న నటీనటులను బట్టి అమ్ముడయ్యే కంటెంట్ కాదిది. అయినప్పటికీ ప్రేక్షకులు ఆదరించారు. కంటెంట్ బాగుంటే మేము ఎప్పుడూ ఆదరించడానికి సిద్ధమని వాళ్ళు నిరూపించారు. చిన్న పాత్ర అయినా చేయడానికి ముందుకు వచ్చిన వెంకట్‌కి థాంక్స్. కానీ సీజన్ 2లో ఆయన పాత్ర ఎక్కువగా ఉంటుంది. అసలైన కథ అక్కడ మొదలవుతుంది. ఇది జస్ట్ ట్రైలరే. నాకు ఇలాంటి హిట్ సిరీస్లో భాగమయ్యే అవకాశం ఇచ్చిన జ్యోతికి, రాజశేఖర్ రెడ్డికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చారు. నిర్మాత జ్యోతి మాట్లాడుతూ, మీడియా వారందరికీ నమస్కారం. కోబలి కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ నాహృదయపూర్వక ధన్యవాదాలు. నా తోటి నిర్మాతలు రాజశేఖర్ రెడ్డి, తిరుపతి శ్రీనివాస రావుకి, నటీనటులు అందరికీ స్పెషల్ థాంక్స్. దీనిని యాక్సెప్ట్ చేసిన హాట్ స్టార్ వారికి, ఆదరించిన ప్రేక్షకులకి కూడా థాంక్స్ చెప్పుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చారు. సీనియర్ హీరో వెంకట్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం..! హాట్ స్టార్ వారికి పెద్ద థాంక్స్. నిజంగానే ఇందులో అంతా కొత్తవాళ్లే. కానీ హాట్ స్టార్ సంస్థ మమ్మల్ని నమ్మింది. ప్రేక్షకులు కూడా దీన్ని బాగా ఆదరించారు.



# అది నిజంగా ప్రేమేనా ?



ప్రేమ, డేటింగ్.. నేటి యువతలో ఇవి కామనై పోయాయి. అయితే ఇవికే కొన్ని విషయాల్లో మధ్యం మైన ఇద్దరికి అనుభూతుల్నే పంచినట్లు.. ఆ సందర్భం లో మాత్రం వేరు. అభిరుచులు మిగుల్చుతుంటాయి. ఇందుకు మధ్య ఉండే భిన్నాభిప్రాయాలు, అసూయాద్వేషాలు, అపార్థాలు.. ఇలా ఎన్నో అంశాలు కారణం కావచ్చు. ఫలితంగా అనుకోని గొడవలూ వస్తుంటాయి. వీటివల్ల ఇద్దరూ మానసికంగానూ డిస్టర్బ్ అవుతారు. ఒక్కోసారి ప్రేమ పేరుతో వోటు వేసుకునే ఉన్మాదం వల్ల ప్రాణాలకూ ముప్పు ఏర్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో ఎన్నో చూస్తున్నాం. మరి, అలా జరగకుండా ఉండాలంటే.. ప్రేమ, డేటింగ్‌లో ఉన్నప్పుడు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని అంటున్నారు. నిపుణులు. అప్పుడే ఆ బంధం నిలబడుతుంది. శాశ్వతమైన అనుబంధానికి దారి తీస్తుంది.

**ప్రేమా? ఆవరణ!** చాలామంది కౌమారం, యుక్త వయసులో ఉన్నప్పుడు ఎదుటి వ్యక్తిపై కనిపించే ఆకర్షణను ప్రేమగా నిర్ధరిస్తారు. ప్రేమ మొదలైన తొలినాళ్లలో ఒకరిని విడిచి మరొకరు ఉండలేమన్నట్లుగా తమ మాటలు చేతల్లో చూపిస్తారు. నిజంగా ఎదుటి వ్యక్తిపై ప్రేమ ఉంటే వారు దూరంగా ఉన్నా వారిని మర్చిపోరు కాబట్టి మీ మధ్య ఉన్నది నిజమైన ప్రేమా, కాదో తెలుసు కోవాలంటే.. చాటింగ్ చేసేలా నాతో పాటు ఇద్దరూ దూరంగా ఉండే ప్రయత్నం చేయండి. మీ జత వ్యక్తిపై ఉన్నది. ప్రేమా! ఆకర్షణా? అన్న విషయం అర్థమవుతుంది. దీన్ని బట్టి అడుగు వేయాలా, వద్దన్నది



తెల్సుకోవచ్చు. ఒక ఆలోచనలకు అభిప్రాయాలకు మరొకరు విలువిస్తేనే ఏ బంధమైనా నిలబడుతుంది. కానీ, కొంతమంది తమకు నచ్చినవే భాగస్వామి కూడా చేయాలను కుంటారు. కానీ ఒక్కసారి అవతలి వ్యక్తికి అది నచ్చకపోవచ్చు. మీ రేటింగ్ చేసే భాగస్వామిలో మీరూ ఇలాంటి దక్షణాలు గమనించారా. అయితే ఆలోచించి నిర్ణయం తీసుకోమంటున్నారు నిపుణులు ఒక మీతో స్వస్తి పలికితే మేలంటున్నాడు.

**టైంపాస్ కోసం వద్దు:** చాలామంది టైంపాస్ కోసమో, అవతలి వ్యక్తి నచ్చారనో వారితో మాట కలుపుతుంటారు. ఆ తర్వాత ప్రేమ, డేటింగ్ అంటూ టైంపాస్ చేసి, తర్వాత బ్రేకప్ చెబుతుంటారు. దీనివల్ల ఇద్దరూ ఇబ్బంది పడాల్సి వస్తుంది. కాబట్టి బదులుగా దీనికి అసలు మీ లక్ష్యాలేంటి? భాగస్వామిలో మీరు ఎలాంటి లక్షణాలను కోరుకుంటున్నారు? వంటివన్నీ చెక్ చేసుకొని ముందుకెళ్లమంటున్నారు. నిపుణులు. ఈ విధంగా పరిచయం కాగానే అలా మీ వ్యక్తిగత విషయాలు అవతలి వారితో పంచుకోవడం కూడా కరక్ట్ కాదని గుర్తుంచుకోండి

# ప్రేమ ఎంత మధురం !




ప్రేమలోని మాధుర్యం ప్రేమించే మనసులకే తెలుస్తుంది. అంటూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు ఎంతో ఆంనదంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ ప్రేమకుల దినోత్సవం. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జరుపుకుంటారు.

రోమ్ నివాసి వాలైంటైన్ జ్ఞాపక చిహ్నంగా జరుపుకునే ప్రేమకుల దినోత్సవం వెనుక ఎంతో ఉత్కంఠ భరిత కథ ఒకటి దాగివుందని ప్రపంచ ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీసు పూర్వం 270లో రోమ్‌ని పరిపాలించే క్లాడియస్ కూతురు వాలెంటైన్ అనే వ్యక్తి పట్ల ఆకర్షితురాలవుతుంది. వాలెంటైన్ చెప్పే ప్రేమ ఉపన్యాసనాలు యువతలో ఎంతో పేరు. ప్రఖ్యాతుల పట్ల ఈర్ష్యద్వేషాలతో క్లాడియస్ యువతను చెడుదోవ పట్టిస్తున్నాడని నేరం మోపి వాలైంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీయడం జరిగింది. ఈ ఘటన రోమ్ చరిత్రలో ఒక అధ్యాయంగా లిఖించబడింది. ఈ సంఘటన జరిగిన 20 సంవత్సరాల తర్వాత అప్పటి పోప్ 'గెలాసియన్నో' వాలంటైన్ మరణించిన రోజుగా ప్రకటించటం జరిగింది.

ప్రేమామృతం ఈ సృష్టిలో అణువు అణువూ పరవశింపజేసేది ప్రేమ. ఆ రెండక్షరాలలోనే సృష్టి రహస్యం ఇమిడి ఉంది. ప్రేమ అనే ప్రవాహంలో పడి కొట్టుకుపోతూ తీరం చేరలేని అభాగ్యులు కొందరయితే, ప్రేమ బంధంతో జీవితాలను ముడి వేసుకోని జీవితము విలువలను అనుభవిస్తూ ప్రేమ చరిత్ర పుటల్లో చిరంజీవులుగా నిలిచి పోయేవారు మరి కొందరు. ప్రేమ అనేది ఉన్మాదంతో పలికే ప్రేలాపన కాదు. ప్రేమ అనే రెండక్షరాలకున్న శక్తిని అంచనా వేయలేం. స్వచ్ఛమైన ప్రేమ లేనిచోట మానవత్తం ఉండదు. ప్రేమ సహజంగా ప్రకృతి పులకించేలా పుట్టాలి. ప్రేమతత్వాన్ని, ప్రేమలోని గొప్పతనాన్ని తెలుసుకోగలిగినవారే నిజమైన ప్రేమికులవు తారు. ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను తీయని మాటల్లో వ్యక్త పరచినప్పుడు కలిగే ఆనందం వర్ణణాతీతం. ఒకరిపట్ల ఒకరికి పూర్తి విశ్వాసం ఉంటే ఆ ప్రేమ కలకాలం నిలుస్తుంది. జీవితంలో ప్రేమ ఒక మరుపురాని మధుర ఘట్టం. ఆస్వాదిస్తున్న కొద్దీ ఆహ్లాదాన్ని అందించే అమృతబాండం. నిజమైన ప్రేమ ఇస్తుందేకానీ, ఏమీ కోరదు. బాధలను సహిస్తుందేకానీ బాధ పెట్టదు. ప్రేమంటే ఒకరిమీద ఒకరికి ఉండే అపారమైన గౌరవం, నమ్మకం. ఒకరినొకరు మనస్ఫూర్తిగా అభినందించుకోగలగాలి.

మనసులో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపే ప్రేమ గురించి యువతీ యువకులు ఎన్నెన్నో కలలు కంటారు. కోరుకున్న వారితో ఎన్నో ఆనందానుభూతులు అనుభవించాలని ఉవ్విళ్ళురుతారు. ప్రేమ రెండు మనసులనుకలిపే ఒక మధురమైన అనుభూతి. అది జున్నులా మెత్తగా హృదయాన్ని హత్తుకునే ఆత్మీయభావం. ప్రేమ అంటే రెండు మనసులు నిజాయితీగా, నమ్మకంతో ఒకటవడం, ఆ నమ్మకాన్ని జీవిత కాలం నిలబెట్టు కోవడం. ఒకరు సాధించిన విజయాలను మరొకరు తనవిగా స్వీకరించగలిగితే, ప్రేమతో కూడిన అభిమానం ఏర్పడుతుంది. ప్రేమకులిద్దరూ ఒకరి తప్పుల్ని మరొకరు ఎత్తి చూపితే నరకాన్ని సృష్టించుకుంటారు. పరస్పరం క్షమించుకుంటే స్వర్గానికి నిచ్చెన వేసుకుంటారు.





ప్రేమంటే, అనుబంధం పూసిన పుష్పయాగం, అనురాగం ఎగిసిన సుగంధ పరిమళం, సర్వమానవాళి శ్రేయస్సు కోరే శోభాయ మానం! గుండెల్లో నాధమై, కళ్లల్లో వెలుగు దీపమై, అనువణువునా ప్రాణమై, నిరంతరం ప్రకాశించే ప్రణయ నాదం! తొలిచూపుల్లో ప్రేమ పుట్టడం, అది అంచెలంచెలుగా ఎదుగుతూ చివరిదాకా నిలిచి పోయేది స్వచ్ఛమైన ప్రేమ. ప్రేమకు పద్ధతులు, హద్దులు విలువలతోపాటు బాధ్యతలు ఉండాలి., తన మనసు మెచ్చిన వారికి అందమైన కానుకలు, గ్రీటింగ్ కార్డులు అందిస్తూ ఆనందంతో బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా గాలిలో తెలిపోతుంటారు. ప్రేమ చిహ్నమయిన గులాబీలను అందిస్తూ అనిర్వచనీయమైన అనుభూతిని పొందుతారు. కళ్ళల్లో మెరుపు, ముఖంలో తేజస్సు, పెదవులపై చిరునవ్వు ఏకాకాలంలో కలిగించే ప్రేమ నిత్యం పరిమళిస్తూ ఉంటుంది. రెండు మనసులు కలిస్తే ప్రేమ పుష్పం వికసిస్తుంది. పరిమళాలు వెదజల్లుతుంది. ప్రేమంటే, ప్రేమించే మనిషిని చూడగానే మనస్సులో స్పందన కలగాలి. జాలి, సానుభూతి, గౌరవం ఇలాంటి భావాలు కాదు. ప్రేమంటే గుండెల్లో కదలిక మనస్సులో అలజడి తీయని పులకింత. వీటి కలయిక ప్రేమ. ప్రేమకుల రోజు కేవలం యువతీ యువకులకే పరిమితం కాదు. స్వచ్ఛమైన ప్రేమను పంచే అన్ని వయసులవారిలోనూ ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రేమ కలగవచ్చు. ఈ విధంగా ప్రకృతిలోని జీవులన్నీ ప్రేమకు అర్హులే! ప్రేమ 'వన్ సైడ్ లవ్' కాకుండా ఇరువైపులా ఉంటే, అది పవిత్రంగా ఉంటుంది. అలా కాకుండా ఒకవైపే ప్రేమ వుంటే, కోరి సమస్యలను తెచ్చుకున్నట్టు అవుతుంది. ఇరువైపులా పవిత్రమైన ప్రేమ ఉన్నవారే నిజమైన ప్రేమకులు, ప్రేమకు పద్ధతులు, హద్దులు, విలువలతో పాటు బాధ్యత లుండాలి. స్వచ్ఛమైన ప్రేమ లేనిచోట మానవత్వం ఉండదు. ఒకరిపట్ల ఒకరికి పూర్తి విశ్వాసం ఉంటే ఆ ప్రేమ కలకాలం నిలుస్తుంది.

- నాయల నాగేంద్ర

# వంటసోడా వాడేద్దామిలా !




వంటగదిలో, ఇంటి పనుల్లో, మన శ్రమను తగ్గించే పదార్థాల్లో వంట సోడా కీలకమని చెబితే కాదంటామా? అసలు దీన్ని ఎన్ని రకాలుగా ఉపయోగించొచ్చో తెలుసా?

- రొట్టెలు, అప్పడాలు, కేకులు, బిస్కెట్లు,... వీటి తయారీలో బేకింగ్ సోడా వాడటం వల్ల అవి కాస్త పులిసి పొంగుతాయి. త్వరగానూ ఊడుకుతాయి.
- చెత్త బుట్ట, ఫ్రిజ్, బాత్రూమ్... ఇలా ఎక్కడి నుంచి అయినా దుర్వాసన వస్తుంటే.. అక్కడ కాస్త బేకింగ్ సోడా చల్లడమో, ఓ కప్పులో వేసి ఉంచడమో చేయండి. వాసన ఇట్టే పోతుంది.
- గిన్నెలు తోముతుండగా ఒక్కసారి సింకు గొట్టంలో వ్యర్థాలు పేరుకుని నీళ్లు ఆగిపోతాయి. ఇలాంటప్పుడు వేడి వేడి నీళ్లల్లో కప్పు బేకింగ్ సోడా వేసి అందులో పోయింది. సులువుగా పోతాయి.
- వంటగట్టు, పొయ్యి, దాని వెనక గోడ, అవెన్... వంటి వాటిని రోజూ శుభ్రపరిచినా సరే జిడ్డు పట్టిస్తాయి. ఇలాంటప్పుడు రెండు కప్పుల టికింగ్ సోడా తీసు కుని కాస్త నిమ్మరసం కలిపి, రాసి ఆరనివ్వండి. ఆపై సీచుతో గుడ్డెయ్యండి ఇట్టే తొలగిపోయి తళతళలాడతాయి.
- మట్టిలో తేను ఎక్కువ మొక్కలపై ఫంగల్ వ్యాధులు దాడి చేస్తున్నాయా? ఇలాంటప్పుడు కప్పు బేకింగ్ సోడాను అక్కడ చల్లి వదిలేయండి. సమస్య దూరమవుతుంది.
- దుస్తులపై మరకలా? ఏం పరవాలేదు. అక్కడ కాస్త వంట సోడాను చల్లి వదిలేయండి. ఆపై చెమ్మ చెక్కతో రుద్ది శుభ్రం చేస్తే సరి ఇట్టే పదిలిపోతాయి.

హడి త్వరగా పోవాలంటే టీ స్పూన్ వంట సోదాను అరచేతిలో వేసి రెండు నిమిషాలు యుద్దుడి రెండు రోజులు చేస్తే క్రమంగా ఫలితం దక్కుతుంది.


# నులివెచ్చని బహుమతి

ప్రేమికులూ,
దంపతులూ తమ ప్రేమనీ ఆప్యాయతనీ తెలపడానికి ఇచ్చిపుచ్చుకునే నులివెచ్చని బహుమతి. ఇంతకీ టెడ్డీని ఎందుకిస్తారో మీకు తెలుసా.. మనసైనవాళ్లు దూరంగా ఉన్నప్పుడు సుత్తిమెత్తని టెడ్డీని హత్తుకోగానే దగ్గరగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. అందుకే ప్రేమ వ్యక్తీకరణకు టెడ్డీ అందమైన కానుక. అయితే గులాబీల్లానే టెడ్డీ రంగులకీ బోలెడు అర్థాలు. ఎరుపు ప్రేమ గాఢతనీ, గులాబీ అంగీకారాన్నీ తెలియజేస్తే, నారిజం రంగు టెడ్డీ ఆనందాన్నీ త్వరలో ప్రపోజ్ చేయనున్నారనీ సూచిస్తుందట. ఆకుపచ్చ టెడ్డీ ఇస్తే మాత్రం మీ కోసం ఎంతకాలమైనా వేచి ఉంటానని అర్థం. నీలి రంగు టెడ్డీ ఇచ్చారంటే మిమ్మల్ని పిచ్చపిచ్చగా ప్రేమించే స్తున్నారనీ మీరు దొరకడమే అదృష్టంగా భావిస్తున్నా రనీ అర్థం చేసుకోవాలి. వైట్ టెడ్డీ ఇస్తే మాత్రం వేరొకరితో కమిట్ అయినట్టే. ఇక, బ్రౌన్ కలర్.. మీరు అవతలి వాళ్ల మనసును బాధపెట్టారనే దానికి సంకేతం కాబట్టి మీరు అందుకునే లేదా ఇచ్చే టెడ్డీ రంగుల్లోని అంతర్థాన్నీ తెలుసుకుని మరీ ఇవ్వండి.



# ప్రేమతో ఆప్యాయంగా..

బాగా ఇష్టం, ప్రేమ కలిగినపుడు ఖిమ్స్' అంటూ ఓ ముద్దిచ్చాం. అసలు ముద్దు అంటే ఏంటి?. రెండు పెదాలను సున్నితంగా స్పృశించడం మాత్రమే కాదు. మాటలకు మించిన భావోద్వేగాలను నేతల ద్వారా చూపడం అవతలి వ్యక్తి పట్ల ఉన్న ప్రేమ, నమ్మకం, అప్యాయతలను ప్రదర్శించడం. అందుకే ముద్దులూ బోలెడు రకాలు, ప్రతిదాని వెనకా ఓ సందేశమూ ఉంటుంది. బుగ్గ మీద ఇస్తే అప్యాయతను చూపిస్తున్నట్లు. అదే నుదుటిమీద ఇస్తే నీకు నేనున్నా అన్న ఆరోసానిస్తున్నట్లు చేతిమీద పెడితే జీవితాంతం నీ చేయి పట్టుకుంటాననో వదలననో అర్థమట. ఆరాధనాభావనకూ గౌరవానికి సూచిక కూడా.



పెదాల మీద ఇచ్చే ముద్దు లోతైన ప్రేమకి సంకేతం కళ్లమీద కనుమూల నో పెట్టే ముద్దు కేరింగ్, భద్రతలకి చిహ్నాలు. ఎంత చిన్న చర్య. ఎన్నెన్ని సందేశాలను మోసుకొస్తోందో! ఎన్నెన్ని భావోద్వే గాలను ఎదుటి వారికి వేరవేస్తుందో అందుకే వాలెంటైన్ డే దీనికి ఓ ప్రత్యేక రోజును కేటాయించారు. అవతలి వ్యక్తిపై ఉన్న ప్రేమనే కాదు. ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. తలివాళ్ల మూడ్ మార్చేయగలదు. అందుకే... మీ బంధంలో దీనికి తప్పక మాటవ్వమంటారు అనగురూలు అంతులేని ప్రేమ, ఓ చిన్న సారీ నా తోడు నీకెల్లప్పుడూ. ఉంటుందన్న భరోసా. దేనికి మాటలు సరిపోవనిపించినా ఆశ్రయించిందో ముద్దుని. దీనికి వయసుతోనూ సంబంధం లేదండోయ్ ఇంతకే ఈరోజు ఏ ముద్దు ఇవ్వాలనుకుంటున్నారా?

# ఈ చిట్కాలతో అందంగా..

ఒక్కోసారి శరీరంలోని కొన్ని వ్యవస్థలు గాడి తప్పితే ఆ ప్రభావం చర్మంపై కూడా ఉంటుంది. ప్రత్యేకించి రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని నిపుణులు. ఈ వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటే శరీరంలోని హాని కారక పదార్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. ఫలితంగా చర్మం లోపలి నుంచే నిగారింపును సంతరించుకుంటు న్నట్లు వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



**వ్యాయామం చేయండి....** వ్యాయామాలు, వర్కవుట్లను జీవనశైలిలో భాగం చేసుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు చర్మ సౌందర్యాన్ని సంరక్షించు కోవచ్చు వ్యాయామాలు చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ బాగుంటుంది. రన్నింగ్, యోగా, హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ వ్యాయామాలను వారంలో 5 రోజుల చొప్పున కనీసం 30 నిమిషాల పాటు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ లాంటి పనితీరు మెరుగవుతుంది.



**హెల్దీ ఫుడ్స్..** చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థాలను ఆహారంగా తీసుకోకపోవడం ఎంతో ఉత్తమం. వీటి స్థానంలో పచ్చని కూరగాయలు, వివిధ రకాల పండ్లను డైట్‌లో భాగం చేసుకుంటే బాగుంటుంది. ఇందులో సమృద్ధిగా ఉండే ఫైబర్ రక్త ప్రసరణ పనితీరును మెరుగుపర్చడంతో పాటు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

**ఫ్లూయిడ్స్ ఎక్కువగా..** ఎలాంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజమైన అభ్యాసంలో అందంగా మెరిసిపోవాలంటే మంచినీటికి మించిన సాధనం మరొకటి లేదు. చర్మ సౌందర్య నిపుణులు కూడా ఎక్కువగా ఇదే మాట చెబుతారు. నీటి శాతం తగ్గడం వల్ల విషతుల్యాలు, హానికారక పదార్థాలు పెరుగుతాయి. ఈ ప్రభావం కచ్చితంగా చర్మంపై పడుతుంది. కాబట్టి శరీరంలో తగినంత నీటి స్థాయులు ఉండేలా జాగ్రత్త పడాలి. ఈ మంచి నీటితో పాటు కొన్ని రకాల ఫ్రూట్ జ్యూస్లను తీసుకున్నా మంచి ఫలితం ఉంటుంది.



**.ఫేషియల్ మసాజ్** కొన్ని రకాల ఫేషియల్ మసాజ్ వల్ల చర్మం సహజంగా మెరుపును సంతరించుకుంటుంది. ఈ మసాజ్ వల్ల ముఖం, చర్మంపై ఉండే వ్యర్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. అంతేకాదు.. శరీరంలోని అన్ని భాగాలకు సక్రమంగా ఆక్సిజన్ అందుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా, తాజాగా మారుతుంది. రోజూ కనీసం 1015 నిమిషాల పాటు ఫేషియల్ మసాజ్ కొద్ది రోజుల్లోనే ఇలా చేసుకుంటుంది. మసాజ్ కోసం జెడ్ రోలర్ వంటి పరికరాలను కూడా వాడవచ్చు.

**ఆ అలవాట్లను దూరం చేసుకోండి!** ధూమపానం, మద్యపానం వంటివాట్లు ఉన్నవారు చాలా వరకు వాటికి దూరంగా ఉండటం ఉత్తమం. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఫలితంగా రక్తపోటు, గుండెపోటు లాంటి సమస్యలకు లోను కావడంతో పాటు చర్మం నిగారింపును కోల్పోతుంది.

# రాధాకృష్ణుల ప్రేమ

భారతదేశంలోనే కాక ప్రపంచమంతా వ్యాపించి ఉంది. ఇది స్వచ్ఛమైన, నిస్వార్థమైన మరియు మరణంలేని ప్రేమకు ఒక ఉదాహరణ. కృష్ణుడు, విష్ణువు ఎనిమిదో అవతారంగా ఉండగా, రాధా లక్ష్మి దేవత అవతారంగా చెప్పబడుతున్నది. కృష్ణునికి అనేక మంది భార్యలు ఉన్నా కానీ అతని ఆత్మ మాత్రం ఎల్లప్పుడూ రాధనే. రక్షి ంచడలో భాగంగానే అతను చాలా మందిని వివాహం చేసుకున్నాడు. రాధా మరియు కృష్ణ అనే పదాలలో ఏ ఒక్కటి లేకపోయినా అసంపూర్ణం గానే ఉంటాయి. వారి దైవప్రేమ అసమానమైనది. మరియు వారి ప్రేమ ఈ భూమి ఉన్నంతకాలం నిలిచి ఉంటుంది అనడంలో ఆశ్చర్యంలేదు. ఏది ఏమైనా, రాధాకృష్ణులు ఒకరినొకరు పెళ్లి చేసుకోకపోవడం మాత్రం భక్తులను భాదించే విషయమే. రాధా కృష్ణుల వివాహం జరగకపోవడానికి గల కారణాల గురించి చాలా కథలు ప్రబలంగా ఉన్నాయి, రాధా కృష్ణుల వివాహం జరగక పోవడానికిగల కొన్ని కారణాలను ఇక్కడ పొందు పరచబడినవి. బ్రహ్మావైవర్త పురాణం ప్రకారం, కృష్ణుడు మరియు రాధా వారి పూర్వ జీవితంలో గోకులంలో నివసించే వారు. కృష్ణుడి తన భార్య వీర్జతో కలిసి తోటలో కూర్చున్నాడు. ఆ సమయాన రాధ అక్కడ లేదు. ఆమె వచ్చి, వారిద్దరిని చూసి చాలా బాధపడింది. ఆమె కోపంతో కృష్ణుడిని దుర్భాషలాడడం మొదలుపెట్టింది. ఈ పరిణామం వీర్జకు నచ్చలేదు. అందుచేత ఆమె ఒక నదిగా మారి, ఎప్పటికి కృష్ణుడి దరి చేరకూడదని అక్కడి నుండి దూరంగా వెళ్ళి పోయింది. ఈ పరిణామంతో కృష్ణుడు చాలా నిరాశ చెందాడు. రాధ కూడా కృష్ణుని తో మాట్లాడుటకు సంసిద్ధత వ్యక్తపరచలేదు. తద్వారా రాధా కృష్ణుల మధ్య అఘాధం పెరిగిపోయింది అని పురాణ కథ.



ఆధ్యాత్మికం

# రాగి ఇడియప్పం



**కావలసినవి:**
రాగి పిండి: ఒక కప్పు, బియ్యపు పిండి: అర కప్పు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత .

**తయారీ విధానం**
స్టవ్‌మీద పాన్ పెట్టి రాగి పిండి, బియ్యపు పిండి వేసి సన్నని మంటపై అయిదు నిమిషాలు వేయించాలి. ఒక గిన్నెలో ఒకటిన్నర కప్పు నీళ్లు, ఒక టీస్పూన్ నూనె, కొద్దిగా ఉప్పు వేసి మరిగించాలి. వేడి నీళ్లను పిండిలో వేసి బాగా కలిపి చల్లారే వరకు పక్కనపెట్టాలి. చల్లారిన పిండిని ముద్దలా చేయాలి. స్టవ్‌మీద ఇడ్లీ పాత్ర కానీ, గిన్నె కానీ పెట్టి ఆవిరికి నీళ్ల పెట్టాలి. పిండి ముద్దను కొద్దికొద్దిగా తీసుకుని జంతికల గొట్టంలో వేసి ఒత్తుకుని ఆవిరిపై ఉడికిస్తే వేడివేడి రాగి ఇడియప్పం సిద్ధం. ఇష్టపడేవాళ్లు పైనుంచి పచ్చికొబ్బరి చల్లుకోవచ్చు.

# నాకే ఎందుకిలా!

ఏదైనా జరగరానిది జరిగినా, పరిస్థితి అనుకూలంగా లేకపోయినా మనలో నెగెటివ్ ఆలోచనలు మొదలవుతాయి. 'నేనే ఎందుకు? నాకే ఎందుకిలా జరుగుతోంది' అనుకుంటూ బాధపడుతూ ఉంటాం. కొన్నిసార్లు మనమీద మనకే కోపం కూడా వస్తుంది. కానీ ఈ పరిస్థితిని మార్చకపోగా మనల్ని మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తుంది. 'అంగీకరించడం' మొదలుపెట్టాలనేది పరిశోధనలు, నిపుణులు చెబుతున్న మాట, అలాగని ఇక ఇలాగే కొనసాగుతుంది అని నిరాశలోకి పోనక్కర్లేదు. తప్పు చేసినా అవతలివారిని క్షమించాల్సిన పనీలేదు. ఇప్పుడిదీ పరిస్థితి...



దీన్నుంచి ఎలాగైనా బయటపడాలి అనుకోవడమే ఈ అంగీకరించడం లేదా వాస్తవాన్ని గ్రహించడం. ఈ తీరు బాధను తగ్గించడమే కాదు.. మనలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందట. అందుకే ఏదైనా జరిగినప్పుడు అక్కడే ఆగిపోవద్దు. బాధపడుతూ కూర్చోవద్దు. ఈ బాధ, ప్రస్తుత పరిస్థితి నుంచి ఎలా దాటాలి అని ఆలోచించినప్పుడే దాన్నుంచి బయటపడగలం అనుకుంటున్నారా మరి.

ఆట

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ విజయం

### 5-0తో మకావు టీమ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు భారీ విజయంతో బోణీ కొట్టింది. మకావు జట్టుతో చైనాలోని కింగ్‌డావోలో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 5-0 తేడాతో ఘన



విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత జట్టుకు క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారైంది. తొలి లీగ్ మ్యాచ్‌లో దక్షిణ కొరియా చేతిలో ఓడిన మకావు జట్టు వరుసగా రెండో ఓటమితో లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టింది. ఇప్పటికే క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లిన దక్షిణ కొరియా తదుపరి భారత జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్ డి టాపర్‌గా నిలుస్తుంది. తొలి మ్యాచ్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ జోడీ 21-10, 21-9తో లోక్ చోంగ్ లియోంగ్-వెంగ్ చి ఎన్జీ జంటను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. రెండో మ్యాచ్‌లో లక్ష్య సేన్ 21-16, 21-12తో పాంగ్ ఫాంగ్ పుయ్‌పై గెలవడంతో భారత ఆధిక్యం 2-0కు పెరిగింది. కాగా మూడో మ్యాచ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-15, 21-9తో హావో వాయ్ చాన్ను ఓడించడంతో భారత్ 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో చిరాగ్ శెట్టి-అర్జున్ ద్వయం 21-15, 21-19తో చిన్ పోన్ పుయ్-కోక్ వెన్ వోంగ్ జోడీపైన, ఐదో మ్యాచ్‌లో ట్రెసా ట్రె జాలీ-పుల్లెల గాయత్రి జంట 21-10, 21-5తో ఎన్జీ వెంగ్ చి-పుయ్ చి వా ద్వయంపై గెలుపొందడంతో భారత విజయం 5-0తో సంపూర్ణమైంది. కాగా 2023లో దుబాయ్‌లో జరిగిన ఆసియా మిక్స్డ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని సాధించింది.



## ఐసిసి ర్యాంకుల్లో.. వైస్ కెప్టెన్ శుభమన్ 2 నంబర్

### పడిపోయిన కెప్టెన్ రోహిత్, కోహ్లీ




**న్యూఢిల్లీ:** పేలవ ప్రదర్శన కారణంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లో గత కొంతకాలంగా పలువురు భారత్ స్టార్లు కింది స్థాయికి పడిపోతున్నారు. ఇందులో భాగంగా ఐసీసీ విడుదల చేసిన తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కిందికి దిగజారారు. అయితే భారత్ వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ టాప్-2 స్థానానికి ఎగబాకాడు. ఈ ర్యాంకింగ్స్‌లో పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ టాప్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. బాబరు, శుభమన్‌కు మధ్య రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం చాలా తక్కువగాఉంది. గిల్ మరో6పాయింట్లు సాధిస్తే బాబర్ ఆజమ్‌ను కిందకు దించి టాప్ ర్యాంకుకు చేరుకుంటాడు. గిల్ రెండో స్థానానికి చేరడంతో అప్పటివరకు ఆ స్థానంలో ఉన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి పడిపోయాడు. మూడో స్థానంలో ఉన్న రోహిత్‌కు టాప్ ప్లేస్‌లో ఉన్న బాబరుకు మధ్య కేవలం 13 పాయింట్ల వ్యత్యాసం మాత్రమేఉంది. ప్రస్తు ప్రస్తుతం బాబర్ ఖాతాలో 786 పాయింట్లు, గిల్ ఖాతాలో 781, రోహిత్ ఖాతాలో 773 పాయింట్లు ఉన్నాయి. ఇక టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ రెండు స్థానాలు కోల్పోయాడు. గత వారం నాలుగో ప్లేస్‌లో ఉన్న కోహ్లీ ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో విఫలం కావడంతో ఆరో స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్‌తో తొలి రెండువన్డేల్లో రాణించిన భారత మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ ఓస్థానం మెరుగుపర్చుకుని 10వ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఈవారం టాప్10 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టార్ 4వ స్థానంలో, హెన్రిచ్ క్లాసెన్ 5 లో, డారిల్ మిచెల్ 7లో,షాయ్ హోప్, రహ్మానుల్లా గుర్బాజ్ 8, 9 స్థానాల్లో ఉన్నారు. ఇక వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మహీశ్ తీక్షణ ఓస్థానం మెరుగుపర్చుకుని 2వ స్థానానికి ఎగబాకాడు. నమీబియా బౌలర్ బెర్నార్డ్ స్కోల్జ్ 2 స్థానాలు మెరుగుపర్చుకుని 3వ ప్లేస్‌కు చేరాడు. పాక్ పేసర్ షాహీన్ అఫ్రిది 4వ స్థానాన్ని కాపాడుకోగా, భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు 3 కోల్పోయి 5వ ప్లేస్‌కు పడిపోయాడు. ఇంగ్లండ్‌తో తాజాగా జరిగిన సిరీస్‌కు దూరంగా ఉన్న మొహమ్మద్ సిరాజ్ 4 స్థానాలు కోల్పోయి 10వ ప్లేస్‌కు పడిపోయాడు. తాజా ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే టాప్10లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో మొహమ్మద్ నబీ టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండగా, రవీంద్ర జడేజా 10వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

## జిమ్నాస్టిక్స్‌లో నిష్కాకు స్వర్ణం

### రెజ్లింగ్‌లో హైదరాబాదీ నిఖిల్‌కు కాంస్యం





**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో మూడో పసిడి పతకం చేరింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో జరిగిన మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో తెలంగాణ అమ్మాయి నిష్కా అగర్వాల్ ఇప్పటికే ఒక కాంస్యాన్ని కైవసం చేసుకోగా, తాజాగా మరో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. టేబుల్ వాల్ట్ ఈవెంట్లో నిష్కా విజేతగా నిలిచింది. ఎనిమిది మంది పోటీపడ్డ ఫైనల్లో నిష్కా 12.717 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకొని బంగారు పతకాన్ని హస్తగతం చేసుకుంది. ఈ జాతీయ క్రీడల్లో నిష్కాకిది రెండో పతకం. ఆల్ అరౌండ్ ఈవెంట్లో నిష్కా కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు పురుషుల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ 65 కేజీల విభాగంలో తెలంగాణ రెజ్లర్ నిఖిల్ యాదవ్ కాంస్య పతకాన్ని గెల్చుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 16 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 10 కాంస్యాలు) 25వ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.



## నేటి నుండి మహిళా ప్రీమియర్ లీగ్

### గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ తొలి మ్యాచ్

**న్యూఢిల్లీ:** భారత్‌లో మరో క్రికెట్ పండగకు తెర లేచింది. ప్రతిష్టాత్మక ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 సీజను ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభం కాబోతోంది, ఈ మేరకు దీనికి సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అన్ని ఏర్పాట్లు చేసేసింది. ఈ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు పాల్గొనబోతున్నాయి. ఈ టోర్నమెంట్ మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. 2024 సంవత్సరం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు తన టైటిల్ ను నిలబెట్టుకునేందుకు బరిలోకి దిగబోతుంది. అటు మిగతా జట్లు కూడా ఈసారి మంచి ప్రదర్శన కనబరిచి టైటిల్ నెగ్గాలని డిసైడ్ అయిపోయాయి. ఇక తొలిరోజు శుక్రవారం గుజరాత్‌జెయింట్స్ వర్సెస్ రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు వడోదర వేదికగా ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ తోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్-2025 టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. 2024 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్‌ను సాధించగా, గుజరాత్ జెయింట్స్ జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. దీంతో ఈ డబ్ల్యూపీఎల్-2025 సీజనులో ఈ రెండు జట్ల మధ్య మొదటి మ్యాచ్ నిర్వహించనున్నారు. ఇలా గ్రూప్ స్టేజ్‌లో మొత్తం 20 లీగ్ మ్యాచ్లు జరగనున్నాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. మార్చి 15వ తేదీన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈసారి ఫైనల్ మ్యాచ్ ముంబై వేదికగా జరగనుంది. ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు అన్ని రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. టి20 ఫార్మాట్ కావడంతో రాత్రి 11 గంటల సమయానికి మ్యాచ్‌లు పూర్తి అవుతాయి. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కోసం నాలుగు స్టేడియాలను సిద్ధం చేశారు. వడోదర లో కొటంబి స్టేడియం, బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియాన్ని కూడా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కోసం వాడుకోనున్నారు. వీటితో పాటు, లక్నోలోని ఏక్నా క్రికెట్ స్టేడియం, ముంబైలోని బ్రా బోర్న్ స్టేడియాలలె ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఎలిమినేటర్ మ్యాచ్ 13వ తేదీన, ఫైనల్ మ్యాచ్ మార్చి 15వ తేదీన జరుగుతుంది.

## దక్షిణాఫ్రికాపై 6 వికెట్ల తేడాతో పాక్ గెలుపు



**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు సొంతగడ్డపై పాకిస్తాన్ జట్టు అదరగొట్టింది. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా కరాచీలో జరిగిన మూడో మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో పాకిస్తాన్ జట్టు ముక్కోణపు టోర్నీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన పాకిస్తాన్ కీలక పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది. కెప్టెన్ తెంబా బవుమా (96 బంతుల్లో 82; 13 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (56 బంతుల్లో 87; 11 ఫోర్లు, 3 సిక్సు), మాథ్యూ బ్రీజ్‌కీ (83; 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. పాకిస్తాన్ బౌలర్లలో షాహీన్ షా అఫ్రిది 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 353 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ 49 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 355 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ (128 బంతుల్లో 122 నాటౌట్; 9 ఫోర్లు, 3 సిక్సులు), సల్మాన్ ఆఘా (103 బంతుల్లో 134; 16 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీలతో విజృంభించారు. ఒక దశలో 91 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన పాక్ జట్టును సల్మాన్‌తో కలిసి రిజ్వాన్ ఆదుకున్నాడు. సఫారీ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ జోడీ. నాలుగో వికెట్ రికార్డు స్థాయిలో 229 బంతుల్లోనే 260 పరుగులు జోడించింది. ఓపెనర్ ఫఖర్ జమాన్ (28 బంతుల్లో 41; 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఆరంభాన్నిచ్చాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ముల్డర్ 2 వికెట్లు తీశాడు. సల్మాన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి ఫైనల్‌కు చేరిన న్యూజిలాండ్‌తో శుక్రవారం పాకిస్తాన్ తలపడుతుంది.




## నిస్సాన్-హోండా మెర్జర్‌కు బ్రేక్

**టోక్యో, ఫిబ్రవరి 13:** జపాన్‌కు చెందిన ఆటో మొబైల్ కంపెనీలు హోండా, నిస్సాన్ విలీనానికి బ్రేక్‌పడింది. తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసం హరించుకుంటున్నట్లు ఇరు కంపెనీలు గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. విలీన చర్చలపై ముందుకెళ్లకూడదని ఇరుసంస్థల బోర్డులు నిర్ణయించాయి. దీంతోమూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు ఆదిలోనే బ్రేక్‌పడింది. ప్రపంచవ్యాప్తంగా పోటీని ఎదుర్కొనేందుకు జపాన్‌కు చెందిన దిగ్గజ వాహనమైన హోండామోటార్‌కో, నిస్సాన్ మోటార్ కార్పొరేషన్ తమలను వ్యాపార విలీనం చేసి ఓ జయ్‌చర్‌ను ఏర్పాటు చేయడం డిసెంబర్‌లో జరిగింది.నిస్సాన్ అనుబంధసంస్థ అయిన మిత్సుబిషి మోటార్స్ కార్పొరేషన్ కూడా ఇందులో భాగమోతామని ప్రకటించింది. 3సంస్థలూకలిసి చర్చలు అని టయోటా, ఫోక్స్‌వ్యాగన్ సంస్థకు పోటీగా మూడోఅతిపెద్ద వాహన అవతరిస్తుందని పరిశ్రమఅంచనా వేసింది. అయితే, విలీన చర్చలు ప్రారంభమైనప్పటి నుంచి ఆశించిన మేర ముందడుగు పడలేదు. దీంతో త్వరలోనే ఈ విలీనానికి బ్రేక్ పడొచ్చని జపాన్ మీడియా వర్గాలు కొన్నిరోజుల క్రితమేఉన్నాయి.ఈనేపథ్యంలో అధికారికంగాబ్రేక్‌లు తాజాగా ఇరువురు వేధింపులను కలిగి ఉన్నాయి.అయితే, ఇది వరకే నిస్సాన్, హోండా, మిత్సుబిషిలో తమవిద్యుత్ వాహన విడిభాగాలను పంచుకోవడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఆ విషయంలో మాత్రం కలిసే ముందుకెళ్ల నున్నాయి.



## ఆరంభంలో లాభాలు..చివర్లో నష్టాలు

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురు వారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో గురువారం ఉదయం సూచీలు రాణించాయి. గురువారం ఎఫ్అండ్ఓ వీక్లీ ఎక్స్‌పైరీ ఉండడం, అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మళ్లీ సూచీలు వెనక్కి మళ్లాయి. వరుసగా ఏడోరోజూ సూచీలు నష్టాలకే పరిమితం అయ్యాయి. చివరికి సెన్సెక్స్ 32.11 పాయింట్లు నష్టపోయి 76,138.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 23,031.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 3 పైసలు బలపడి రూ.86.92 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, సన్‌ఫార్మా, బజాజ్‌ఫైనాన్స్,జొమాటో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.






## ఆసియా బిలియనీర్ అంబానీ!

**ముంబై, ఫిబ్రవరి 13:** ఆసియాలోనే అత్యంతసంపన్న కుటుంబం (ఆసియా సంపన్న కుటుంబాలు) జాబితాను బ్లూమ్‌బర్గ్ విడుదల చేసింది. ఈ జాబితాలో మన భారతీయ కుటుం బం అగ్రస్థానంలో నిలిచింది. జాబితాలోని టాప్ 20 మందిలో ఆరు కుటుంబాలు మనమే. బ్లూమ్‌బర్గ్ ప్రకారం, ఆసియాలోనే అత్యంత ధనిక కుటుంబంలో తొలి స్థానంలో ప్రముఖ పారి శ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఫ్యామిలీ నిలిచింది. ఈ కుటుం బం దాదాపు 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు) సంపద కలిగి ఉంది. ఇక రెండో థాయ్‌లాండ్‌కు చెందిన చీరావనోండ్ కుటుంబం సొంతం చేసుకుంది. ఈ కుటుం బానికి 42.6 బిలియన్ డాలర్లు (రూ.3.70 లక్షల కోట్లు) సంపద ఉంది. వీరి సంపద అంబానీ కుటుంబం సంపదలో సగానికన్నా తక్కువ. నాలుగు, ఏడు, తొమ్మిది స్థానాల్లో వరుసగా భారత్‌కు చెందిన మిస్త్రీ ఫ్యామిలీ, జిందాల్ ఫ్యామిలీ, బిర్లా ఫ్యామిలీ ఉన్నాయి. 20 మంది సంపన్న కుటుంబాలతో ఉన్న ఈ జాబితాలో భారత్‌కు చెందిన బజాజ్, హిందూజా కుటుంబాలు ఉన్నాయి. అత్యంత సంపన్న కుటుంబాలివే.. 1.ముకేశ్ అంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు) (భారత్). 2.చీరావనోండ్ కుటుంబం 42.6 బిలియన్ డాలర్లు (రూ.3.70 లక్షల కోట్లు) (థాయ్‌లాండ్). 3.హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ డాలర్లు (రూ.3.66 లక్షల కోట్లు) (ఇండోనేషియా). 4.మిస్త్రీ ఫ్యామిలీ 37.5 బిలియన్ డాలర్లు (రూ.3.25 లక్షల కోట్లు) (భారత్). 5.క్వాక్ ఫ్యామిలీ 35.6 బిలియన్ డాలర్లు (రూ.3.09 లక్షల కోట్లు) (హాంకాంగ్) (తైవాన్). 6. త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ డాలర్లు (రూ.2.68 లక్షల కోట్లు) (భారత్). 7. జిందాల్ ఫ్యామిలీ 28.1 బిలియన్ డాలర్లు (రూ.2.44 లక్షల కోట్లు). 8. యోవిధ్య కుటుంబం 25.7 బిలియన్ డాలర్లు (రూ.2.23 లక్షల కోట్లు) (థాయ్‌లాండ్) 9. బిర్లా ఫ్యామిలీ 23 బిలియన్ డాలర్లు (రూ.1.99 లక్షల కోట్లు) (భారత్). 10. లీ కుటుంబం 22.7 బిలియన్ డాలర్లు (రూ.1.97 లక్షల కోట్లు) (దక్షిణ కొరియా).




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.